# మన సమగ్ర ప్రజావాణి తెలుగు డైలీ

RNI NO:TGTEL/25/A5443

MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY








| రాజన్న సిరిసిల్ల | శనివారం | 06.06.2026 | సంపుటి : 01 | సంచిక : 151 | పేజీలు : 12 | వెల : 2/- |
|---|---|---|---|---|---|---|
| RAJANNA SIRICILLA | SATURDAY | 06.06.2026 | Volume : 01 | Issue : 151 | Pages : 12 | Cost : 2/- |


## దేశంలో కొందరు నిరాశావాదులు ఉన్నారు

- అత్మనిర్బర్ భారత్', దేశ దృఢ సంకల్పన్ని విమర్శిస్తుంటారు
- సూరత్ సభలో రాహుల్‌పై ప్రధాని మోడీ పరోక్ష విమర్శలు



**న్యూఢిల్లీ,జూన్ 5 :** దేశంలో కొందరు నిరాశావాదులు ఉన్నారనీ, 'అత్మనిర్బర్ భారత్' ప్రచారాన్ని, దేశ దృఢ సంకల్పన్ని విమర్శించడమే వీళ్లు పనిగా పెట్టుకున్నారని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీపైన, కాంగ్రెస్ పార్టీపైనా ప్రధాని నరేంద్ర మోదీ విమర్శలు గుప్పించారు. ఇతర దేశాలపై ఆధారపడం వల్ల ఏ దేశం తాను నిజంగా సాధించాల్సిన అభివృద్ధిని అందుకోలేదన్న విషయాన్ని వీరు విస్మరిస్తున్నారని విమర్శించారు. గుజరాత్‌లోని సూరత్‌లో శుక్రవారంనాడు జరిగిన బహిరంగ సభలో ప్రధాని మోడీ మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అలజడలు, అస్థిరతను వ్యాప్తి చేయడం ద్వారా

మిగతా2లో...

# నీటి ప్రాజెక్టుల పేరుతో బిఆర్ఎస్ కోట్ల దోపిడీ

- కమషన్లు దండుకుని ఒక్క ఎకరాకు నీరు అందించలే
- కెసిఆర్ హయాంలో ఒక్క ప్రాజెక్ట్ చేపట్టలేదు
- కమిషన్ల కోసం కాళేశ్వరం చేపట్టినా..కూలింది
- ఉమ్మడి జిల్లాలో జూరాల మినహా అన్ని ప్రాజెక్టులో పెండింగే
- పామూరు ఎంపిగా ఉన్నా జిల్లాకు కెసిఆర్ చేసింది శూన్యం
- గతంలో ఇబ్బడిముబ్బడి అప్పలతో మళ్లీ అప్ప పుట్టకండా చేశారు
- జిల్లా ప్రాజెక్టులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తాం
- రెండోరోజు జిల్లాలో పర్యటించిన సిఎం రేవంత్ రెడ్డి



**మహబూబ్‌నగర్,జూన్ 5 :** గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నీటి ప్రాజెక్టుల పేరుతో బీఆర్ఎస్ నేతలు వేల కోట్ల కమిషన్లు కొల్లగొట్టారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోపించారు. కమిషన్లు దండుకొని ఒక్క ఎకరానికీ నీరు అందించలేదని ఆగ్రహించారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో శుక్రవారం సీఎం రేవంత్ రెడ్డి రెండోరోజు పర్యటించారు. బీఆర్ఎస్ హయాంలో కమిషన్ల పేరిట రూ.వేల కోట్లు కొల్లగొట్టి ఒక్క ఎకరాకూ నీళ్లివ్వలేదని రేవంత్‌రెడ్డి విమర్శించారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ప్రాజెక్టులను సందర్శిస్తున్న సీఎం.. రెండోరోజు పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు, కల్వకుర్తి ఎత్తిపోతల పథకం పనులను పరిశీలించారు. అనంతరం కరివెన రిజర్వాయర్ వద్ద నిర్వహించిన మీడియా సమావేశంలో రేవంత్‌రెడ్డి మాట్లాడారు. ఉమ్మడి జిల్లాలో

మిగతా2లో...



## నిధులు,నియామకాలు, నీళ్లలో వైఫల్యం

- బిఆర్ఎస్ బాటలోనే కాంగ్రెస్ ప్రభుత్వం
- బిజెపి కోసం ప్రజలు ఆశగా చూస్తున్నారు
- పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు

**మహబూబ్‌నగర్,జూన్ 5 :** తెలంగాణ ప్రజలు బీజేపీ వైపు ఆశగా చూస్తున్నారని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు అన్నారు. శుక్రవారం బీజేపీ కార్యకర్తల శిక్షణ కార్యక్రమంలో రాంచందర్‌రావు పాల్గొ న్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పాలనలో నిధులు, నియామకాలు, సాగునీటి వ్యవస్థల్లో వైఫల్యాలు జరిగాయని విమర్శించారు.

మిగతా2లో...

## పర్యావరణంతో సంబంధం లేదని అనలేం

- పరిరక్షణ బాధ్యత అందరిదీ అని గుర్తించాలి
- కృష్ణకాంత్ పార్క్‌లో మొక్కలు నాటినా మంత్రి పొన్నం



**హైదరాబాద్,జూన్ 5 :** ప్రపంచ పర్యావరణ దినోత్సవంతో నాకు సంబంధం లేదని ఎవ్వరూ అనుకోవద్దని హైదరాబాద్ ఇన్‌ఛార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. అశోక చక్రవర్తి ఆనాడు మొక్కలు నాటారని.. ఈరోజు కూడా అది జ్ఞాపకం చేసు కుంటామని అన్నారు. భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలను నాటా లని కోరారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా కృష్ణకాంత్ పార్క్‌లో హైదరాబాద్ ఇన్‌ఛార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ మొక్కలు నాటారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల్లో భాగంగా 12 రోజుల పాటు ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ కార్యక్రమాలు జరుగుతున్నా యన్నారు.ఢిల్లీ కాలు ష్యపు కోరల్లో చిక్కుకుందని మంత్రి తెలి పారు. హైదరాబాద్‌లో అలాంటి పరిస్థితి రావొద్దని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంద న్నారు. వాహనాల వాడకం వల్ల పొల్యూషన్‌ను తగ్గించి పర్యావరణాన్ని కాపాడొచ్చన్నారు.

మిగతా2లో...

## ఆసక్తికరంగా తమిళనాడు రాజకీయాలు

- కొత్త పార్టీ పెట్టబోతున్న అన్నామలై
- ప్రజలు లక్ష్యంగా రాజకీయ పార్టీని నడిపిస్తా...
- బిజెపికి భారం కాకూడదనే బయటకు వచ్చా...
- ఒంటరిగా పోటీచేయాలన్న తనవాదనను పట్టించుకోని బిజెపి
- గతంలో రజనీకాంత్ సార్ తనతో కలవమని కోరారు
- మీడియా సమావేశంలో మాజీ బిజెపి నేత అన్నామలై



**చెన్నై,జూన్ 5 :** తమిళనాడు రాజకీయాల్లో కొంతకాలంగా ఆసక్తి పరిణామాలు చోటు చేసుకుం టున్నాయి. ఇంతకాలం సీఎం విజయ్‌పై ఉన్న దృష్టి.. ఇప్పుడు అన్నామలై వైపు మళ్లింది. ఆయన ఇప్పటికే భాజపాను వీడగా.. తన రాజకీయ భవిష్యత్తు గురించి తాజాగా మీడియాతో మాట్లాడారు. బిజెపికి రాజీనామా చేసిన మాజీ ఐపీఎస్ అధికారి అన్నామలై కొత్త

మిగతా2లో...

## క్యూర్ పరిధిలో లక్ష ఇళ్ల నిర్మాణం

- ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై సమీక్షలో పొంగులేటి

## కామారెడ్డి జిల్లాలో తీవ్ర విషాదం

- శోకం మిగిల్చిన ఎల్లమ్మ పండగ వేడుక
- మంజీరాలో ఈతకు వెళ్లి నలుగురు మృత్యువాత






## తిరుమలలో ఎఐ ఆధారిత సేవలు భేష్

- టిటిడిని అభినందించిన మంత్రి పీయూష్ గోయల్

**తిరుమల,జూన్ 5 :** తిరుమలలో భక్తుల సౌకర్యార్థం కృత్రిమ మేధ, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్న తీరు ప్రశంసనీయమని కేంద్రమంత్రి పీయూష్ గోయల్ అన్నారు. శుక్రవారం ఆయన తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు.

మిగతా2లో...



## కాంగ్రెస్ నిర్లక్ష్యంతో ప్రమాదంలో జలహక్కులు

- సిఎం రేవంత్‌కు హరీష్ రావు బహిరంగ లేఖ

**హైదరాబాద్,జూన్ 5 :** కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల తెలంగాణ జల హక్కులు తీవ్ర ప్రమాదంలో పడ్డాయని మాజీ మంత్రి,బిఆర్ఎస్ సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు

మిగతా2లో...

## ప్రపంచ పర్యావరణ దినోత్సవం

- విశాఖలో సైకిల్ తొక్కిన చంద్రబాబు
- ఏయూ గ్రౌండ్స్ నుంచి నోవాటెల్ వరకు సైకిల్ సవారీ
- ఆంధ్రా వర్సిటీలో మొక్కలు నాటిన బాబు



## దేశంలో కొందరు నిరాశావాదులు ఉన్నారు

(మొదటి పేజీ తరువాయి)

అవకాశాలు పొందాలని కోరుకుంటోందని, అయితే దేశ ప్రజలకు వీరి పన్నాగాలను ఎప్పటికప్పుడు తిప్పికొడుతూ వస్తున్నారని ప్రధాని అన్నారు. 'గుజరాత్ ప్రజలు కాంగ్రెస్ పార్టీని అడ్రెస్ లేకుండా చేసారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న చోట్ల కూడా వారి అవకతవకల పాలనపై ప్రజలు అసంతృప్తితో ఉన్నారు. ఇటీవల హిమాచల్ ప్రదేశ్ స్థానిక సంస్థల ఎన్నికల్లో వచ్చిన ఫలితాలే ఇందుకు ఉదాహరణ. అక్కడ కాంగ్రెస్ ప్రభుత్వమే ఉన్నప్పటికీ ఆ పార్టీ దారుణమైన ఓటమి చవిచూసింది. కాంగ్రెస్ అవకతవకల పాలనను హిమాచల్ ప్రజలు తిప్పికొట్టారు. దీనికి ముందు హర్యానాలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ఓడిపోయింది. పంజాబ్ ప్రజలు కూడా ఆ పార్టీకి స్పష్టమైన సందేశం ఇచ్చారు. అల్లకల్లోలంలో అవకాశాలు వెతుక్కోవడం అనే కాంగ్రెస్ రాజకీయం ఎప్పటికీ పనిచేయదు' అని మోదీ అన్నారు. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని, అందుకే ముఖ్యమంత్రిని కూడా మార్చాల్సి వచ్చిందని ఇటీవల అక్కడ జరిగిన పరిణామలపై మోదీ వ్యాఖ్యానించారు. దేశ ప్రజలు తమ కలలు, ఆకాంక్షలను కార్యరూపంలోకి రావాలనే పట్టుదలతో ఉన్నారని, దేశ ప్రజల సమష్టి సంకల్పంతో ఏదైనా సాధించవచ్చని అన్నారు. ఇటీవల కాలంలో అనేక సంక్షోభాలను ప్రపంచం ఎదుర్కొందని, తొలుత కోవిడ్ సంక్షోభం, ఆ తర్వాత ఇంధన సంక్షోభం కుదిపేసిందని అన్నారు. పెట్రోల్ ధరల్లో నిలకడ లేకపోవడం, సప్లయ్ చైన్స్ కుప్పకూలడం వంటివి చోటచేసుకున్నాయని, అయితే ప్రతి సంక్షోభాన్ని 140 కోట్ల మంది ప్రజలు సమష్టిగా ఎదుర్కోవడం తనకెంతో తృప్తినిచ్చిందని అన్నారు. గుజరాత్ పర్యటనలో భాగంగా సూరత్‌లో రూ.18,800 కోట్ల విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రధాని శంకుస్థాపన చేశారు.

## ప్రపంచ పర్యావరణ దినోత్సవం

**విశాఖపట్నం,జూన్ 5:** ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా తెలుగుదేశం నేతలు ఉత్సాహంగా సైకిలెక్కారు. చంద్రబాబు సహా నేతలంతా సైకిల్ తొక్కి పర్యావరణాన్ని ప్రచారం చేశారు. విశాఖలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉత్సాహంగా సైకిల్ తొక్కారు. ఐదున్నర కిలో మీటర్ల దూరాన్ని 21 నిమిషాల 18 సెకండ్లలో చేరుకున్నారు. విశాఖ ఏయూ గ్రౌండ్స్ నుంచి నోవాటెల్ వరకు సీఎం సైకిల్ సవారీ చేశారు. త్రీ టౌన్ పోలీస్ స్టేషన్, పోలమాంబ గుడి, వాల్తేరు, బీచ్ రోడ్ మీదుగా నోవాటెల్‌కు ముఖ్యమంత్రి చేరుకున్నారు. ఎర్రటి ఎండ కాస్తున్నా ఉత్సాహంగా సైకిల్ తొక్కారు. సైకిల్ తొక్కుతూ ప్రజలకు అభివాదం చేసుకుంటూ సీఎం సైకిల్ ప్రయాణం సాగింది. సైకిల్ ర్యాలీలో సీఎం వెంట జిల్లా ప్రజాప్రతినిధులు, అధికారులు, స్థానిక ప్రజలు ఉన్నారు. శ్రీకాకుళంలో కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు, విజయవాడలో హోంమంత్రి అనిత కూడా సైకిలెక్కారు. విశాఖ ఏయూ గ్రౌండ్స్‌లో నిర్వహించిన ప్రపంచ పర్యావరణ దినోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించాలంటూ మొక్కని నాటారు. తిరుమలలో గ్రీనరీ త్వరలో 90 శాతానికి చేరుకోబోతోందని ఈ సందర్భంగా సీఎం అన్నారు. విశాఖ ఏయూలో మాత్రం కేవలం 25 శాతం మాత్రమే గ్రీనరీ ఉందని.. గ్రీనరీ పెంచేలా చర్యలు తీసుకోవాలని ఏయూ వీసీకి ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారు.

మొక్కలు బాగా పెంచిన వాళ్లకే వచ్చే ఎన్నికల్లో టిక్కెట్లంటూ చంద్రబాబు సరదా వ్యాఖ్యానించారు. ఆంధ్రా యూనివర్సిటీని ఆదర్శంగా తయారు చేయాలని అన్నారు. చరిత్ర గల యూనివ ర్సిటీ.. ఎంతోమంది నాయకులు, విద్యావేత్తలు, ప్రముఖులను అందించిందని తెలిపారు.నెట్ జీరో కాన్సెప్ట్‌ను ఏయూలో ప్రవేశపెడుతున్నట్లు సీఎం చెప్పారు. వాతావరణ మార్పులపై అందరూ దృష్టి సారించాలన్నారు. యూనివర్సిటీకి కావాల్సిన 100శాతం విద్యుత్ ఇక్కడి నుంచే ఉత్పత్తి చేయాలన్నారు. యూనివర్సిటీ క్యాంపస్‌లో చెట్లను పెంచాలన్నారు. పిల్లలకు ఎక్స్‌పీరియన్స్ సెంటర్లుగా యూనివర్సిటీలను మార్చాలన్నారు. ఆంధ్రా యూనివర్సిటీలో కమిటీ ఆఫ్ ప్రొఫెసర్స్‌ను పెట్టి ఇన్‌హౌస్ నాలెడ్జీని అభివృద్ధి చేయాలని అన్నారు. ఆంధ్రా యూనివర్సిటీ అన్ని ఇతర కాలేజీలను గైడ్ చేయాలన్నారు. యూనివర్సిటీ అభివృద్ధికి బ్లూ ప్రింట్ తయారుచేస్తామని తెలిపారు. యాక్షన్ ఎ÷–లాన్‌లో విద్యార్థులు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. లెక్చరర్స్, స్టూడెంట్స్ అందరూ ఇందులో భాగస్వామ్యం కావాలన్నారు. పర్యావరణ దినోత్సవం సందర్భంగా తాను కూడా సైకిల్ మీద వెళ్తున్నట్లు ముఖ్యమంత్రి చెప్పారు. ఫొటోల కోసం కాదని.. ఒక అలవాటు కావాలనే ఉద్దేశంతోనే సైకిల్‌పై వెళ్తున్నట్లు తెలిపారు. సైకిల్ తొక్కడం వలన ఎక్సర్సైజ్, ఫిట్నెస్ రెండూ అవుతాయన్నారు. ఏపీలో 33శాతం గ్రీన్ కవర్ ఉందని.. దీన్ని 50 శాతానికి పెంచడమే లక్ష్యమన్నారు. నెట్ జీరో తీసుకురావాలని ప్రయత్నిస్తున్నా మని.. దీన్ని ఒక ఆదర్శంగా చేస్తామని సీఎం అన్నారు. నెట్ జీరో కార్యక్రమంలో భాగంగా సైకిల్‌పై నోవాటెల్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబు వెళ్లారు.

## నీటి ప్రాజెక్టుల పేరుతో బిఆర్ఎస్ కోట్ల దోపిడీ

(మొదటి పేజీ తరువాయి)

జూరాల మినహా అన్ని ప్రాజెక్టులూ పెండింగ్‌లో ఉన్నాయి. ప్రాజెక్టుల నిర్మాణానికి అవసరమైన భూసేకరణ కూడా జరగలేదు. పంపులు, లిఫ్ట్ పనుల్లో అవినీతిపై మాజీ మంత్రి నాగం జనార్దన్‌రెడ్డి ఏళ్ల తరబడి పోరాడారు. జిల్లా నలుమూలలా తిరిగి ప్రాజెక్టు పనులను కొలిక్కి తెచ్చే ప్రయత్నం చేస్తున్నాం అని అన్నారు. . మేం పనులు చేపడుతుంటే వాళ్లు రాజకీయ కార్యాచరణ చేపడుతున్నారు. సాగునీరు, తాగునీటి ప్రాజెక్టులకు సంబంధించి క్షేత్రస్థాయి పర్యటన చేశా. పనులు పరిశీలించి భవిష్యత్‌లో ఎలాంటి చర్యలు చేపట్టాలనేదానిపై నిర్ణయం తీసుకుంటాం అని అన్నారు. అవాస్తవాలతో ప్రజలను మభ్యపెట్టేందుకు యత్నించారని మండిసపడ్డారు. కష్టకాలంలో పాలమూరు నుంచి కేసీఆర్‌ను ఎంపీగా గెలిపిస్తే అభివృద్ధి చేస్తారని ఆశించాం. కృష్ణా జలాలు పూర్తిగా జిల్లాలో ప్రవహించినా ఎన్నడూ ఒడిసి పట్టుకోలేదు. కేసీఆర్ సీఎం అయ్యాక పాలమూరు ప్రాజెక్టులు పూర్తిచేస్తారనుకున్నాం. ప్రాజెక్టుల గురించి ప్రశ్నిస్తే అవాస్తవాలతో ప్రజలను మభ్యపెట్టేందుకు యత్నించారని ఎద్దేవా చేశారు. పాలమూరు–రంగారెడ్డి పూర్తయితే 26 లక్షల ఎకరాలకు ఆయకట్టు వచ్చేది. రూ.27వేల కోట్లు ఖర్చు చేసి పంపులు, లిఫ్ట్ పనులు పూర్తిచేశారు. ఈ పనులతో కేసీఆర్ ఇంట్లో కనకవర్షం కురిసింది. కమిషన్ల పేరిట రూ.వేల కోట్లు కొల్లగొట్టి ఒక్క ఎకరాకూ నీళ్లివ్వలేదు. జిల్లాలో ప్రాజెక్టుల నిర్మాణానికి అవసరమైన భూసేకరణ కూడా జరగలేదు. కానీ.. ప్రాజెక్టులు పూర్తయినట్లు కేసీఆర్ ఎలా భావించారని అన్నారు. మేం అధికారంలోకి వచ్చాక ప్రాజెక్టుల కోసం రూ.22వేల కోట్లు ఖర్చు చేశాం. వీటిలో రూ.8 వేల కోట్లు ఉమ్మడి పాలమూరు జిల్లాకు ఇచ్చాం. ఈ జిల్లాలో ప్రాజెక్టులు పూర్తి కావాలంటే 4వేల ఎకరాల భూసేకరణ చేయాలి. భూసేకరణ, ఆర్ అండ్ ఆర్ చేయకుండా రిజర్వాయర్లలో నీళ్లు నింపగలమా?రెండేళ్లలో పనులు పూర్తిచేయాలని కంకణం కట్టుకుని ముందుకెళ్తున్నాం. గతంలో విపరీతంగా అప్పులు తేవడం వల్ల ఇప్పుడు ప్రాజెక్టులకు అప్పులు తెచ్చుకోలేని పరిస్థితి వచ్చింది. పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టుకు రూ.55వేల కోట్ల అంచనా వేసి రూ.27వేల కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. 50 శాతం నిధులూ ఖర్చు పెట్టకుండా 90 శాతం పనులెలా పూర్తవుతాయి? ఉన్నదంతా దోచుకుని మమ్మల్ని దోషులుగా నిలబెడదామనే భ్రమల్లో ఉన్నారు. నాపై కోపంతో మక్తల్–నారాయణపేట–కొడంగల్ ఎత్తిపోతల పథకాన్ని కేసీఆర్ తొక్కిపెట్టారని రేవంత్ రెడ్డి అన్నారు.

## ఆసక్తికరంగా తమిళనాడు రాజకీయాలు

(మొదటి పేజీ తరువాయి)

గర్విస్తున్నానని, తన ఆలోచనలకు అనుగుణంగా ముందుకెళ్తానని స్పష్టం చేశారు. తమిళనాడు అభివృద్ధే తన ప్రథమ ప్రాధాన్యమన్నారు. అన్నామలై శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. మార్పు కోసమే బీజేపీలో చేరానన్నారు. రాజీనామా ఆమోదించిన బీజేపీ హైకమాండ్‌కు ధన్యవాదాలు తెలిపారు. ప్రధాని మోదీ అంటే తనకు ఎంతో గౌరవం ఉందని అన్నారు. 'తమిళనాడులో బీజేపీ ఒంటిరిగా పోటీ చేయాలని ఆశించా. 18 నెలలుగా బీజేపీతో విభేదాలు ఉన్నాయి. బీజేపీకి నేను భారంగా ఉండాలనుకోవడం లేదు. అందుకే బీజేపీకి రాజీనామా చేశా. 2025 డిసెంబర్ నెలలోనే అధిష్ఠానానికి రాజీనామా గురించి చెప్పా. అసెంబ్లీ ఎన్నికలు పూర్తయ్యే వరకు పార్టీలో ఉన్నా'అని అన్నారు. 'ఈ సమయంలో తమిళనాడుకు కొత్త పార్టీ అవసరమా అని అడిగితే.. కచ్చితంగా అవసరమే అని అన్నామలై అన్నారు. ఓ షాపునకు వెళ్లి టూత్‌పేస్టో.. బియ్యమో.. కందిపప్పో కొంటున్నపుడు పది షాపులు తిరుగుతాము. రేటు, నాణ్యత చెక్ చేసి కొంటాం. ఎందుకంటే అవి మన శరీరంలోకి పోయేవి. ఇప్పుడు ఎన్ని పార్టీలు ఉన్నా కూడా పార్టీ నాయకుడు ఎలాంటి వాడో ప్రజలు చూస్తారు. పక్కంటి వాళ్లను చూసినట్లే ప్రజలు మమ్మల్ని చూడబోతున్నారు. దూరం నుంచి ప్రజలకు అభివాదం చేసే రాజకీయాలకు మేము దూరం. కల్ట్ పాలిటిక్స్ నుంచి బయటకు రావాలి. రాజకీయాలను మారుస్తాం అంటున్నారు.. మళ్లీ అదే కల్ట్ పాలిటిక్స్ చేస్తున్నారు. కామన్ మ్యాన్ పాలిటిక్స్ ముందుకు తీసుకురావాలనుకుంటున్నా. కేవలం ముఖ్యమంత్రి కారణంగా మార్పు సాధ్యం కాదు. సర్పంచ్ దగ్గరి నుంచి ముఖ్యమంత్రి వరకు అందరూ నిబద్ధత కలిగిన వాళ్లు ఉంటేనే మార్పు సాధ్యం అవుతుందని అన్నామలై అన్నారు. ఈసందర్భంగా ప్రముఖ నటుడు రజనీకాంత్ ప్రస్తావన తెచ్చారు. తనతో చేతులు కలపమని గతంలో సూపర్‌స్టార్ అడిగారన్నారు. 2024లో తాను భాజపాలో చేరడానికి ఒకరోజు ముందు రజనీకాంత్ నాకు ఫోన్ చేశారు. ఆయన నేతృత్వం వహిస్తున్న రాజకీయ ఉద్యమంలోకి రావాలని ఆహ్వానించారు. కానీ, నేను అప్పటికే భాజపా సీనియర్ నేత బీఎల్ సంతోష్‌కు మాటిచ్చా. అందుకే రజనీ ఆఫర్‌ను సున్నితంగా తిరస్కరించా. నేను రాజకీయాల్లోకి రావడానికి కారణం బీఎల్ సంతోష్ ఇచ్చిన హామీనే. నా రాజకీయ ప్రవేశంపై ఉన్న ఊహాగానాలకు ముగింపు పలికేందుకు ఈ విషయాన్ని వెల్లడిస్తున్నాను. అయితే తమిళనాడు విషయంలో నా అభిప్రాయాలు.. భాజపా నాయకత్వం అభిప్రాయాలతో సరిపోలలేదు. ఈ విభేదాలను పరిష్కరించు కునేందుకు పార్టీ అగ్రనాయకత్వంతో 18 నెలలుగా ఎన్నో చర్చలు జరిపాను. ఇంక భాజపాకు భారంగా ఉండకూడదని అనుకున్నాను' అని అన్నామలై వివరించారు. ఇకపై స్వతంత్ర రాజకీయ మార్గంలో ముందుకువెళ్తానని, తమిళనాడు రాజకీయాల్లో సరికొత్త బాటలు వేసేందుకు పోరాడతానని తెలిపారు. గత ఏడాది డిసెంబర్‌లోనే నా రాజీనామా గురించి చెప్పాను. అయితే పార్టీ పెద్దలు నన్ను ఆపారు. ఎన్నికల బాధ్యతలు నిర్వహించమని సూచించారు. ఇప్పుడు నా రాజకీయాలు సామాన్యుడి లక్ష్యంగా ఉంటాయి. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో సొంతంగా పోటీ చేస్తాను. అప్పటివరకు అందరినీ ఏకతాటిపైకి తీసుకుని వచ్చేందుకు ప్రయత్నిస్తాను. అలాగే అన్నామలై మక్కల్ ఇయక్కమ్ పేరిట రాజకీయ ఉద్యమాన్ని ప్రారంభించారు. దానికి భారీ స్పందన వస్తోందని చెప్పారు. ఇదిలావుంటే అన్నామలై వెళ్లిపోవడం వల్ల పార్టీకి ఎలాంటి నష్టం లేదని భాజపా తమిళనాడు చీఫ్ నైనార్ నాగేంద్రన్ వెల్లడించారు. పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసే చర్యలు కొనసాగుతాయని వెల్లడించారు.

## పర్యావరణంతో సంబంధం లేదని అనలేం

(మొదటి పేజీ తరువాయి)

భవిష్యత్తులో వర్షాలు రాకుండా ఉండే పరిస్థితి ఏర్పడుతుందని.. అందరూ నీటిని ఆదా చేయాలని సూచించారు. బోర్లు వేస్తే నీరు వచ్చే పరిస్థితులు లేవన్నారు. ప్రతి ఇంట్లో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని, ప్రతి ఇంట్లో మొక్కలు నాటుకోవాలని కోరారు. ఎలాస్టిక్‌ను నియంత్రించాలని అన్నారు. భూమిలో కలిసి పోయే వ్యర్థాలను వాడితే మంచిదని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్, హైదరాబాద్ కలెక్టర్ ప్రియాంక ఆలా, జీహెచ్ఎంసీ కమిషనర్ కర్ణన్, ఫారెస్ట్ డిపాటంమెంట్ అధికారులు పాల్గొన్నారు.

## పోలీసుల అదుపులో నేపాలీ గ్యాంగ్

### - మల్కాజిగిరి చోరీ కేసులో పట్టివేత

**హైదరాబాద్,జూన్ 5 :** రాష్ట్రంలో సంచలనం సృష్టించిన మల్కాజిగిరి చోరీ కేసులో నేపాలీ గ్యాంగ్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. గత నెలలో మల్కాజిగిరి పరిధిలోని రిటైర్డ్ ప్రొఫెసర్ నివాసంలో నేపాలీ ముఠా భారీ చోరీకి తెగబడింది. ఇప్పటికే ఈ కేసులో ఇద్దరు కీలక సూత్రధారులను పోలీసులు అరెస్ట్ చేశారు. తాజాగా మరో నలుగురిని పుణెలో అదుపులోకి తీసుకున్నారు. మొత్తం ఆరుగురు సభ్యులు పోలీసు కస్టడీలో ఉన్నారు. వీరిని ప్రస్తుతం పుణె నుంచి హైదరాబాద్‌కు తరలిస్తున్నట్లు మల్కాజిగిరి పోలీసులు తెలిపారు. రిటైర్డ్ ప్రొఫెసర్ ఇంట్లో రాత్రి సమయంలో చొరబడిన నేపాలీ గ్యాంగ్.. లక్షల రూపాయల విలువైన నగలు, నగదు, ఇతర వస్తువులను అపహరించింది. ఈ చోరీ హైదరాబాద్‌లో తీవ్ర చర్చనీయాంశమైంది. వెంటనే కేసు నమోదు చేసిన మల్కాజిగిరి పోలీసులు.. సీసీటీవీ ఫుటేజ్‌లు, సెల్‌ఫోన్ లొకేషన్ డేటా ఆధారంగా గ్యాంగ్‌ను ట్రాక్ చేశారు. నేపాలీ ముఠా దేశంలోని వివిధ నగరాల్లో చోరీలకు పాల్పడినట్లు పోలీసుల ప్రాథమిక దర్యాప్తులో తేలింది.

## తిరుమలలో ఎఐ ఆధారిత సేవలు భేష్

(మొదటి పేజీ తరువాయి)

దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు ఆయనకు వేదాశీర్వచనం అందించగా, తితిదే ఈవో ఎం.రవిచంద్ర శ్రీవారి తీర్థప్రసాదాలు, చిత్రపటాన్ని అందజేశారు. అనంతరం ఆయన ఆలయం ఎదుట మీడియాతో మాట్లాడుతూ వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో ఏర్పాటు చేసిన ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ (ఐసీసీసీ) ద్వారా వసతి గదుల ఆక్యుపెన్సీ వివరాలు, భక్తుల రాకపోకలు, దర్శన క్యూ లైన్లు, లడ్డూ ప్రసాదాల పంపిణీ వంటి అంశాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నట్లు చెప్పారు. ఈ కేంద్రం ద్వారా గదుల లభ్యత, వివిధ కంపా÷–టం÷–మెంట్లలో వేచి ఉన్న భక్తుల సంఖ్య, గంటల వారీగా తిరుమలకు చేరుకుంటున్న భక్తుల వివరాలు, లడ్డూ ప్రసాదాల పంపిణీ సమాచారం తక్షణమే అందుబాటులోకి వస్తోందని తెలిపారు. సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ సాంకేతికతను ప్రోత్సహిస్తూ రాష్ట్రాభివృద్ధికి కృషి చేస్తున్నారని కొనియాడారు. ఈ ప్రాజెక్టుకు సహకరించిన ప్రవాస భారతీయ భక్తులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, కేవలం 100 రోజుల్లోపే ఏఐ ఆధారిత వ్యవస్థను అందుబాటులోకి తీసుకువచ్చిన తితిదే అధికారులను అభినందించారు. అంతకుముందు ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని తిరుమలలో తన తల్లి పేరిట మొక్క నాటారు. ఈ కార్యక్రమం దేశవ్యాప్తంగా పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తితిదే అదనపు ఈవో సి.హెచ్. వెంకయ్య చౌదరి, సీవీఎస్వో మురళీ కృష్ణ, ఆలయ డిప్యూటీ ఈవో లోకనాథం అధికారులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నిర్లక్ష్యంతో ప్రమాదంలో జలహక్కులు

(మొదటి పేజీ తరువాయి)

ఆరోపించారు. ఎత్తిపోతల పంపుల నిర్వహణ విషయంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హెచ్చరికలను ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు. దీంతో పంపులు దెబ్బతిని, కాళేశ్వరం, దేవాదుల ప్రాజెక్టుల నిర్వహణలో వైఫల్యం చోటుచేసుకుందని తెలిపారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి హరీశ్ రావు బహిరంగ లేఖ రాశారు. తెలంగాణ జల హక్కులను కాపాడటంలో కాంగ్రెస్ ప్రభుత్వం దారుణంగా విఫలమైందని ఆరోపించారు. కృష్ణా జలాల వినియోగంలో తెలంగాణ చారిత్రక కనిష్ఠ స్థాయికి పడిపోయిందన్నారు. ఆంధ్రప్రదేశ్ 74 శాతం వినియోగిస్తుంటే.. తెలంగాణ 25 శాతానికి పరిమితమైందని లేఖలో తెలిపారు. రైతులు, తాగునీటి అవసరాలు, పరిశ్రమల భవిష్యత్తును కాంగ్రెస్ ప్రమాదంలో పడేసిందని మాజీ మంత్రి విమర్శించారు. సోలార్ ఆధారిత విద్యుత్ విధానాలు సాగునీటి రంగానికి ముప్పుగా మారాయని లేఖలో స్పష్టం చేశారు. అందుకే రైతు డిస్కం ప్రతిపాదనను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులకు 24 గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలన్నారు. కాళేశ్వరం, దేవాదుల ప్రాజెక్టుల నిర్వహణకు తగిన నిధులు కేటాయించాలని అన్నారు. తెలంగాణ భవిష్యత్తును ప్రశ్నార్థకం చేయకుండా జల హక్కులను సమర్థంగా కాపాడాలని హరీశ్ రావు లేఖలో పేర్కొన్నారు.

## నిధులు,నియామకాలు, నీళ్లలో వైఫల్యం

(మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్ ప్రభుత్వం.. అవినీతి, నిర్లక్ష్యంతో పాలన సాగిస్తోందని వ్యాఖ్యానించారు. రైతు రుణమాఫీ హామీ పూర్తిగా అమలు కాలేదని తెలిపారు. తెలంగాణ అభివృద్ధికి 'డబుల్ ఇంజిన్ సర్కార్' అవసరమని వెల్లడించారు. 2014 తర్వాత దేశంలో సంక్షేమం, అభివృద్ధి సమన్వయంతో ముందుకు సాగుతోందని రాంచందర్‌రావు అన్నారు. బీజేపీ కార్యకర్తలు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సోషల్ మీడియా వంటి ఆధునిక సాంకేతికతను వినియోగించుకోవాలని సూచించారు. సాంకేతికతతో పాటు ప్రజలతో ప్రత్యక్ష సంబంధాలు కొనసాగించాలన్నారు. శిక్షణా తరగతుల్లో చర్చించిన 12 అంశాలను ప్రజలకు క్షుణ్ణంగా వివరించాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు, బీజేపీ సిద్ధాంతాలను ప్రజలకు చేరవేయాలని నేతలకు రాంచందర్‌రావు సూచించారు.

## కామారెడ్డి జిల్లాలో తీవ్ర విషాదం

**కామారెడ్డి,జూన్ 5** కామారెడ్డి జిల్లాలో విషాదం చోటుచేసుకుంది. మంజీరా నదిలో స్నానానికి దిగిన నలుగురు ప్రమాదవశాత్తు నీట మునిగి గల్లంతయ్యారు. స్థానికులు గాలింపు చేపట్టగా.. ముగ్గురి మృతదేహాలు లభ్యమయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. పిట్లం మండలం మంగల్ కిష్టాపూర్ గ్రామానికి చెందిన కొంతమంది బాన్సువాడ మండలం బుడిమి శివారులోని మంజీరా నది వద్ద ఎల్లమ్మ తల్లికి మొక్కులు చెల్లించుకునేందుకు వచ్చారు. వీరిలో భానుప్రసాద్, అనిత, పావని , శివాని నదిలో స్నానానికి దిగారు. ఈ క్రమంలో నదిలో నలుగురూ గల్లంతయ్యారు. స్థానికులు గాలింపు చేపట్టి భానుప్రసాద్‌ను రక్షించారు. మిగిలిన ముగ్గురి మృతదేహాలు లభ్యమయ్యాయి. మంజీరా నదిలో ఈతకు వెళ్లి నలుగురు చిన్నారులు నీట మునిగి మృత్యువాత పడ్డారు. బొల్లాక్‌పల్లి సమీపంలోని మంజీరా నదిలో అనిత, పావని, శ్రీవాణి, భాను ఈతకు దిగారు. వీరంతా నదిలో ఊబిలో చిక్కుకుపోయారు. ఈ విషయాన్ని గమనించిన సమీపంలోని ఒక మహిళ వారిని రక్షించే ప్రయత్నం చేసి తీవ్రంగా గాయపడింది. స్థానికులు వెంటనే ఆమెను రక్షించారు. అలాగే ఊబిలో చిక్కుకున్న మృతదేహాలను స్థానికుల సహాయంతో బయటకు తీశారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు బొల్లాక్‌పల్లికి చేరుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. శుక్రవారం బాన్సువాడ మండలం బుడిమి గ్రామం వద్ద ఎల్లమ్మ వేడుక ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ఆ గ్రామానికి చెందిన పలు కుటుంబాలు పాల్గొన్నాయి. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు వేడుక జరిగింది. అనంతరం భోజనాలు చేసిన తర్వాత నలుగురు చిన్నారులు మంజీరా నదిలో ఈత కొట్టేందుకు వెళ్లి.. ఊబిలో చిక్కుకుని మరణించారని పోలీసులు చెప్పారు. వీరంతా 10 ఏళ్ల లోపు వారేనని తెలిపారు. చిన్నారుల మృతితో వారి తల్లిదండ్రులతోపాటు బంధువుల రోదనలు మిన్నంటాయి.

## క్యూర్ పరిధిలో లక్ష ఇళ్ల నిర్మాణం

- ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై సమీక్షలో పొంగులేటి



**హైదరాబాద్,జూన్ 5 :** కోట్ల రూపాయిల విలువైన ప్రభుత్వ భూముల్లో పేదలకు ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తామని గృహ నిర్మాణ, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. క్యూర్ పరిధిలో ఎల్ఐజీ, ఎంఐజీ వర్గాలకు లక్ష ఇళ్ల నిర్మాణం చేపడతామన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై ఉన్నతాధికారులతో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. మహిళలకు ఇంటి స్థలంలో యాజమాన్య హక్కులు కల్పిస్తామన్నారు. 2026–27 ఆర్థిక సంవత్సరంలో మొత్తం 3.50 లక్షల ఇళ్లకు పరిపాలనా అనుమతులు ఇస్తామని పేర్కొన్నారు. క్యూర్ పరిధిలో లక్ష ఇళ్లు, ఇతర ప్రాంతాల్లో 2.50 లక్షల ఇళ్లు నిర్మిస్తామని వివరించారు. ఖాళీగా ఉన్న డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల విధానంపై ఈ సందర్భంగా మంత్రి విమర్శించారు. పేదల సంక్షేమం కోసం విలువైన ప్రభుత్వ భూముల వినియోగిస్తామని చెప్పారు. కనీసం 400 చదరపు అడుగుల విస్తీర్ణంతో ఇళ్ల నిర్మాణం చేపడతామని తెలిపారు. పేదలకు గౌరవప్రదమైన జీవితమే లక్ష్యంగా తమ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు.

# ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అటవీ శాఖ కూనవరం రేంజ్

- ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మురుమూరు గ్రామం లో విత్తన బంతుల తయారీ మరియు మొక్కల నాటే కార్యక్రమం నివేదిక



**ప్రజావాణి ప్రతినిధి కూనవరం మండలం జూన్ 5.** పోలవరం జిల్లా చింతూరు డివిజన్ కూనవరం పరిధిలో మురుమూరు ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పిలుపు మేరకు, గౌరవ ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారి చేతుల మీదుగా రాష్ట్రవ్యాప్తంగా రెండున్నర కోట్ల విత్తన బంతుల (Seed Balls) తయారీ కార్యక్రమం ఈరోజు ప్రారంభించబడింది .ఈ సందర్భంగా కూనవరం అటవీ రేంజ్ పరిధిలోని మురుమూరు గ్రామంలో అటవీ శాఖ సిబ్బంది, ఎూా సభ్యులు మరియు స్థానిక ప్రజల సహకారంతో ఈరోజు ఉదయం 6.00 గంటలకు విత్తన బంతుల తయారీ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీమతి పాయం నాగమణి గారు, వార్డు సభ్యులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు. విత్తన బంతుల తయారీ కోసం ఉసిరి, చింత, గానుగ, నల్లమద్ది, తెల్లమద్ది, యోగిసా తదితర అటవీ వృక్షాల విత్తనాలను సేకరించి, వాటిని మట్టితో కలిపి బంతుల రూపంలో తయారు చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని 15-06-2026 వరకు కొనసాగించి,తయారు చేసిన విత్తన బంతులను వర్షాకాలం ప్రారంభంలో అటవీ ప్రాంతాలలోని ఖాళీ ప్రదేశాలలో వెదజల్లడం జరుగుతుంది.దీని ద్వారా అటవీ విస్తీర్ణం పెరగడంతో పాటు పచ్చదనం మరింత అభివృద్ధి చెందుతుంది.అంతేకాకుండా, ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మురుమూరు గ్రామ పరిధిలోని చల్లకల్ల చెరువు గట్లపై గ్రామ సర్పంచ్ శ్రీమతి పాయం నాగమణి గారు, వార్డు సభ్యులు, అటవీ శాఖ సిబ్బంది మరియు గ్రామస్థుల సమక్షంలో మొక్కల నాటే కార్యక్రమం నిర్వహించబడింది.ఈ సందర్భంగా వెదురు, ఉసిరి తదితర మొక్కల ను చెరువు గట్లపై నాటడం జరిగింది.ఈ కార్యక్రమాల ద్వారా పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపు, నేల మరియు జల వనరుల సంరక్షణకు తోడ్పాటు అందించడంతో పాటు ప్రజల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించడం జరిగింది. రాష్ట్రాన్ని "హరితాంధ్రప్రదేశ్"గా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమాలను స్థానిక ప్రజల భాగస్వా మ్యంతో విజయవంతంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో శ్రీ సబ్ డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్ ఖ. రాఘవరావు గారు మరియు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ PVVSN Murthy, DYRo. K. రాజారావు Fso శివ ప్రసన్న మరియు సిబ్బంది పాల్గొన్నారు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ కూనవరం రేంజ్

# పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత నరేంద్ర మోడీ

- భారతీయ జనతా పార్టీ



**ప్రజావాణి ప్రతినిధి కూనవరం మండలం జూన్ 5.** పోలవరం జిల్లా చింతూరు డివిజన్ కూనవరం మండలం బిజెపి మండల అధ్యక్షులు కరక పవన్ కుమార్ సీనియర్ నాయకులు నోముల రామారావు గిరిజన మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు పాయం వెంకయ్య ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా బిజెపి పార్టీ నరేంద్ర మోడీ గారి ఆదేశాల మేరకు ఈరోజు దేశవ్యాప్తంగా బిజెపి కార్యకర్తలు అందరూ పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత రాబోయే తరాలకు స్వచ్ఛమైన గాలి నీరు పచ్చదనాన్ని అందించే బాధ్యత మనపై ఉందని ప్రతి ఒక్కరు అమ్మ పేరుతో మొక్కను నాటి అమ్మ ప్రేమ గుర్తుగా మొక్కలను పెంచి పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత మనందరిపై ఉన్నదని కూనవరం మండలంలో భీమవరం గ్రామంలో మరియు పెద్దార్కూరు.గ్రామంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. పట్టణాలలో పల్లె లో ప్రతి గ్రామంలో మొక్కలు నాటి మానవ జీవనానికి కావలసిన ఆక్సిజన్ ఉత్పత్తులను మరియు వాతావరణ కాలుష్య నివారణకు సహాయపడే ఒక గొప్ప కార్యక్రమం అమ్మ పేరుతో మొక్క లు నాటటం చాలా గర్వంగా ఉందని బిజెపి కార్యకర్తలు తెలిపారు ఈ కార్యక్రమమునకు మహిళా మోర్చ అధ్యక్షురాలు సోయం సుధారాణి పాయం వెంకన్న బాబు ప్రధాన కార్యదర్శి .మినప శ్రీను కార్యదర్శి.బి.వి.ఎస్ నారాయణ గీద.శ్రీనివాసరావు చిచ్చడి నారాయణ సీనియర్ నాయకులు పూణెం సురేష్ యువ మోర్చా నాయకులు మినప రమేష్ మినప వినోద్ పాయం సుందరయ్య పూణెం భద్రమ్మ చిచ్చాడు దుర్గ మోసం సుబ్బలక్ష్మి పాయం విజయలక్ష్మి తుర్రం రాజ్యలక్ష్మి చిచ్చడి ప్రసాద్ గ్రామ పటేల్ బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు

# ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్బంగా మొక్కలు నాటిన అటవీ శాఖ అధికారులు







**మన ప్రజావాణి చౌడేపల్లి, జూన్ 5**ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని అన్నమయ్య జిల్లా చౌడేపల్లి మండల పరిపాలన భవన ఆవరణలో అటవీ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన పెంపొందించడంతో పాటు పచ్చదనాన్ని అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో పుంగనూరు రేంజ్ ఫారెస్ట్ ఆఫీసర్ (ఎఫ్ఆర్వో) థామస్ కుమార్, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్లు జె. అనిల్‌కుమార్, ఎస్. ఇంద్రాణి, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ మునిరాజా మరియు పుంగనూరు రేంజ్ అటవీ శాఖ సిబ్బంది పాల్గొని పలు రకాల మొక్కలను నాటారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రకృతి పరిరక్షణకు మొక్కల పెంపకం ఎంతో అవసరమని, పర్యావరణ సమతుల్యతను కాపాడడంలో చెట్లు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. పెరుగుతున్న కాలుష్యం, వాతావరణ మార్పులు, ఉష్ణోగ్రతల పెరుగుదల వంటి సమస్యలను ఎదుర్కోవడానికి ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు.అడవుల విస్తీర్ణం పెరగడం ద్వారా భూగర్భ జలాలు పెరుగుతాయని, వర్షపాతం మెరుగుపడుతుందని, జీవ వైవిధ్యం పరిరక్షించబడుతుందని వివరించారు. మొక్కలు కేవలం ఆక్సిజన్‌ను అందించడమే కాకుండా మానవ జీవనానికి అవసరమైన పర్యావరణ సమతుల్యతను కాపాడుతాయని పేర్కొన్నారు.అనంతరం ప్రజలకు పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, మొక్కల పెంపకాన్ని ప్రోత్సహించడం,నీటి వనరులను సంరక్షించడం వంటి అంశాలపై వివరించారు. కార్యక్రమంలో భాగంగా స్థానికులకు సీడ్ బాల్స్ పంపిణీ చేసి వాటిని ఖాళీ ప్రదేశాలు, కొండ ప్రాంతాలు, అటవీ అంచుల్లో చల్లాలని సూచించారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమం ద్వారా ప్రజల్లో పర్యావరణ పరిరక్షణపై చైతన్యం పెంపొందించడంతో పాటు పచ్చదన విస్తరణకు దోహదపడుతుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి: వైస్ చైర్మన్ నూకల సందీప్ రెడ్డి



**నేరేడుచర్ల, ప్రజావాణి జూన్ 6:** ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని నేరేడుచర్ల మున్సిపల్ కార్యాలయ ఆవరణలో శుక్రవారం మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో నేరేడుచర్ల మున్సిపల్ వైస్ చైర్మన్ నూకల సందీప్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ చెన్నబోయిన నాగరాజుతో కలిసి మొక్కను నాటారు.ఈ సందర్భంగా వైస్ చైర్మన్ నూకల సందీప్ రెడ్డి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని అన్నారు.పచ్చదనాన్ని పెంపొందించేందుకు ప్రతి వ్యక్తి కనీసం ఒక మొక్కను నాటి, దానిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. పర్యావరణ సమతుల్యతను కాపాడడంలో మొక్కలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించాలంటే మొక్కల పెంపకానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.మున్సిపల్ కమిషనర్ చెన్నబోయిన నాగరాజు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని అన్నారు. మొక్కలను నాటడమే కాకుండా వాటి సంరక్షణపై కూడా ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు.ఈ కార్యక్రమంలో 9వ వార్డు కౌన్సిలర్ ఇంజమూరి శ్రీకాంత్, 2వ వార్డు మాజీ కౌన్సిలర్ రణపంగా నాగయ్య, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి :

- అదనపు జిల్లా న్యాయమూర్తి కె. స్వప్న రాణి
- ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా జిల్లా కోర్టు, ఐడీఓసీ ప్రాంగణాల్లో మొక్కల నాటకం
- అడవుల సంరక్షణతోనే భావితరాలకు స్వచ్ఛమైన పర్యావరణం









**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి జూన్ 05:**పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, భావితరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించేందుకు మొక్కల పెంపకం, అడవుల సంరక్షణ అత్యంత అవసరమని అదనపు జిల్లా న్యాయమూర్తి కె. స్వప్న రాణి అన్నారు.ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం పెద్దపల్లి జిల్లా రంగంపల్లి జిల్లా కోర్టు సముదాయంలో అదనపు జిల్లా న్యాయమూర్తి కె. స్వప్న రాణి, జూనియర్ సివిల్ జడ్జి ఎన్. మంజుల ఆధ్వర్యంలో మొక్కల నాటకం కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా అడవుల ప్రాధాన్యం, పర్యావరణ పరిరక్షణ అవసరంపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా కె. స్వప్న రాణి మాట్లాడుతూ, వాతావరణ మార్పులు ప్రపంచవ్యాప్తంగా తీవ్రమైన సవాళ్లుగా మారుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణకు తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని సూచించారు. మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించడం కూడా అంతే ముఖ్యమని పేర్కొన్నారు. అనంతరం భూపాలపల్లి జిల్లా అటవీ అధికారి, పెద్దపల్లి జిల్లా ఇన్‌చార్జి అటవీ అధికారి ఎం. నవీన్ రెడ్డి,ఐఎఫ్ఎస్ ఆధ్వర్యంలో ఐడీఓసీ కార్యాలయ ప్రాంగణంలో మొక్కల నాటకం చేపట్టారు. తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి రామగుండం ప్రాంతీయ కార్యాలయ సహాయ శాస్త్రవేత్త ఈ. కనక జ్యోతి కార్యక్రమంలో పాల్గొన్నారు ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఐడీఓసీ కార్యాలయం నుంచి ధర్మారం మండలం ఖిలావనపర్తి గ్రామం వరకు అటవీ శాఖ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఖిలావనపర్తి--రాంపల్లి రిజర్వ్ ఫారెస్ట్ బ్లాక్‌లోని కాంపార్ట్‌మెంట్ నెం. 479/1 పరిధిలో రెండు హెక్టార్ల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన అధిక సాంద్రత మిశ్రమ మొక్కల పెంపకం ప్రాంతంలో ప్రత్యేకంగా మొక్కలు నాటారు.కార్యక్రమంలో భాగంగా జిల్లాకోర్టు సముదాయంలో 30,ఐడీఓసీ కార్యాలయ ప్రాంగణంలో 10, ఖిలావనపర్తి ప్రాంతంలో 20 మొక్కలను నాటారు.ఈ కార్యక్రమాల్లో అటవీ శాఖ అధికారులు టి. సతీష్ కుమార్, వినయ్‌నాయక్,దేవదాస్,రమేష్,కొమురయ్య, రహమతుల్లా, ఖిలావనపర్తి సర్పంచ్ మోతే కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ దినోత్సవం సందర్భంగా గ్రామపంచాయతీ సిబ్బందికి ఘన సన్మానం

- పారిశుద్ధ్య కార్మికుల సేవలకు గాగిల్లాపూర్ గ్రామపంచాయతీ గుర్తింపు





**బెజ్జంకి, జూన్ 5 (ప్రజావాణి)**ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని గాగిల్లాపూర్ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ సిబ్బందికి ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. గ్రామపంచాయతీ ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎర్రల జానకి రాజు చేతుల మీదుగా పారిశుద్ధ్య సిబ్బందికి కొత్త బట్టలు, చేతి గ్లౌజులు, చీపుర్లు మరియు విధి నిర్వహణకు అవసరమైన ఇతర సామగ్రిని అందజేశారు. గ్రామ పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణలో నిరంతరం కృషి చేస్తున్న సిబ్బంది సేవలు అమూల్యమని, వారి అంకితభావం గ్రామ అభివృద్ధికి ఎంతో దోహదపడుతోందని సర్పంచ్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఉప సర్పంచ్ చింతలపల్లి పద్మ, వార్డు సభ్యులు బండి పెల్లి రమేష్, తడకపెల్లి పవన్, కల్లేపల్లి లక్ష్మీ శ్రీనివాస్, సొల్లు బాలయ్య, గ్రామ కార్యదర్శి పాము రాజేంద్రప్రసాద్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొని సిబ్బందిని అభినందించారు.పర్యావరణ పరిరక్షణ, గ్రామ పరిశుభ్రతలో కీలక పాత్ర పోషిస్తున్న పారిశుద్ధ్య కార్మికులను గౌరవించడం ద్వారా గాగిల్లాపూర్ గ్రామపంచాయతీ మరోసారి ఆదర్శంగా నిలిచిందని గ్రామస్థులు అభిప్రాయపడ్డారు.

# పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటిన సర్పంచ్ గజ్జి ఐలయ్య, ఉప సర్పంచ్ తుడుం రాజు



**ప్రజావాణి శాయంపేట ద:**మండలంలోని పత్తిపాక గ్రామంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం ఉపాధి హామీ పథకం ఆధ్వర్యంలో ఫీల్డ్ అసిస్టెంట్ కుమారస్వామి మొక్కలు నాటే కార్యక్రమం ఘనంగా జరిపించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సర్పంచ్ గజ్జి ఐలయ్య ఉప సర్పంచ్ తుడుం రాజు ముఖ్య అతిథులుగా పాల్గొని తమ చేతుల మీదుగా మొక్కలు నాటారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూపర్యావరణ పరిరక్షణ ప్రభుత్వాల బాధ్యత మాత్రమే కాదు, ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత. నేడు మనం నాటే ఒక్కొక్క మొక్క రేపటి తరానికి మనం ఇచ్చే ఆక్సిజన్ బహుమతి అని అన్నారు. ప్రతి ఇంటికీ ఒక చెట్టు – ప్రతి గుండెకు స్వచ్ఛమైన ఊపిరి" అనే నినాదంతో ముందుకు సాగాలని, భవిష్యత్ తరాలకు కాలుష్యం లేని హరిత తెలంగాణను అందించడానికి ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి, దానిని సంరక్షించాలని కోరారు చెట్టును నరకడం ఒక నిమిషం పెంచడం ఒక తరం అని తెలిపారు అనంతరం పంచాయతీ సిబ్బంది నీళ్లు పోసి సంరక్షించే బాధ్యత తీసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కోర్రె రాజారామ్ ఫీల్డ్ అసిస్టెంట్ పెండెల కుమారస్వామి,వార్డ్ మెంబర్ పోతుగంటి ప్రమీల గ్రామస్తులు పాల్గొని మొక్కలు నాటారు.

# పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలి :మేకపోతుల వెంకటమ్మ చంద్రయ్య గౌడ్ సర్పంచ్






**గరిడేపల్లి ప్రజావాణి జూన్ 5 :**గరిడేపల్లి మండలంలోని గరిడేపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ప్రపంచ పర్యావరణ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామసభ ఏర్పాటు చేయనైనది ఈ గ్రామ సభలో సర్పంచ్ మేకపోతుల వెంకటమ్మ చంద్రయ్య గౌడ్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత అని మరియు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని పర్యావరణాన్ని కాపాడితే ముందు భవిష్యత్తులో రాబోయే తరానికి ఉపయోగపడుతుం దని వర్షాలు బాగా కురుస్తాయని పంటలు బాగా పండుతాయి అని గ్రామసభ సభ్యులకు ప్రజలకు తెలియజేసినారు అదేవిధంగా మొక్కలు నాటి గ్రామ ప్రజలందరూ మొక్కలు నాటాలని చెప్పినారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మాతంగి సంజీవ పంచాయతీ కార్యదర్శి గుగులోతు నాగేశ్వరావు ఏఎన్ఎం కవిత వార్డ్ మెంబర్లు కర్నే అరుణ మోదాల అంజయ్య కొత్తపల్లి వెంకన్న పిట్ట ధనమ్మ కాసాని మధు మామిడి సీత అంగన్వాడీ టీచర్స్ సరిత శ్రీలక్ష్మి ధనమ్మ మేరమ్మ మంగమ్మ వివో ఏలు స్రవంతి కమల ఫీల్డ్ అసిస్టెంట్ మేకపోతుల సరిత ఆశా కార్యకర్తలు ఉమా సైదమ్మ ఉపేంద్ర అంజమ్మ గ్రామపంచాయతీ బిల్ కలెక్టర్లు వెంకన్న నర్సిరెడ్డి సిబ్బంది వెంకటరెడ్డి లక్ష్మి సైదులు మౌలానా ఆంజనేయులు నరసయ్య తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# పర్యావరణ సంపదను పెంపొందిద్దాం : కొండేల మారుతి



**మంథని నియోజకవర్గం, జూన్ 5, ప్రజావాణి:** పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి తక్షణ కర్తవ్యమని, పచ్చదనాన్ని పెంపొందించేందుకు అందరూ ముందుకు రావాలని మంథని విద్యార్థి యువత స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు కొండేల మారుతి పిలుపునిచ్చారు. శు క్రవారం నిర్వహించిన ప్రపంచ పర్యావరణ పరిరక్షణ కార్యక్రమంలో మంథని మున్సిపాలిటీ పరిధిలోని గంగాపురికి చెందిన పర్యావరణ ప్రేమికుడు డా. సమ్మయ్యను ఘనంగా సత్కరించారు.వందలాది మొక్కలు నాటి వాటిని సంరక్షించినందుకు ఆయనకు పలు పురస్కారాలు లభించాయని తెలిపారు. రానున్న వర్షాకాలంలో ప్రజా ప్రయోజిత కూడలిలో వెయ్యి మొక్కలు నాటి వాటిని వృక్షాలుగా తీర్చిదిద్దుతామని నిర్వాహకులు ప్రకటించారు. కార్యక్రమంలో డా. సమ్మయ్య, మల్లయ్య, వడ్లకొండ శ్రవణ్, రాహుల్, ఏగోలపు భద్ర, అభిషేక్, అన్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు. పర్యావరణ గీతాలు, ప్రసంగాలతో కార్యక్రమం ముగిసింది.

# ప్రీ-ప్రైమరీ ఇన్స్ట్రక్టర్లు, ఆయాల పోస్టులకు జూన్ 9లోగా దరఖాస్తు చేసుకోవాలి:

- మండల విద్యాధికారి టి. సురేందర్ కుమార్



**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి జూన్ 05** పెద్దపల్లి మండలంలోని 09 ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో 2026-27 విద్యా సంవత్సరానికి ప్రీ-ప్రైమరీ తరగతులు ప్రారంభించనున్నట్లు మండల విద్యాధికారి టి. సురేందర్ కుమార్ తెలిపారు. ఈ పాఠశాలల్లో 10 నెలల వేతనంతో తాత్కాలిక ప్రాతిపదికన ప్రీ-ప్రైమరీ ఇన్స్ట్రక్టర్లు, ఆయాల నియామకానికి అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు వెల్లడించారు.ప్రీ-ప్రైమరీ ఇన్స్ట్రక్టర్ పోస్టుకు ఇంటర్మీడియట్ (10o2) లేదా సమాన అర్హత కలిగి ఉండాలి. ప్రారంభ బాల్య విద్య బోధనలో అర్హతలు కలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడుతుంది. ఆయా పోస్టుకు కనీసం 7వ తరగతి ఉత్తీర్ణత అవసరం.అభ్యర్థుల వయస్సు 18 నుంచి 44 సంవత్సరాల మధ్య ఉండాలి. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు 5 సంవత్సరాలు, మాజీ సైనికులకు 3 సంవత్సరాలు, దివ్యాంగులకు 10 సంవత్సరాల వయో సడలింపు వర్తిస్తుంది.విద్యార్హత, వయస్సు, నివాస ధృవీకరణ పత్రాల ప్రతులతో కూడిన దరఖాస్తులను సంబంధిత స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులకు జూన్ 9 సాయంత్రం లోగా సమర్పించాలి. ఎంపికలో సంబంధిత గ్రామం, గ్రామపంచాయతీ, మండలం, జిల్లా అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వబడుతుంది.అర్హులైన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యాధికారి కోరారు.

# అర్హులకే ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలి.




**మన ప్రజావాణి. మంతిని ప్రతినిధి.** మంతని లో ఈ రోజు దళిత బంధు రాష్ట్ర క్రమశిక్షణ అధ్యక్షులు గద్దల శంకర్ మరియు మంతని డివిజన్ దళిత బంధు నాయకుడు ఊట్ల శ్రీను ఆధ్వర్యంలో కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది . సరైన అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు రాకపోతే కచ్చితంగా ఎంపీడీవో ఆఫీస్ ముందు ధర్నా కార్యక్రమం చేపడతామని ఊ ట్ల శ్రీను అన్నారు మొదటి విడత లోనే లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వకుండా అధికార పార్టీ వాళ్లకే ఇందిరమ్మ ఇల్లు ఇచ్చి అర్హులైన వాళ్లను పక్కకు నెట్టేశారని అన్నారు అర్హులకే ఇవ్వాలని లేకపోతే చాలా పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమాలు చేపడతామని అన్నారు గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ ఫలాలు అన్ని వర్గాల ప్రజలకు అందేలా చేశారని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ధనవంతులకు ఇల్లు ఇస్తుందని అది కరెక్ట్ కాదని ఊ ట్ల శీను మండపడ్డాడు

# పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటిన సర్పంచ్



**మంథని నియోజక వర్గం, జూన్ 5, ప్రజావాణి:** ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని శు క్రవారం ఖానాపూర్ గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఆధ్వర్యంలో మొక్కల నాటే కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ సంగెం అరుణ గట్టయ్య, ఎంపీడీవో, గ్రామ సెక్రటరీ, సంబంధిత అధికారులు, ఫీల్డ్ అసిస్టెంట్, ఉపాధి హామీ కార్మికులు, గ్రామస్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు చెట్లు ఎంతో అవసరమని, ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి సంరక్షించాలని పిలుపునిచ్చారు. "చెట్లను నాటుదాం -- పర్యావరణాన్ని కాపాడుదాం" అని సందేశం ఇచ్చారు.

# ప్రీ ప్రైమరీ పోస్టుల కోసం దరఖాస్తుల ఆహ్వానం



**మంథని నియోజకవర్గం, జూన్, 5 ప్రజావాణి:** మంథని మండలంలో ఎంపీపీ ఎస్ గౌతమి నగర్ పాఠశాలకు ఇటీవల మంజూరైన ప్రీ ప్రైమరీ తరగతులకు గాను ఆయాలు మరియు ఇన్స్ ట్రక్టర్ పోస్టులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు మండల విద్యాధికారి దాసరి లక్ష్మి తెలిపారు. పది నెలల గౌరవ వేతనం లభించే ఈ పోస్టులలో ఇన్స్ ట్రక్టర్ పోస్టుకు ఇంటర్మీడియట్ లేదా తత్సమాన విద్యార్హత మరియు ఆయా పోస్ట్ కు ఏడవ తరగతి అర్హతగా ఉంటుందని, వీటికి 18 నుండి 44 సంవత్సరాల వయసు ఉన్నవారు అర్హులని, ప్రభుత్వ నిబంధనల మేరకు వివిధ సామాజిక వర్గాలకు వయసు సడలింపు ఉంటుందని తెలిపారు. అర్హులైన అభ్యర్థులు ఇట్టి పోస్టులకు తమ దరఖాస్తులను జెడ్ పి హెచ్ ఎస్ (బాయ్స్)-మంథని పాఠశాల యందు ఈనెల 9వ తేదీలోగా సమర్పించాలని పేర్కొన్నారు.

# చివరి గింజ వరకు వరి ధాన్యం కొనుగోలు చేస్తాం :

- ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణ రావు
- కొనుగోలు కేంద్రాల నుంచి 100 శాతం ధాన్యం తరలింపునకు చర్యలు
- రైస్ మిల్లులు, గోదాముల పరిశీలన





**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, జూన్ 5:** నియోజకవర్గంలోని రైతులు తీసుకొచ్చిన వరి ధాన్యాన్ని చివరి గింజ వరకు కొనుగోలు చేసి, పూర్తిస్థాయిలో గోదాములు మరియు రైస్ మిల్లులకు తరలించేలా చర్యలు చేపడుతున్నామని తెలంగాణ ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు తెలిపారు.పెద్దపల్లి పట్టణంలోని చీకురాయి రోడ్డులో ఉన్న రైస్ మిల్లు గోదాంలో నిల్వ చేసిన వరి ధాన్యాన్ని స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పెద్దపల్లి నియోజకవర్గంలోని కొనుగోలు కేంద్రాల నుంచి ఇప్పటికే 98 శాతం వరి ధాన్యాన్ని తరలించినట్లు తెలిపారు. పెద్దపల్లి, కాల్వ శ్రీరాంపూర్ మండలాల్లో లారీల కొరత, హమాలీల సమస్యల కారణంగా కొంత ధాన్యం నిల్వ ఉండగా, దానిని కూడా త్వరితగతిన తరలించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు.లారీ అసోసియేషన్ ప్రతినిధులు, పోలీసు అధికారులు, పౌరసరఫరాల శాఖ అధికారులతో సమన్వయం చేసుకుని రవాణా ప్రక్రియను వేగవంతం చేస్తున్నామని తెలిపారు. హమాలీల కొరత లేకుండా అదనపు కార్మికులను ఏర్పాటు చేసి రాత్రి వేళల్లో కూడా ధాన్యం లోడింగ్ పనులు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.పెద్దపల్లి, కాల్వ శ్రీరాంపూర్, ఓదెల, జూలపల్లి మండలాల్లో అక్కడక్కడ మిగిలి ఉన్న ధాన్యాన్ని రెండు నుంచి మూడు రోజుల్లో పూర్తిస్థాయిలో తరలిస్తామని తెలిపారు. రుతుపవనాల నేపథ్యంలో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా ధాన్యం లిఫ్టింగ్‌ను వేగవంతం చేస్తున్నామని చెప్పారు.నియోజకవర్గంలో మక్కల కొనుగోలు కూడా పూర్తిస్థాయిలో కొనసాగుతోందని, కొనుగోలు చేసిన పంటను సంబంధిత నిల్వ కేంద్రాలకు తరలిస్తున్నామని వివరించారు. ఇప్పటివరకు రైతుల ఖాతాల్లో సుమారు రూ.4 కోట్ల మేర చెల్లింపులు జమ కాగా, మిగిలిన బకాయిలను కూడా త్వరలోనే రైతుల ఖాతాల్లో జమ చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైలం దేవస్థానం పరిధిలో యోగాంధ్ర కార్యక్రమాలు

- యోగాంధ్ర కార్యక్రమములో భాగంగా దేవస్థానం పరిధిలో యోగా కార్యక్రమాల నిర్వహణ
- ముందస్తుగా జూన్ 6,7 తేదీలలో యోగా శిక్షణా కార్యక్రమాలు
- జూన్ 8వ తేదీన గంగాధరమండపం వద్ద ప్రత్యేక యోగా కార్యక్రమం
- జూన్ 21వ తేదీన అంతర్జాతీయ యోగాదినోత్సవం నిర్వహణ



**నంద్యాల జిల్లా శ్రీశైలం జూన్ 5 (ప్రజావాణి)** రాష్ట్రప్రభుత్వం నిర్వహిస్తున్న యోగాంధ్ర కార్యక్రమములో భాగంగా జూన్ 8వ తేదీన భారీస్థాయిలో యోగా కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు శ్రీ పోతుగుంట రమేష్‌నాయుడు మరియు కార్యనిర్వహణాధికారి శ్రీ యం.శ్రీనివాసరావు సంయుక్తంగా తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ఈ కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు. యోగా కార్యక్రమానికి ముందస్తుగా జూన్ 6 మరియు 7వ తేదీలలో చంద్రవతి కల్యాణ మండపంలో యోగాశిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. జాతీయస్థాయిలో పేరొందిన యోగా గురువులచేత ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లుగా తెలియజేశారు. ఇప్పటికే ఈ కార్యక్రమాలు పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు చేపట్టబడుతున్నాయన్నారు.జూన్ 8 వ తేదీన నిర్వహించనున్న ప్రత్యేక యోగా కార్యక్రమానికి గంగాధర మండపం వద్ద ప్రత్యేక వేదికను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా గంగాధర మండపం నుంచి నందిమండపం వరకు యోగానిర్వహణకు ఆయా ఏర్పాట్లు చేయబడుతున్నాయన్నారు. జూన్ 21వ తేదీన జరగనున్న అంతర్జాతీయ యోగాదినోత్సవాన్ని కూడా గంగాధరమండపం వద్దనే ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.స్థానికులు మరియు యాత్రికులు ఈయోగా కార్యక్రమములో పాల్గొని ఆరోగ్యాంధ్ర ప్రదేశ్ సాధనలో భాగస్వాములు కావాలని ధర్మకర్తల మండలి అధ్యక్షులు మరియు కార్యనిర్వహణాధికారి తెలియజేశారు.

# పోడు భూములకు శాశ్వత పరిష్కారం చూపాలని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ద్వారా ఐటీడీఏ పి ఓ కు వినతి

- సర్పంచ్ వర్ష మంగమ్మ.. ఉపసర్పంచ్ పోదాం సుధాకర్,...



**బూర్గంపాడు మండలం/ మన ప్రజావాణి/ మండల ప్రతినిధిజూన్5,.** మిగిలిన పోడు భూముల సమస్యలను పరిష్కరించాలని, తక్షణమే వాటికి భూహక్కు, పోడుపట్టాలు మంజూరు చేయాలని ఎమ్మెల్యే పాయం.వెంకటేశ్వర్లు గారి ద్వారా ఐటిడిపిఓ గారికి విన్నవించడంజరిగింది. తక్షణమే చొరవ తీసుకొని పోడు భూములకు గల శాశ్వత పరిష్కారం చూపాలని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు గారు ఐటీడీపీఓ గారు విన్నవించారు. పోడు భూములకు పట్టాలు లేకపోవడం వలన, ప్రజలు ప్రభుత్వం నుండి వచ్చేటటువంటి సంక్షేమ పథకాలకు దూరమవుతున్నారని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు గారు ఐటీడీఏ పీ ఓకి గారికి విన్నవించారు. పోడు భూములకు పట్టాలు మంజూరు చేసి గిరివికాస్ పథకం ద్వారా రైతులకు బోరు కనెక్షన్ మంజూరు చేయాలన్నారు. గిరిజన ప్రాంతంలో రోడ్లు మరియు మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. సానుకూలంగా స్పందించిన ఐటీడీఏ పిఓ సమస్యను కలెక్టర్ మరియు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. త్వరలోనే పోడు భూములకు సంబంధించిన శాశ్వత పరిష్కారం చూపుతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వర్షమంగమ్మ ,ఉప సర్పంచ్ పోదాం సుధాకర్ , వార్డు మెంబర్లు వరస వెంకటేశ్వర్లు, బొల్లి రామకృష్ణ, అజ్మీర బాబురావు, సోడే చంటి, మడకం అరుణ, ధరావత్. జానకి రాంబాబు మరియు బూర్గంపాడు మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వరస లక్ష్మయ్య గారు, కొరస వెంకటేశ్వర్లు గారు, యడమ రామారావు గారు , మాజీ ఎంపీటీసీ పాయం పెద్ద వీరయ్య గారు, కుల సంఘ నాయకులు కీసరి ముత్తయ్య గారు, సీనియర్ యూత్ కాంగ్రెస్ నాయకులు పాయం రాజారావు గారు, రాజులు, ఇస్లావత్ గాంధీ,ధరావత్ శంకర్,ధరావత్ కాంతారావు, చారి,తదితరులు పాల్గొన్నారు.

# రీడ్స్ సంస్థ ఆధ్వర్యంలో కౌమార దశ బాలికలకు ఉచిత ఆరోగ్య & విద్యా అవగాహన శిబిరం








**ఇరాల, జూన్ 5 :** చిత్తూరు జిల్లా ఐరాల మండలంలోని గ్రామీణ ప్రాంత కౌమార దశ బాలికల ఆరోగ్య పరిరక్షణ, రుతుక్రమ పరిశుభ్రత, పోషకాహార అవగాహన, బాలికల భద్రత మరియు విద్యా సాధికారత లక్ష్యంగా రీడ్స్ సంస్థ ఆధ్వర్యంలో, క్రిస్టియన్ మెడికల్ కాలేజ్ సిఎంసి వేలూరు, చిత్తూరు క్యాంపస్ వైద్య బృందం సహకారంతో సెయింట్ స్టీఫెన్స్ పబ్లిక్ స్కూల్, ఇరాలలో ఉచిత ఆరోగ్య మరియు అవగాహన శిబిరం నిర్వహించారు.

ఈ శిబిరంలో మొత్తం 70 మంది కౌమార దశ బాలికలు పాల్గొని ప్రయోజనం పొందారు. వీరిలో ఆరు గ్రామాలకు చెందిన తార, బాలికలు కూడా పాల్గొన్నారు. రీడ్స్ సిబ్బంది, వాలంటీర్లు మరియు పాఠశాల ప్రతినిధులు కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. సీఎం సి వైద్య బృందం బాలికలకు సాధారణ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, వ్యక్తిగత పరిశుభ్రత, రుతుక్రమ నిర్వహణ, పోషకాహారం, రక్తహీనత నివారణ, శారీరక మరియు మానసిక ఆరోగ్యం వంటి అంశాలపై అవగాహన కల్పించింది. విద్యార్థినులు అడిగిన ఆరోగ్య సంబంధిత సందేహాలకు సమాధానాలు ఇచ్చి, అవసరమైన వారికి ఉచిత మందులు పంపిణీ చేశారు. అలాగే రుతుక్రమ పరిశుభ్రత, పోషకాహారం మరియు ఆరోగ్య సంరక్షణకు సంబంధించిన విద్యా సామగ్రిని అందించారు. అనంతరం వైద్యం అవసరమైన12 మంది కిషోరి బాలికలను సిఎంసి ఆసుపత్రికి రెఫర్ చేయడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎస్ఐ జయశ్రీ బాలికలను ఉద్దేశించి ప్రేరణాత్మక ప్రసంగం చేశారు. బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలు, బాలికలు మరియు మహిళల భద్రత, విద్య యొక్క ప్రాముఖ్యత, ఆన్‌లైన్ భద్రత, మొబైల్ ఫోన్ల అధిక వినియోగం మరియు సోషల్ మీడియా దుష్ప్రభావాల గురించి అవగాహన కల్పించారు. ప్రతి బాలిక తన హక్కులను తెలుసుకుని, ధైర్యంగా ముందుకు సాగాలని సూచించారు. కార్యక్రమంలో భాగంగా "రెడ్ డాట్ క్యాంపెయిన్" నిర్వహించి, రుతుక్రమం పట్ల ఉన్న అపోహలను తొలగించడం, గౌరవప్రదమైన మరియు సురక్షితమైన రుతుక్రమ నిర్వహణను ప్రోత్సహించడం, అలాగే శానిటరీ వ్యర్థాల సరైన నిర్వహణపై అవగాహన కల్పించారు. అదనంగా, బాలికల భవిష్యత్తు లక్ష్యాలను దృష్టిలో ఉంచుకొని కెరీర్ గైడెన్స్ సెషన్ నిర్వహించారు. ఉన్నత విద్య, వృత్తి అవకాశాలు, నైపుణ్యాభివృద్ధి మరియు నాయకత్వ లక్షణాలపై విద్యార్థినులకు మార్గదర్శకత్వం అందించారు. ఈ సందర్భంగా రీడ్స్ డైరెక్టర్ థియో స్టీఫెన్స్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత బాలికల ఆరోగ్యం, విద్య, భద్రత మరియు నాయకత్వ వికాసం కోసం సంస్థ నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. సమాజంలో ఆరోగ్య చైతన్యం పెంపొందించడంతో పాటు బాలికల సాధికారత కోసం భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలు కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిఎంసి వైద్య బృందం, రీడ్స్ సిబ్బంది, వాలంటీర్లు,తార బాలికలు, పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థినులు పాల్గొన్నారు. గ్రామీణ ప్రాంత బాలికల సమగ్ర అభివృద్ధికి ఈ శిబిరం ఎంతో ఉపయోగకరంగా నిలిచిందని పాల్గొన్నవారు.

# నూతన ఎంపీఓ జగదీష్‌కు ఘన సన్మానం

**చెన్నారావుపేట జూన్ 05 ప్రజావాణి :** నూతనంగా బాధ్యతలు స్వీకరించిన మండల పంచాయతీ అధికారి (ఎంపీఓ) తండా జగదీష్‌ను పాపయ్యపేట సర్పంచ్ బుర్ర సుదర్శన్ గౌడ్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామాభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసికట్టుగా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లింగాల సారంగం, వార్డ్ సభ్యులు మరాఠి కట్టయ్య, వీరస్వామి, అలవాల సరిత, బండి రమేష్,బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు మొర్రి కట్టయ్య, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు ఉప్పరి కొమురయ్య, పంచాయతీ కార్యదర్శి కత్తెరపెల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.



# "అద్వితీయ ఎంటర్‌ప్రైజస్" హోల్‌సేల్ దుస్తుల తయారీ సంస్థను మాజీ మంత్రి హరీష్ రావు గారితో కలిసి ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి

ప్రజావాణి దుబ్బాక నియోజకవర్గం యువత ఉద్యోగాల కోసం ఎదురుచూడకుండా స్వయం ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకుని మరికొందరికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి గారు పిలుపునిచ్చారు.సిద్దిపేట పట్టణంలో తొగుట మాజీ వైస్ ఎంపీపీ బాసిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన "అద్వితీయ ఎంటర్‌ప్రైజస్" హోల్‌సేల్ దుస్తుల తయారీ సంస్థను మాజీ మంత్రి హరీష్ రావు గారితో కలిసి ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి గారు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి గారు మాట్లాడుతూ ప్రస్తుతం విద్యాసంస్థలు, పరిశ్రమలు, ప్రైవేట్ సంస్థల్లో డ్రెస్ కోడ్ సాధారణమైందని, హోల్‌సేల్ దుస్తుల తయారీ రంగానికి విస్తృత అవకాశాలు ఉన్నాయని అన్నారు. నాణ్యతతో కూడిన ఉత్పత్తులు అందిస్తే ఈ రంగంలో మంచి భవిష్యత్తు ఉందని పేర్కొన్నారు.ఉపాధి కల్పన లక్ష్యంగా ఈ సంస్థను ఏర్పాటు చేసిన బాసిరెడ్డి శ్రీకాంత్ రెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు. స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు స్వయం ఉపాధి రంగంలో కొత్త అవకాశాలకు ఈ సంస్థ దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.దుబ్బాక నియోజకవర్గంలో కూడా ఇలాంటి పరిశ్రమలు, వ్యాపార సంస్థలు ఏర్పాటు చేసి యువతకు మరిన్ని ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా ముందుకు రావాలని కోరారు. ఉద్యోగాలు వెతికే యువత నుంచి ఉద్యోగాలు కల్పించే యువతగా మారినప్పుడే సమాజం నిజమైన అభివృద్ధి సాధిస్తుందని అన్నారు.స్వయం









ఉపాధి, చిన్నతరహా పరిశ్రమల అభివృద్ధే గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు బలమని పేర్కొన్న ఎమ్మెల్యే, యువ పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు ఎల్లప్పుడూ తన సహకారం ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, వ్యాపారవేత్తలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# దేశ సంస్కృతి సాంప్రదాయాలను విశ్వ వ్యాప్తం చేసిన ఘనత చేనేత రంగానిదే...

- థ్రెడ్ పోచంపల్లి చేనేత ఎగ్జిబిషన్‌ను ప్రారంభించిన మంత్రులు.
- నేటి నుంచి 7వ తేదీ వరకు చేనేత ప్రదర్శన.
- చేనేత కళకు అంతర్జాతీయ గుర్తింపు తీసుకు రావడమే లక్ష్యం.
- మంత్రులు తుమ్మల కోమటిరెడ్డి.






యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జూన్ 05 శుక్రవారం రోజు హెటెక్స్ లో నిర్వ హించిన థ్రెడ్ పోచంపల్లి కార్యక్రమానికి వ్యవసాయ , చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు , రోడ్లు భవనాలు , సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి , భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి , భువనగిరి శాసన సభ్యులు ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి , జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి , స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర రావు , పద్మశ్రీ అవార్డు గ్రహీతలు గజం గోవర్ధన్ , గజం అంజయ్య , జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ , చేనేత జౌళి శాఖ మంత్రి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న తెలంగాణ రేసింగ్ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన " థ్రెడ్ పోచంపల్లి" చేనేత వస్త్ర ప్రదర్శనను రాష్ట్ర వ్యవసాయ , మార్కెటింగ్ , సహకార , చేనేత , జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పోచంపల్లి ఇక్కత్ చేనేత కళకు ప్రపంచ వ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు ఉందని , ఇక్కడి నేతన్నల నైపుణ్యం తెలంగాణ కు గర్వకారణమని అన్నారు. వేల సంవత్సరాల చరిత్ర కలిగిన చేనేత సంప్రదాయాన్ని భావితరాలకు అందించడం మనందరి బాధ్యత అని పేర్కొన్నారు.పోచంపల్లి ఇక్కత్ వస్త్రాలకు లభించిన జియోగ్రాఫికల్ ఇండికేషన్ ట్యాగ్ ఇక్కడి కళాకారుల సృజనాత్మకతకు , నైపుణ్యానికి దక్కిన అంతర్జాతీయ గుర్తింపని మంత్రి తెలిపారు. భూదాన్ ఉద్యమానికి చారిత్ర క కేంద్రంగా నిలిచిన పోచంపల్లికి ప్రత్యేక స్థానం ఉందని , పోచంపల్లి రుమాళు , ఇక్కత్ చీరలకు ప్రపంచ మార్కెట్‌లో మరింత ప్రాచుర్యం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. చేనేత రంగం అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేసిన మంత్రి , ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో గత రెండున్నర సంవత్సరాల్లో చేనేత రంగం అభివృద్ధి , కార్మికుల సంక్షేమం కోసం సుమారు రూ.1,400 కోట్లకు పైగా ఖర్చు చేశామని తెలిపారు. నేతన్నల ఉపాధికి ఎటువంటి ఇబ్బంది కలగకుండా ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు. గ్లోబ లైజేషన్ పోటీని ఎదుర్కొనేందుకు రాష్ట్రంలో ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ ఏర్పాటు చేసినట్లు మంత్రి తెలిపారు. ఈ సంస్థ ద్వారా చేనేత కుటుంబాల పిల్లలకు ఆధునిక డిజైన్లు , నూతన సాంకేతిక పరిజ్ఞానం , మార్కెట్ అవసరాలకు అనుగుణమైన శిక్షణ అందించి అంతర్జాతీయ స్థాయిలో పోటీ పడేలా తీర్చి దిద్దుతున్నామని చెప్పారు. డూప్లికేట్ ఉత్పత్తుల వల్ల చేనేత బ్రాండ్‌కు కలిగే నష్టాన్ని నివారించడంలో కూడా ఆధునిక సాంకేతికత కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. ఈ ప్రదర్శనను విజయ వంతంగా నిర్వ హించిన జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతిని మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. రాబోయే మూడు రోజుల పాటు నిర్వహించనున్న ఈ ప్రదర్శనకు మరింత మంది ప్రజా ప్రతి నిధులు హాజ రయ్యేలా చర్యలు తీసుకుని చేనేత కళాకారులకు ప్రోత్సాహం అందించాలని అధికారులను ఆదేశించారు. నల్గొండ జిల్లాకు చెందిన మంత్రులు , ప్రజాప్రతినిధులు చేనేత కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని , వాటి పరిష్కారానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు స్పష్టం చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ , సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ థ్రెడ్ పోచంపల్లి ఎగ్జిబిషన్ ద్వారా నేతన్నల ప్రతిభకు అంతర్జాతీయ గుర్తింపు,చేనేత కార్మికుల శ్రమకు తగిన గౌరవం , ఆదాయం దక్కాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, యాదాద్రి భువనగిరి జిల్లాలో వేలాది కుటుంబాలకు అండగా చేనేత వృత్తి,జీఐ ట్యాగ్‌తో తెలంగాణ ఖ్యాతిని చాటుతున్న చేనేత కళ,స్థానిక ఉత్పత్తులను ప్రోత్సహించాలని మంత్రి పిలుపు,నేతన్నల కృషితో ప్రపంచ పటంలో ప్రత్యేక స్థానం,చేనేత ఉత్పత్తులకు కొత్త అవకాశాలు కల్పించే హ్యాండ్లూమ్ ఎక్స్‌పో,నేతన్నల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి అన్నారు. "పోచంపల్లి నేతన్నలు అగ్గి పెట్టెలో పట్టేంత సన్నని చీరలను నేసి ప్రపంచాన్ని ఆశ్చర్య పరిచారు. అందుకే పోచంపల్లి 'సిల్క్ సిటీ ఆఫ్ ఇండియా 'గా ఖ్యాతి గడించింది. ఈ ఎగ్జిబిషన్ ద్వారా చేనేత కార్మికులకు మరిన్ని మార్కెటింగ్ అవకాశాలు,వారి శ్రమకు తగిన ఆదాయం లభించాలి.థ్రెడ్ పోచంపల్లి చేనేత కళా వైభవాన్ని ప్రపంచానికి మరింత చేరువ చేసే లక్ష్యంతో హైదరాబాద్‌లోని హైటెక్స్‌లో జూన్ 5,6,7 తేదీలలో నిర్వహిస్తున్న థ్రెడ్ పోచంపల్లి హ్యాండ్లూమ్ ఎగ్జి బిషన్‌లో రాష్ట్ర రోడ్లు,భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి శుక్ర వారం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి , టెక్స్టైల్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు సహకారంతో ఈ ఎగ్జిబిషన్ నిర్వ హించడం ఆనందంగా ఉందన్నారు. చేనేత కార్మికుల అపూర్వ నైపుణ్యాన్ని ప్రపంచానికి పరిచయం చేయడం తో పాటు వారికి మెరుగైన మార్కెట్ అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఎగ్జిబిషన్‌లో ఏర్పాటు చేసిన చేనేత స్టాల్స్‌ను సందర్శించిన మంత్రి,ఈ కార్య క్రమాన్ని విజయ వంతంగా నిర్వ హిస్తున్న జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, హ్యాండ్లూమ్స్ శాఖ అధికారులు,చేనేత సహకార సంఘాలు, మాస్టర్ వీవర్లు,టై అండ్ డై సంఘాలు, చేనేత సోదరులు, అలాగే ఈ రంగంపై ఆధారపడి జీవిస్తున్న ఉమ్మడి నల్లగొండ జిల్లా నేతన్నలందరికీ అభినందనలు తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో సుమారు 12 వేల మంది చేనేత కార్మికులు , అనుబంధ వృత్తి దారులు తమ జీవనోపాధిని ఈ రంగంపైనే ఆధారపడి కొన సాగిస్తున్నారని మంత్రి తెలిపారు. వారి కష్టానికి తగిన గుర్తింపు, ఉత్పత్తులకు విస్తృత మార్కెట్, మెరుగైన ఆదాయం కల్పించాలనే లక్ష్యంతో ఈ ఎగ్జిబిషన్ నిర్వ హించడం అభినంద నీయమన్నారు. సుమారు 100 చేనేత స్టాల్స్‌తో పాటు స్వయం సహాయక సంఘాలు, అను బంధ సంస్థల స్టాల్స్ ఏర్పాటు చేయడం ద్వారా వినియో గదారులకు చేనేత ఉత్పత్తుల వై విధ్యాన్ని పరిచయం చేస్తున్నారని చెప్పారు.పోచంపల్లి ఇక్కత్ , పుట్టపాక తెలియా రుమాలు వంటి భౌగోళిక గుర్తింపు పొందిన ఉత్పత్తులు యాదాద్రి భువనగిరి జిల్లాకు ప్రపంచ వ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపును తీసుకు వచ్చాయని మంత్రి పేర్కొన్నారు. ఈ ఎగ్జిబిషన్ చేనేత కళ,నేతన్నల అపూర్వ నైపుణ్యం, సంప్రదాయ వార సత్వాన్ని ప్రపంచానికి చాటిచెప్పే వేదికగా నిలుస్తుందన్నారు.పోచంపల్లి నేతన్నల ప్రతిభ ప్రపంచాన్ని ఆశ్చర్యపరిచిందని మంత్రి కొని యాడారు. అగ్గి పెట్టెలో పట్టేంత సన్నని చీరలను నేసి తమ కళాత్మకతను చాటుకున్నారని, వారి నైపుణ్యం వల్లే పోచంపల్లి "సిల్క్ సిటీ ఆఫ్ ఇండియా "గా ఖ్యాతి గడించిందన్నారు.నిజాం కాలం నుంచే పోచంపల్లి గ్రామానికి అంతర్జాతీయ గుర్తింపు ఉందని, అరబ్ దేశాలకు తెలియా రుమాళ్లు, గాజులు,పూసలు ఎగుమతి చేసిన ఘన చరిత్ర ఈ ప్రాంతానికి ఉందన్నారు. భారత దేశ సామాజిక చరిత్రలో కూడా పోచంపల్లికి ప్రత్యేక స్థానం ఉందని మంత్రి గుర్తుచేశారు. 1951 ఏప్రిల్ 18న ఆచార్య వినోబా భావే ఇక్కడే భూదానోద్యమాన్ని ప్రారంభించారని, ఆయన పిలుపుతో వెదిరె రామచంద్రా రెడ్డి 100 ఎకరాల భూమిని పేదలకు దానం చేయడం ద్వారా సామాజిక చైతన్యానికి నాంది పలికారని పేర్కొన్నారు.ఇక్కడి నేతన్నలు ఇక్కత్,డబుల్ ఇక్కత్ పద్ధతుల్లో పత్తి,పట్టు,సికో వస్త్రాలను తయారు చేస్తూ ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందారని తెలిపారు. దారాలకు ముందుగానే ప్రత్యేక డిజైన్లు కట్టి రంగులు అద్దిన అనంతరం మగ్గంపై నేసి,చీరకు ఇరువైపులా ఒకే నమూనా కని పించేలా రూపొందించడం వారి అసాధారణ నైపుణ్యానికి నిదర్శనమన్నారు. ఈ విశిష్ట కళకు గుర్తింపుగా 2003లో జీఐ ట్యాగ్ లభించిందని చెప్పారు. పోచంపల్లి, పుట్ట పాక,కోయల్‌గూడం, సిరిపురం,భువనగిరి, గట్టుప్పల,చౌటుప్పల్ ప్రాంతాలతో పాటు ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని అనేక గ్రామాల్లో వేలాది కుటుంబాలు చేనేత వృత్తిపైనే ఆధారపడి జీవిస్తున్నాయని మంత్రి తెలిపారు.చేనేత రంగంలో విశేష సేవలు అందించి పద్మశ్రీ పురస్కారాలు పొందిన గజం గోవర్ధన్,గజం అంజయ్య,అలాగే ఆసు యంత్రాన్ని అభివృద్ధి చేసి చేనేత కార్మికుల శ్రమను తగ్గించిన చింతకింది మల్లేశం సేవలు చిరస్మర ణీయమని కొని యాడారు. పోచంపల్లి చీరలకు ఉన్న అంతర్జాతీయ గుర్తింపుకు నిదర్శనంగా ఎయిర్ ఇండియా క్యాబిన్ సిబ్బంది వాటిని ధరిస్తున్నారని, ప్రపంచంలోని అనేక ప్రాంతాల్లో పోచంపల్లి వస్త్రాలు ప్రత్యేక స్థానం సంపాదించుకున్నాయని మంత్రి పేర్కొన్నారు."ఒక చీర వెనుక నేతన్న కుటుంబం కష్టం,కళ,జీవన పోరాటం దాగి ఉంటుంది. చేనేత ఉత్పత్తులను ప్రోత్సహించడం అంటే కేవలం వస్త్రాన్ని కొనుగోలు చేయడం కాదు... ఒక కుటుంబానికి అండగా నిలవడం" అని మంత్రి అన్నారు. ఈ ఎగ్జిబిషన్ ద్వారా చేనేత కార్మికులకు మరిన్ని మార్కెటింగ్ అవకాశాలు లభించాలని,వారి శ్రమకు తగిన గౌరవం,ఆదాయం దక్కాలని, పోచంపల్లి చేనేత వైభవం ప్రపంచ వ్యాప్తంగా మరింత విస్తరించాలని ఆకాంక్షించారు.భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఈ ఎగ్జిబిషన్ ద్వారా చేనేత కార్మికులకు మరిన్ని మార్కెటింగ్ అవకాశాలు లభించాలని,వారి కష్టానికి గుర్తింపు రావాలని ఈ ఎగ్జి బిషన్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో వేలాది కుటుంబాలు చేనేత వృత్తిపైన ఆధారపడి జీవిస్తున్నారని అన్నారు. జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లాడుతూ చేనేత కార్మికులకు మరిన్ని మార్కెటింగ్ అవకాశాలు కల్పించాలని, పోచంపల్లి చేనేత వైభవం ప్రపంచ వ్యాప్తంగా మరింత విస్తరించాలని,ఈ ప్రదర్శనను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ తడక వెంకటేశం,జిల్లా ఏడి చేనేత అధికారి శ్రీనివాస్,పద్మశ్రీ అవార్డు గ్రహీతలు గజం గోవర్ధన్,గజం అంజయ్య,చేనేత సహకార సంఘాల ప్రతినిధులు,చేనేత కార్మికులు,పెద్ద సంఖ్యలో కళా కారులుపాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో పోషకాహారం పంపిణీ



రాయికల్: జూన్ 05 (ప్రజావాణి):ప్రభుత్వ ఆదేశాల మేరకు వేసవి సెలవులు 15 జూన్ వరకు పొడిగించిన నేపథ్యంలో రాయికల్ మండలంలోని మూటపల్లి అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం పోషకాహారం పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో 6 నెలల నుంచి 3 సంవత్సరాల పిల్లలు, 3 నుంచి 6 సంవత్సరాల పిల్లలు, గర్భిణీ స్త్రీలు, బాలింతలకు బరువులు, ఎత్తులు తీసి ఆరోగ్య పరీక్షలు చేశారు.తల్లులకు పోషకాహారం ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు.అనంతరం లబ్ధిదారులకు బియ్యం, పప్పు,నూనె,గుడ్లు,పాలు, బాలామృతం, బాలామృతం ప్లస్, మురుకులు ఇంటి వద్ద అందజేశారు.కార్యక్రమం అనంతరం పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సంగెం కీర్తన రమేష్,పంచాయతీ కార్యదర్శి దివ్య జ్యోతి,ఐసిడిఎస్ సూపర్వైజర్ అనూహ్య, అంగన్వాడీ టీచర్ పి. రాజవ్వ,గర్భిణులు, బాలింతలు,తల్లులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటిన తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాల



సంగారెడ్డి మన సమగ్ర ప్రజావాణి , జూన్ 5: ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం సంగారెడ్డిలోని తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థు లు ఉత్సాహంగా పాల్గొని మొక్కలు నాటారు ఈ సందర్భంగా పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఈఈ విజయలక్ష్మి మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ అనేది ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ప్రకృతి సమతుల్యతను కాపాడేందుకు మొక్కలు నాటడంతో పాటు వాటిని సంరక్షించడం కూడా ఎంతో ముఖ్యమని అన్నారు. కాలుష్య నియంత్రణకు, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించేందుకు ప్రతి వ్యక్తి తన వంతు బాధ్యతగా పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేయాలని సూచించారు కళాశాల ప్రిన్సిపల్ జగదీశ్వర్ మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ పై విద్యార్థుల్లో అవగాహన పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయని తెలిపారు. విద్యార్థులు మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యతను కూడా తీసుకోవాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొని

## ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్కల నాటకం



సంగారెడ్డి మన సమగ్ర ప్రజావాణి జూన్ 5: ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని సంగారెడ్డి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో శుక్రవారం మొక్కల నాటకం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ చైర్మన్‌ళి కూన వనిత సంతోష్‌రి పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. రోజురోజుకు వృక్ష సంపద తగ్గిపోవడం ఆందోళనకర విషయమని పేర్కొన్నారు. పెరుగుతున్న కాలుష్యాన్ని నియంత్రించడానికి, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించడానికి ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. ప్రతి ఇంటి ముందు కనీసం మూడు మొక్కలు నాటుకుని వాటిని పెంచాలని ప్రజలకు సూచించారు పర్యావరణ సమతుల్యతను కాపాడడంలో చెట్లు కీలక పాత్ర పోషిస్తాయని, మొక్కలు నాటడం మాత్రమే కాకుండా వాటి సంరక్షణపై కూడా ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆమె తెలిపారు. పాఠశాల విద్యార్థులు పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించుకుని సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి (ఎంఈఓ) విద్యాసాగర్, ఉపాధ్యాయులు, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు. పర్యావరణ పరిరక్షణకు అంకితభావంతో కృషి చేస్తామని విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు

## ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా మొక్కలు నాటిన సర్పంచ్



గరిడేపల్లి ప్రజావాణి జూన్ 5 గరిడేపల్లి మండలం రాయిని గూడెం గ్రామపంచాయతీ పరిధిలో ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా మొక్కలు నాటుదాం పర్యావరణాన్ని కాపాడుదాం అని సర్పంచ్ గుండు రామంజి గౌడ్ పిలుపునిచ్చారు రేపు తరాల భవిష్యత్తును రక్షిద్దాం ఏసీ పెట్టుకుంటే నీ గది మాత్రమే చల్లగా ఉంటుంది అదే నీ ఇంటి ముందు ఒక మొక్క నాటితే నీ ఇల్లు మొత్తం చల్లగా ఉంటుంది రాయినిగూడెం గ్రామపంచాయతీ లో మొక్కలు నాటే కార్యక్రమం జరిగినది ఇట్టి కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సునీత వార్డు మెంబర్స్ గుండు లక్ష్మీ గురవయ్య అమరారపు తిమోతి రాజు రాచమల్ల శ్రీకాంత్ గుండు నరసింహ కంపాటి రాజు గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## జాతీయ రహదారి విస్తరణ పనులపై కలెక్టర్ ఆగ్రహం



సంగారెడ్డి మన సమగ్ర ప్రజావాణి జూన్ 5: సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ శుక్రవారం రుద్రారం నుంచి పటాన్‌చెరు వరకు జరుగుతున్న జాతీయ రహదారి విస్తరణ పనులను ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా పనుల పురోగతి, నాణ్యత, భూసేకరణ తదితర అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు హైవే విస్తరణ పనులు నిర్దేశిత గడువులో పూర్తి కాకపోవడం, పనుల్లో జాప్యం చోటుచేసుకోవడంపై కలెక్టర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. నాణ్యత ప్రమాణాలను పాటించకుండా పనులు నిర్వహిస్తే సహించబోమని సంబంధిత అధికారులను హెచ్చరించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు పరిశీలన సందర్భంగా జాతీయ రహదారి పక్కన కబ్జాలు జరుగుతున్నాయనే అంశంపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయంపై ఇరిగేషన్ శాఖ అధికారులను ప్రశ్నిస్తూ, ప్రభుత్వ భూముల పరిరక్షణకు తగిన చర్యలు ఎందుకు తీసుకోలేదని నిలదీశారు. కబ్జాలను వెంటనే గుర్తించి తొలగించేలా చర్యలు చేపట్టాలని సూచించారు హైవే విస్తరణ పూర్తయితే రవాణా సౌకర్యాలు మెరుగుపడి, ట్రాఫిక్ సమస్యలు తగ్గడంతో పాటు ప్రాంత అభివృద్ధికి దోహదపడుతుందని అధికారులు తెలిపారు. ఈ పరిశీలనలో వివిధ శాఖల జిల్లా అధికారులు, జాతీయ రహదారి సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు

## ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటిన సర్పంచ్ కందుల మంగమ్మ



గరిడేపల్లి ప్రజావాణి జూన్ 5: గరిడేపల్లి మండలం కొండాయిగూడెం గ్రామపంచాయతీ పరిధిలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటుదాం వాతావరణ అన్ని రక్షిద్దాం అని శ్రీమతి కందుల మంగమ్మ కోటిరెడ్డి సర్పంచ్ పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామపంచాయతీ ఆవరణలో మొక్కలు నాటడం జరిగినది ఇట్టి కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నరేష్ ,శోభన్ బాబు కుందూరు వీరారెడ్డి కేతిరెడ్డి నాగిరెడ్డి కనకమ్మ మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# జాతీయ రహదారి పక్కన చెత్త వేస్తే రూ.5 వేల జరిమానా



సంగారెడ్డి మన సమగ్ర ప్రజావాణి జూన్ 5:సంగారెడ్డి పట్టణ పరిధిలోని జాతీయ రహదారి పక్కన రోడ్డుపై చెత్త వేయడాన్ని అరికట్టేందుకు మున్సిపల్ అధికారులు కఠిన చర్యలు చేపట్టారు. శుక్రవారం ఉదయం మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి నేతృత్వంలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం నిర్వహించి రహదారి పక్కన పేరుకుపోయిన చెత్తను తొలగించారు ఈ సందర్భంగా రోడ్డుపై చెత్త వేస్తున్న వారిని గుర్తించేందుకు కీలక ప్రాంతాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. కెమెరాల ద్వారా నిబంధనలు ఉల్లంఘించి చెత్త వేస్తున్న వ్యక్తులను గుర్తించి వారిపై చర్యలు తీసుకున్నారు. చెత్తను బహిరంగ ప్రదేశాల్లో పారవేసిన వారికి రూ.5 వేల జరిమానా విధించినట్లు అధికారులు తెలిపారు. మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, పట్టణ పరిశుభ్రత ప్రతి పౌరుడి బాధ్యత అని అన్నారు. రోడ్ల పక్కన, ఖాళీ స్థలాల్లో లేదా జాతీయ రహదారి వెంట చెత్త వేయడం వల్ల పర్యావరణ కాలుష్యంతో పాటు ప్రజారోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని పేర్కొన్నారు. ప్రజలు ఇంటి చెత్తను మున్సిపల్ సిబ్బందికి మాత్రమే అందించాలని, బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయరాదని సూచించారు సీసీ కెమెరాల నిఘా నిరంతరం కొనసాగుతుందని, చెత్త వేస్తూ పట్టుబడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు భారీ జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు. పరిశుభ్రమైన సంగారెడ్డి నిర్మాణానికి ప్రజలంతా సహకరించాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు

# సంగారెడ్డి--పటాన్‌చెరు జాతీయ రహదారి విస్తరణ పనుల పరిశీలన




సంగారెడ్డి మన సమగ్ర ప్రజావాణి జూన్ 5:సంగారెడ్డి నుంచి పటాన్‌చెరు వరకు కొనసాగుతున్న జాతీయ రహదారి విస్తరణ పనులను జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, ఎస్పీ పరితోష్ పంకజ్ శుక్రవారం జిల్లా అధికారులతో కలిసి బస్సులో ప్రయాణిస్తూ పరిశీలించారు. రహదారి విస్తరణ పనులు జరుగుతున్న ప్రాంతాలను ప్రత్యక్షంగా సందర్శిస్తూ పనుల పురోగతిని బస్సు నుంచే గమనించారు ఈ సందర్భంగా రహదారి నిర్మాణం, సర్వీస్ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, ట్రాఫిక్ నిర్వహణ తదితర అంశాలపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. పనులు చేపడుతున్న సంస్థ ప్రతినిధులతో మాట్లాడి, నిర్దేశిత గడువులోగా పనులను పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు జాతీయ రహదారి విస్తరణ పనుల వల్ల ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని, ప్రయాణ సమయం తగ్గడంతో పాటు ప్రమాదాలు కూడా తగ్గే అవకాశం ఉందని అధికారులు పేర్కొన్నారు. పనుల నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడకుండా, అన్ని ప్రమాణాలను పాటిస్తూ వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆదేశించారు.పరిశీలనలో జిల్లా స్థాయి అధికారులు, జాతీయ రహదారి శాఖ ప్రతినిధులు, సంబంధిత విభాగాల అధికారులు పాల్గొన్నారు. రహదారి విస్తరణ పనులను నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.

# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

- ఉప్పరపల్లిలో మొక్కలు నాటిన బీజేపీ నాయకులు, అధికారులు





చెన్నారావుపేట జూన్ 05 ప్రజావాణి :పర్యావరణాన్ని కాపాడుకుంటూ, భావితరాలకు స్వచ్ఛమైన గాలి, పచ్చని నేలను అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని బీజేపీ నాయకులు పిలుపునిచ్చారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రములోని ఉప్పరపల్లి గ్రామంలోని పల్లె దవాఖానా, అంగన్‌వాడీ కేంద్రాల ప్రాంగణాల్లో బీజేపీ ఆధ్వర్యంలో గురువారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చిన ఏక్ పెడ్ మా కే నామ్ కార్యక్రమాన్ని స్ఫూర్తిగా తీసుకుని ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటాలని కోరారు. నాటిన ప్రతి మొక్కను ప్రేమతో సంరక్షించి, పెద్ద వృక్షాలుగా మార్చాలని, పచ్చని తెలంగాణ, పచ్చని భారత్ నిర్మాణంలో భాగస్వాములు కావాలని కోరారు.?ఈ కార్యక్రమంలో నెక్కొండ రైల్వే బోర్డు మెంబర్ సంగం శంకర్, పార్టీ మండల ఉపాధ్యక్షులు ఈదునూరి విజయ్ కుమార్ రెడ్డి, అంగన్‌వాడీ టీచర్ విజయలక్ష్మి, ఫీల్డ్ అసిస్టెంట్ రమేష్, ఆశా వర్కర్లు, గ్రామ ప్రముఖులు నవీన, రాజు, మేఘన, మెరుగు కుమార్ స్వామి, గుల్లపల్లి వెంకన్న, మడ్డి మల్లేశం, నవీన్, పవన్, నీలమ్మ, రజిత, పూలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మత్స్య పారిశ్రామిక సహకార సంఘం చైర్మన్ ప్రమాణ స్వీకారం

- మత్స్య సహకార సంఘం చైర్మన్ బాణోతు సైదులు నాయక్



గరిడేపల్లి ప్రజావాణి జూన్ 5:గరిడేపల్లి మండల పరిధిలోని తాళ్ళమల్కాపురం గ్రామంలో గురువారం జరిగిన మత్స్య సహకార సంఘం ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపొందారు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అయిన బాణోతు సైదులు నాయక్ ను ఏకగ్రీవంగా మత్స్య శాఖ సహకార సంఘం చైర్మన్ గా ఎన్నుకోవడం జరిగింది ఎన్నికల అధికారి యమ్. అమరెందర్ ఆధ్వర్యంలో శుక్రవారం నాడు ప్రమాణ స్వీకారం చేశారు ఈ ప్రమాణ స్వీకారానికి ముఖ్య అతిధులుగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు త్రిపురం. అంజన్ రెడ్డి,మాజీ జడ్పిటీసీ పెండెం.శ్రీనివాస్ హాజరు అయ్యారు ప్రమాణ స్వీకారం అనంతరం నూతనంగా ఎన్నికైన చైర్మన్ బాణోతు. సైదులు నాయక్ మాట్లాడుతూ తన గెలుపులు కృషి చేసిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు కృతజ్ఞత తెలియజేస్తూ తన యొక్క పదవి బాధ్యతలను నిబద్ధతతో గ్రామాభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు ఈ సమావేశం లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు త్రిపురం.అంజన్ రెడ్డి,మాజీ జడ్పిటీసీ పెండెం.శ్రీనివాస్, తాళ్ళమల్కాపురం గ్రామ సర్పంచ్ కర్రి మహేష్,మాజీ సర్పంచ్ బాణోతు.ఉషావెంకటేశ్వర్లు వి.టి నాయక్,ఎంపిటిసి బాణోతు. రాములు నాయక్,రాతికింది. అంజయ్య,గ్రామ శాఖ అధ్యక్షుడు వట్టికూటి. వెంకటనర్సయ్య,బాణోతు. సైదులు నాయక్,మాజీ ఎంపిటిసి బాణోతు. రాములు నాయక్,కాంగ్రెస్ పార్టీ నాయకులు,భంగ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా తల్లి గౌరవం జ్ఞాపకార్థం మొక్కలు నాటే కార్యక్రమం

- బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి
- మండల అధ్యక్షులు బైరెడ్డి రమణారెడ్డి,జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు ఓబిసి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్ బిజెపి శ్రేణులు







జమ్మికుంట జూన్ 5 (ప్రజావాణి):ప్రధాని మోదీ 12 సంవత్సరాల సుపరిపాలన పి ఎం మోదీ పిలుపునిచ్చిన పర్యావరణ ఉద్యమం ఏక్ పెడ్ మా కే నామ్ ప్రోగ్రాంలో భాగంగా శుక్రవారం రోజున ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయ పరిసరాల లో కరీంనగర్ బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి మొక్కను నాటారుఈ సందర్భంగా గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ పర్యావరణాన్ని రక్షించుకుంటేనే భావితరాలకు భవిష్యత్తు ఉంటుందన్నారుఆ దిశలోనే పర్యావరణ పరిరక్షణ కోసం ప్రధాని మోదీ ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా అమ్మ పేరుతో ఒక మొక్కను నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని తెలిపారుప్రతి ఒక్కరూ తమ తల్లి గౌరవార్థం ఆమె జ్ఞాపకంగా ఒక మొక్కను నాటి రక్షించుకుంటే అటు అమ్మకు గౌరవాన్ని ఇటు పర్యావరణాన్ని రక్షించిన వారు అవుతారన్నారుప్రధానంగా గ్లోబల్ వార్మింగ్ వాతావరణ మార్పులను అరికట్టడానికి దేశవ్యాప్తంగా కోట్ల సంఖ్యలో మొక్కలను నాటి వాటిని సంరక్షించడం లక్ష్యం గా ప్రతి ఏటా పెద్ద ఎత్తున కార్యక్రమం జరుగుతుందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు ముఖ్యంగా కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా బిజెపి శ్రేణులు ప్రతి బూత్ లో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారని తెలిపారు హుజురాబాద్ నియోజకవర్గ వ్యాప్తంగా బిజెపి శ్రేణులు పర్యావరణాన్ని రక్షించడానికి కృషి చేయాలని ఆ దిశలో భారీ ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు అలాగే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం 12 సంవత్సరాల పాలనను పూర్తి చేసుకున్న గొప్ప సందర్భంలో ఉన్నామన్నారు 2014 మే 26న మొదటిసారి ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేసిన మోడీ, ఆ తర్వాత 2019, 2024 ఎన్నికల్లో వరుస విజయాలు సాధించి మూడో విడతగా దేశాన్ని ముందుకు నడిపిస్తున్నారన్నారు ఈ సుదీర్ఘ పాలనా మైలురాయిని పురస్కరించుకుని భారతీయ జనతా పార్టీ దేశవ్యాప్తంగా భారీ ప్రచార కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందన్నారు. జూన్ 5 నుంచి 21 వరకు 17 రోజుల పాటు వివిధ కార్యక్రమాలు జరగనున్నాయని తెలిపారుఈ కార్యక్రమంలో ఇల్లందకుంట మండల అధ్యక్షులు బైరెడ్డి రమణారెడ్డి,జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు ఓబిసి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్ కనుమల గణపతి,శీలం శ్రీనివాస్ ఇంగ్లీ ప్రభాకర్ గుత్తికొండ రాంబాబుఉప్పుల రమేష్ చింతల ఐలయ్య,సామ కర్ణాకర్ రెడ్డి,ఎండి షఫీ కైలాసకోటి గణేష్ రాచపల్లి ప్రశాంత్, టంగుటూరి రాజ్ కుమార్,మురహరి గోపాల్ మట్ట పవన్ రెడ్డి జిల్లెల్ల శ్రీపాల్ రెడ్డి,గర్రెపల్లి నిరూపమా రాణి, కోడం భరత్,కోడం నవీన్,కండె స్వామిదాస్,చుక్కల గంగాభవాని కేశవ స్వరూప, ఆడవాళ్ళ శ్రీధర్ ఆవుల తిరుపతి అనేక మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలోఅంతర్గత విభేదాలు పరస్పర విమర్శలు మానుకోకపోతే ప్రజల నుండి నమ్మకం కోల్పోతున్న కాంగ్రెస్

- హుజురాబాద్ లొ కాంగ్రెస్ పార్టీ మీద నమ్మకం కోల్పోయిన ప్రజలు
- కాంగ్రెస్ పార్టీలోనే విమర్శలు చేసుకుంటున్నారు
- హుజూరాబాద్ నియోజక వర్గాన్నికాంగ్రెస్ నాయకులు కార్యకర్తలకు నా చివరి హెచ్చరిక
- 50 ఏళ్ల రాజకీయ పరిణామాలకు సాక్షిగా హుజూరాబాద్ నియోజకవర్గం ఆవేదన






జమ్మికుంట మే 5 ( ప్రజావాణి)నేనే హుజూరాబాద్ నియోజక వర్గాన్నిగత 50 ఏళ్లుగా మీ రాజకీయ ప్రయాణాన్ని చూస్తూనే ఉన్నాను కానీ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేసిన సందర్భాలు చాలా అరుదుగా కనిపించాయిఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటూసోషల్ మీడియాలో పరస్పరం విమర్శించుకుంటూ పార్టీ ప్రతిష్ఠను దెబ్బతీస్తున్నారుఅంటూ హుజూరాబాద్ నియోజకవర్గం పేరిట ఒక హెచ్చరికాత్మక సందేశం వెలువడింది. రాజాగా మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవంపల్లి సత్యనారాయణపై జరుగుతున్న విమర్శలు వాటికి ప్రతిస్పందనగా కాంగ్రెస్ నాయకుల మధ్య కొనసాగుతున్న వాగ్వాదాల నేపథ్యంలో ఈ హెచ్చరిక ప్రాధాన్యత సంతరించుకుంది సొంత పార్టీపై మీరే బురద చల్లుకుంటే ప్రజలు మిమ్మల్ని ఎలా విశ్వసిస్తారురాజకీయ కండువాలు మార్చుకున్నంత మాత్రాన ప్రజల ఆదరణ లభించదుప్రజల నమ్మకం సంపాదించాలంటే సేవా భావం క్రమశిక్షణ ఐక్యత అవసరం అని సందేశంలోపేర్కొన్నారుహుజూరాబాద్‌లో ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీకి మంచి అవకాశాలు ఉన్నప్పటికీ అంతర్గత విభేదాలు పార్టీ ఎదుగుదలకు అడ్డంకిగా మారుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవైపు గ్రూపు రాజకీయాలుమరోవైపు సోషల్ మీడియా యుద్ధాలు కొనసాగితే ప్రజలు పార్టీని ఎలా నమ్ముతారు అసలైన కాంగ్రెస్ కార్యకర్తలు కనిపించడం లేదుఅందరూ పదవులు ప్రాధాన్యతల కోసం పోటీ పడుతున్నారని వ్యాఖ్యానించారుప్రజా సమస్యలపై పోరాడాల్సిన నాయకులు పరస్పరం విమర్శించుకోవడం వల్ల పార్టీ బలహీనపడుతోందని పేర్కొంటూ ఇప్పటికైనా నాయకులు కార్యకర్తలు తమ వైఖరిని మార్చుకోవాలని సూచించారుమీ వద్ద వేల కోట్ల ఆస్తులు ఉన్నా ప్రజల మద్దతు లేకపోతే అవి పనికిరాని చెత్త కాగితాలే పెద్ద పెద్ద ప్రసంగాలు, భారీ కార్యక్రమాలు నిర్వహించినా ప్రజల హృదయాల్లో స్థానం సంపాదించలేకపోతే వాటికి విలువ ఉండదు చెవిటివాని ముందు శంఖం ఊదినట్టే అవుతుందని ఘాటుగా హెచ్చరించారు చివరగా హుజూరాబాద్‌లో కాంగ్రెస్ పార్టీకి స్థిరమైన గుర్తింపు రావాలంటే నాయకులు కార్యకర్తలు వ్యక్తిగత విభేదాలు పక్కనపెట్టి ప్రజల కోసం పనిచేయాలి. ఇప్పటికైనా మించిపోయింది ఏమీ లేదు మార్పు తెచ్చుకుంటేనే భవిష్యత్తు ఉంటుంది. లేదంటే ప్రజలే తగిన తీర్పు ఇస్తారుఅంటూ నేనే మీ హుజూరాబాద్ నియోజకవర్గాన్ని అనే శీర్షికతో హెచ్చరికను ముగించారు.

# ప్రతి ఒక్కరికి సీపీఆర్,ఏఈడీపై అవగాహన అవసరం

- డాక్టర్ సీహెచ్ పరశురాం



రాయికల్: జూన్ 05 (ప్రజావాణి) అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలను కాపాడడంలో సీపీఆర్ (కార్డియో పల్మనరీ రిసస్సిటేషన్),ఏఈడీ (ఆటోమేటెడ్ ఎక్స్‌టర్నల్ డిఫిబ్రిలేటర్) కీలక పాత్ర పోషిస్తాయని ప్రతిమ ప్రోగ్రాం మేనేజర్ స్కిల్స్ సిమ్యులేషన్ సిహెచ్. పరశురాం అన్నారు.ప్రతిమ ఫౌండేషన్,జిఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ సంయుక్తంగా నిరుద్యోగ యువతకు అందిస్తున్న హోం ఎయిడ్ హెల్త్, టైలరింగ్,ఎలక్ట్రికల్ హౌస్ వైరింగ్ కోర్సుల్లో శిక్షణ పొందుతున్న యువతీ యువకులకు శుక్రవారం సీపీఆర్,ఏఈడీ వినియోగంపై అవగాహన కల్పిస్తూ నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.గుండె అకస్మాత్తుగా పనిచేయడం ఆగిపోయిన సమయంలో అంబులెన్స్ వచ్చే వరకు సీపీఆర్ అందించడం ద్వారా బాధితుడి ప్రాణాలను కాపాడే అవకాశాలు పెరుగుతాయని తెలిపారు.అలాగే ఏఈడీ పరికరం గుండె స్పందనను విశ్లేషించి అవసరమైతే విద్యుత్ షాక్ అందించడం ద్వారా సాధారణ గుండె స్పందనను పునరుద్ధరించడంలో సహాయపడుతుందని వివరించారు. ఏఈడీ పరికరాలు సాధారణ ప్రజలు కూడా వినియోగించగలిగేలా రూపొందించబడ్డాయని, అత్యవసర సమయాల్లో ఇవి ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. సీపీఆర్‌తో పాటు ఏఈడీని సమయానికి వినియోగిస్తే బాధితుడి ప్రాణాలు నిలబెట్టే అవకాశాలు రెట్టింపు లేదా అంతకంటే ఎక్కువగా పెరుగుతాయని చెప్పారు.పాఠశాలలు, కళాశాలలు, కార్యాలయాలు,ప్రజా ప్రదేశాల్లో ఏఈడీ పరికరాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రతి ఒక్కరూ సీపీఆర్, ఏఈడీ వినియోగంపై శిక్షణ పొందాలని, ప్రాణాలను కాపాడే ఈ నైపుణ్యాలను నేర్చుకోవడం సామాజిక బాధ్యతగా భావించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిఎంఆర్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎం.మహేష్, ప్రతిమ ఫౌండేషన్ ప్రోగ్రాం మేనేజర్ గీతారెడ్డి, ఆర్గనైజర్ రఘుపతి,శ్యామల, సిబ్బంది ప్రమోద్,నాగేందర్,చిరంజీవి, కృష్ణవేణి, వనిత పాల్గొన్నారు.

# ప్రజల హక్కుల కోసం క్రమశిక్షణతో పని చేయాలి

- ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు






నల్లబెల్లి, జూన్ 5 ప్రజావాణి :అధికారం ఉన్నా లేకున్నా నిరంతరం పేద ప్రజల పక్షాన నిలిచి పోరాడేది కమ్యూనిస్టులేనని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల కేంద్రంలో జరిగిన సిపిఐ రాజకీయ శిక్షణ తరగతుల ముగింపు సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.ప్రపంచంలో పేదలు, కార్మికులకు ఎర్రజెండా పార్టీలే దిక్కని.పెట్టుబడిదారీ పార్టీలు అధికారం పోతే అంతరించి పోతాయని విమర్శించారు. కాంగ్రెస్, బీజేపీలు ప్రజల పన్నులతో ధనవంతులను పెంచిపోషిస్తున్నాయని ధ్వజమెత్తారు. దేశ స్వాతంత్ర్య పోరాటంలో, నిజాం విముక్తి పోరాటంలో సిపిఐ వీరోచిత పాత్ర పోషించిందని గుర్తుచేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో నల్లబెల్లి మండలంలో సిపిఐ తరపున సామాన్య వర్గాల ప్రజలు పోటీకి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ఉద్యమకారుల సమస్యలపై అసెంబ్లీలో గళం విప్పినందుకు గాను కూనంనేనిని స్థానిక ఉద్యమకారులు ఘనంగా సన్మానించారు.అనంతరం గ్రామ పంచాయతీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, కనీస వేతనాలు అమలు చేయాలని కోరుతూ కార్మికులు ఆయనకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. బాషుమియా, జిల్లా కౌన్సిల్ సభ్యులు చింతకింది కుమారస్వామి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భాగం హేమంతరావు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం జన్మదిన వేడుకలు

- జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మోలుగూరి సదయ్య ఆధ్వర్యంలో ఘనంగా కేక్ కట్ చేసి సంబరాలు చేస్తున్న కాంగ్రెస్ నాయకులు





**జమ్మికుంట జూన్ 5 (ప్రజావాణి)** జమ్మికుంట పట్టణంలో కరీంనగర్ మజిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు చొప్పదండి శాసనసభ్యులు డాక్టర్. మేడిపల్లి సత్యం పుట్టినరోజు సందర్భంగా జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మోలుగూరి సదయ్య ఆధ్వర్యంలో జమ్మికుంట పాత మజీద్ సర్కిల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు జమ్మికుంట కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ కౌన్సిలర్స్ లతో కలిసి కేక్ కట్ చేసి పుట్టినరోజు సంబరాలు ఘనంగా నిర్వహించచడం జరిగిందిఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మాట్లాడుతూ డాక్టర్ మేడిపల్లి సత్యం విద్యార్థి నాయకునిగా ఉస్మానియా యూనివర్సిటీలో ఎన్నో పోరాటాలు చేసి కాంగ్రెస్ పార్టీ ద్వారా పోటీ చేసి చెప్పదండి ఎమ్మెల్యేగా ఎన్నికై జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా వ్యవహరిస్తున్నారు వీరి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ఇంకా బలపడాలని వారికి దేవుడు ఆయురారోగ్యాలు ఇవ్వాలని ఇంకా వారు ఉన్నంత పదవులు చేపట్టాలని ఈ సందర్భంగా జమ్మికుంట కాంగ్రెస్ పార్టీ పక్షాన పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగిందిఈ కార్యక్రమం లో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మొలుగూరి సదయ్య జమ్మికుంట కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు చందా రాజు దిడ్డి రాము యట్ల సునీత అశోక్ ఎగీత సుజాత అశోక్ మాచర్ల రాజు ఒగ్గు రమేష్ కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి పొనగంటి రవి జమ్మికుంట మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ గుండెపు సారంగపాణి యూత్ కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ జిల్లా కార్యదర్శి సజ్జు యూత్ కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి పర్లపల్లి నాగరాజు ఫిషర్ మెన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పింగి రాకేష్ యూత్ కాంగ్రెస్ హుజురాబాద్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు మొహమ్మద్ డౌలత్, యూత్ కాంగ్రెస్ హుజురాబాద్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి రోమల రాజకుమార్ జమ్మికుంట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బూడిగే శ్రీకాంత్ సేవాదళ్ జమ్మికుంట మండల అధ్యక్షులు బండి పవన్ సీనియర్ నాయకులు యాగ్గాని శ్రీనివాస్ కోలుగురి శ్రీనివాస్ చెంచాల శ్రీనివాస్ బొమ్మకంటి సందీప్ సుధా ఆర్ట్ రవి తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 8న పెద్దపల్లికి మాజీ మంత్రి హరీష్ రావు

- నియోజకవర్గ స్థాయి సమావేశానికి భారీగా తరలిరావాలని
- దాసరి మనోహర్ రెడ్డి పిలుపు



**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, జూన్ 5** పెద్దపల్లి నియోజకవర్గ పరిధిలో బీఆర్ఎస్ పార్టీని మరింత బలోపేతం చేయడం, భవిష్యత్ కార్యాచరణను రూపొందించడం, ప్రజా సమస్యలపై పోరాట వ్యూహాలను ఖరారు చేయడం లక్ష్యంగా ఈ నెల 8న నియోజకవర్గ స్థాయి ముఖ్య నాయకుల విస్తృత సమావేశాన్ని నిర్వహించనున్నట్లు బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి తెలిపారు. పెద్దపల్లి పట్టణంలోని రంగంపల్లి మెయిన్ రోడ్డులో గల తిరుమల గార్డెన్‌లో మధ్యాహ్నం 2 గంటలకు ఈ సమావేశం ప్రారంభం కానుంది. అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు హాజరై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేయనున్నారు. ఈ సందర్భంగా దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ, క్షేత్రస్థాయిలో పార్టీని మరింత పటిష్టం చేయడంతో పాటు ప్రజా సమస్యలపై సమర్థవంతంగా పోరాడేందుకు ఈ సమావేశం దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి బూత్ స్థాయి ఏజెంట్లు, ప్రస్తుత మరియు మాజీ ప్రజాప్రతినిధులు, అన్ని మండలాలు మరియు పట్టణాల కార్యవర్గ సభ్యులు, ముఖ్య నాయకులు, క్రియాశీల కార్యకర్తలు, పార్టీ అభిమానులు తప్పనిసరిగా హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. భారీ సంఖ్యలో పాల్గొని పార్టీ బలోపేతానికి తమ వంతు సహకారం అందించాలని కోరారు.

# దహన సంస్కారాలు నిర్వహించుకునే వారికి సౌకర్యార్థం గదుల నిర్మాణానికి భూమి పూజ చేసిన

- మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్
- రుద్రభూమి హిందూ స్మశాన వాటిక





**జమ్మికుంట జూన్ 5 (ప్రజావాణి)** జమ్మికుంట పట్టణ పరిధిలోని ఆబాది జమ్మికుంట రోడ్లో ఉన్నటువంటి హిందూ స్మశాన వాటికలో దహన సంస్కారాలు నిర్వహించుకునే వారికి సౌకర్యార్థం గదులు నిర్మాణం కోసం భూమి పూజ చేసిన మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ మాట్లాడుతూ గతంలో వైశ్యుల స్మశాన వాటికగా ఉన్నటువంటి ఈ రుద్రభూమి జమ్మికుంట పట్టణ పెరుగుతున్న జనాభాకు అనుకూలంగా ఉన్నటువంటి ఈ స్మశాన వాటికను వైశ్యులందరు కలిసి పట్టణ ప్రజల సౌకర్యార్థం అందరికీ ఉపయోగపడేలా చేసినందుకు వారికి కృతజ్ఞతలు తెలుపుతూ మన హిందూ కుటుంబాలలో పుట్టినరోజుకు మృతి చెందిన రోజుకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తాము కనుక జమ్మికుంట పట్టణంలో నివసిస్తున్న వారిలో ఎక్కడో దూర ప్రాంతాల నుండి జమ్మికుంట పట్టణానికి బ్రతుకుతెరువుకై వలస వచ్చిన వారిలో కిరాయి ఉంటున్నటువంటి నివాసాలలో వారి కుటుంబ సభ్యులు ఎవరైనా మరణించినట్లయితే దహన సంస్కారాల కోసం వారి ఇంటి వద్ద ఉండనివ్వకపోగా వారు స్మశాన వాటికలో వారి యొక్క కార్యక్రమాలు నిర్వహించుకుంటున్నారు కనుక అందరికీ ఉపయోగపడేలా వారి యొక్క కార్యక్రమాలన్నీ నిర్వహించుకునేందుకు వీలు ఉండే విధంగా ఈ యొక్క రుద్రభూమిలో నాలుగు గదుల నిర్మాణం కోసం వైశ్య పెద్దలు అందరు కలిసి ముందుకు వచ్చినందుకు వారికి ధన్యవాదములు తెలుపుతూ అదేవిధంగా మన జమ్మికుంట పట్టణం నుండి ఎందరో ఉన్నత విద్యను అభ్యసించి ఇతర దేశాలలో వెళ్లి జీవనం కొనసాగిస్తున్నటువంటి వారు కూడా ముందుకు వచ్చి ఇట్టి కార్యక్రమంకు తమ వంతు సహాయ సహకారాలు అందించాలని అదేవిధంగా ఇంకా ఎవరైనా దాతలు ముందుకు వచ్చి వారి యొక్క సహాయ సహకారాలు ఈ గదుల నిర్మాణానికి అందించాలని తెలుపుతూ మా మున్సిపల్ పక్షాన నేను కూడా ఒక లక్ష రూపాయలు అందిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి కౌన్సిలర్లు వైశ్య పురప్రముకులు,వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారు.

# బ్రాహ్మణ తర్నాలోమొక్కలు నాటుదాం కార్యక్రము జరిగింది..




**పలాస , ప్రజావాణి ప్రతినిధి.** ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా పలాస మండలం బ్రాహ్మంతర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, యూపీ స్కూల్ మరియు గ్రామ సచివాలయం పరిధిలో గ్రీన్ ఆర్మీ వారి ఆధ్వర్యంలో చెర్రీ ,బాదం కదంబ ,సపోటా, నేరేడు మరియు నిడనిచ్చే మొక్కలను నాటడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ చైర్మన్ పీరుకట్ల విఠల్ మాట్లాడుతూ పర్యావరణ దినోత్సవం ముఖ్య ఉద్దేశం పర్యావరణ సమస్యలు, సవాళ్లు ప్రజల్లో అవగాహన కల్పించడం. అభివృద్ధి పేరుతో పరిశ్రమలు, వాహనాల , ఎసి వాడకం పెరిగి గ్లోబల్ వార్మింగ్ వలన ఓజోన్ పొర దెబ్బతిని పర్యావరణం పాడవుతుంది. భూగోళంపై సమస్త ప్రాణకోటి మనుగడకు ఆరోగ్యవంతమైన పర్యావరణం అవసరం ప్రజలందరూ పర్యావరణ పరిరక్షణకై బాధ్యత తీసుకోవాలని తెలియజేశారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి పర్యావరణాన్ని కాపాడే దిశగా అందరూ అడుగులు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం మండల ప్రధాన కార్యదర్శి దువ్వాడ సంతోష్ నాయుడు, ఏపీ ఎన్జీవోస్ మరియు గ్రీన్ ఆర్మీ అధ్యక్షుడు బోనెల గోపాల్ ,జిల్లాఎస్సీ ఎస్టీ మానిటరింగ్ అండ్ విజిలెన్స్ సభ్యులు వి.యాదగిరి, పిఎస్ డైరెక్టర్ రఘుపాత్రుని సుదర్శన్ రావు, పలాస యూనిట్ కో కన్వీనర్ ఆళ్ల.కృష్ణారావు హై స్కూల్ హెచ్ఎం తారకేశ్వర పండ, ఎస్వీ రమణ ,ఎస్ఎంసి చైర్మన్ తామాడ మోహన్రావు,గ్రామ పంచాయతీ సెక్రెటరీ యాదవ రాజు, ఇరిగేషన్ అధికారి పొట్నూరి. శ్రీనివాసరావు , జాతీయ ఉత్తమ ఉపాధ్యాయుడు ఆస్పన మధుబాబు,ఉపాధ్యాయులు దాసరి శ్రీనివాసరావు ముఖ్య నాయకులు ఆళ్ల సోమేశ్వరరావు, శాసనపురి వెంకటరావు, ఆళ్ల.కృష్ణారావు అల్లాడి కృష్ణారావు, బండి రమేష్ , పొట్నూరి. మురళి గ్రీన్ ఆర్మీ సభ్యులునూకల. హేమసుందర్ ,లక్ష్మీనారాయణ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అందోల్--జోగిపేట మున్సిపల్ కార్యాలయంలో కొత్త కమిషనర్‌కు ఘన సన్మానం -- పాత కమిషనర్‌కు వీడ్కోలు




**మన సమగ్ర ప్రజావాణి జూన్ 05 సంగారెడ్డి జిల్లా ప్రతినిధి** అందోల్--జోగిపేట మున్సిపల్ కార్యాలయంలో నూతన కమిషనర్ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సోమిరెడ్డి కృష్ణారెడ్డి వైస్ చైర్మన్ ఆకుల సత్యనారాయణ (చిట్టిబాబు ) కౌన్సిలర్లు, కో ఆప్షన్ మెంబర్స్ మున్సిపల్ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కొత్తగా బాధ్యతలు చేపట్టిన కమిషనర్‌కు పుష్పగుచ్ఛాలు, శాలువాలతో ఘనంగా సన్మానం చేసి స్వాగతం పలికారు. ఆయన నూతన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి, పట్టణ అభివృద్ధికి కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు. అదే కార్యక్రమంలో గత కమిషనర్‌కు వీడ్కోలు సన్మానం నిర్వహించారు. ఆయన సేవలను మున్సిపల్ సిబ్బంది, ప్రజాప్రతినిధులు కొనియాడుతూ సన్మానించారు. విధి నిర్వహణలో ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమం స్నేహపూర్వక వాతావరణంలో, పరస్పర గౌరవంతో సాగింది. మున్సిపల్ అభివృద్ధి పనులు మరింత వేగంగా ముందుకు సాగాలని అందరూ ఆకాంక్షించారు.

# సేవా కార్యక్రమాలతో కవ్వంపెల్లి సతీష్ పుట్టినరోజు




**ప్రజావాణి// గోదావరిఖని** రామగుండం నియోజకవర్గంలో తెలంగాణ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కవ్వంపెల్లి సతీష్ పుట్టినరోజును పురస్కరించుకొని పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. 59వ డివిజన్ అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు కూలర్ అందజేయడంతో పాటు భారత రాజ్యాంగ పుస్తకాలు పంపిణీ చేశారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు పిలుపునిచ్చారు. అలాగే వృద్ధులు, చిన్నారులకు ప్యాకెట్ మనీ పంపిణీ చేయడంతో పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు మాట్లాడుతూ కవ్వంపెల్లి సతీష్ ప్రజా సేవలో ఎల్లప్పుడూ ముందుంటూ సమాజానికి విశేష సేవలు అందిస్తున్నారని కొనియాడారు. కార్యక్రమాల్లో నాయకులు,మిత్రులు, శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# డ్రంకెన్ డ్రైవ్‌పై శాయంపేట పోలీసుల కఠిన చర్య

**ప్రజావాణి శాయంపేట :** పోలీస్‌స్టేషన్ పరిధిలో నిర్వహించిన డ్రంకెన్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన 8 మందిని పోలీసులు కోర్టులో హాజరుపరిచారు. 2వ తరగతి ఇన్‌చార్జ్ మేజిస్ట్రేట్ మరియు అదనపు జుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ నిందితులకు శిక్ష విధించారు. లోకలబోయిన అశోక్ శాయంపేటకు జైలు శిక్షతో పాటు 1200 జరిమానా బొచ్చు రమేష్, చీర్ల నర్సింహారెడ్డి, మీటే మహేష్, జన్ను విజయ్ కుమార్, గుండ్ర సాంబయ్య, కొత్తకొండ భానుతేజ, బోలుగొడ్డు కార్తీక్ అనే మరో ఏడుగురికి మొత్తం ?11,500 జరిమానా మరోసారి మద్యం తాగి వాహనం నడిపితే నేరుగా జైలుకు పంపుతాం అని కోర్టు తీవ్రంగా హెచ్చరించింది.

మద్యం తాగి వాహనం నడపడం వల్ల ప్రమాదాలతో పాటు కుటుంబాలు చెల్లాచెదరవుతాయని, ప్రజలు బాధ్యతగా ఉండాలని ఎస్సై పరమేశ్వర్ తెలిపారు.

# జమ్మికుంటకు బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు రథసారధిఇబ్రామ్ శేఖర్ రాక

- పట్టణంలోని వినాయక గార్డెన్ లో జరుగుతున్న క్యాడర్ క్యాంపు



**జమ్మికుంట జూన్ 5 ( ప్రజావాణి)** హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలో జూన్ 7 ఆదివారం,జరుగనున్న సామాజిక పరివర్తన సదస్సుకు బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర రథసారథి ఇబ్రామ్ శేఖర్ అతిథులుగాబీఎస్పీ రాష్ట్ర కోఆర్డినేటర్ బోయిని చంద్రశేఖర్. ముదిరాజ్. విశిష్ట అతిథులుగా హాజరుకానున్నారుఈ సందర్భంగా హుజురాబాద్ నియోజకవర్గ అధ్యక్షులు మంద సమ్మయ్య మాట్లాడుతూ జమ్మికుంట పట్టణంలోని వినాయక గార్డెన్ లో జరుగుతున్న క్యాడర్ క్యాంపు ఉదయం 9:00 నుండి సాయంత్రం 5:00 గంటల వరకు జరుగును. టీ టిఫిన్ భోజన వసతి కూడా కలదని తెలిపారు. ఈ కార్యక్రమానికిహుజురాబాద్, కమలాపూర్, వీణవంక, ఇల్లంతకుంటజమ్మికుంట. మండలాల నుండి నియోజకవర్గంలోని పార్టీ నాయకులు,కార్యకర్తలు విద్యార్థులు ఉద్యోగ ఉపాధ్యాయులుమేధావులు,యువకులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారుఈ కార్యక్రమంలో కరీంనగర్ పార్లమెంట్ ఇన్చార్జి దొడ్డె సమ్మయ్య, సీనియర్ నాయకులు మారపల్లి మొగిలయ్య, అసెంబ్లీ ఇన్చార్జి వేల్పుల మల్లేష్, నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ అంబాల ప్రభాకర్ (ప్రభు) సీనియర్ నాయకులు ఇదునూరి రమేష్, అసెంబ్లీ ఉపాధ్యక్షులు పెర్క శ్రీనివాస్,అసెంబ్లీ కార్యదర్శి గరిగె చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు

## ధర్మారం గ్రామంలో కొత్తగా నిర్మించిన సీసీ రోడ్డు పక్కన మట్టి వేయించి ప్రమాదాలు నివారించాలనే విజ్ఞప్తి



**ప్రజావాణి జిన్నారం** ఖానాపూర్ నియోజకవర్గం, జన్నారం మండలం, ధర్మారం గ్రామపంచాయతీ పరిధిలో ఇటీవల నిర్మించిన సీసీ (CC) రోడ్డు ప్రస్తుతం ప్రమాదకరంగా మారిందని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు నిర్మాణం పూర్తయినప్పటికీ, రోడ్డుకు ఇరువైపులా మట్టి వేయకపోవడంతో రోడ్డు ఎత్తుగా ఉండి, వాహనదారులు అదుపు తప్పి కింద పడిపోయే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు రాత్రి సమయంలో మరియు వర్షాకాలంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికే పలువురు స్వల్ప ప్రమాదాలకు గురయ్యారని స్థానికులు తెలిపారు. భవిష్యత్తులో పెద్ద ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు సంబంధిత అధికారులు వెంటనే స్పందించి, సీసీ రోడ్డు ఇరువైపులా తగినంత మట్టి వేయించి రోడ్డు స్థాయిని సమతలంగా చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు. అందువల్ల సంబంధిత అధికారులు తక్షణమే చర్యలు చేపట్టి ప్రజల ప్రాణాలను కాపాడాలని వినమ్రంగా విజ్ఞప్తి చేస్తున్నాము.

# త్రాగడానికి మంజీరా నీరు దిగువకు విడుదల

● మంజీరా తీరం వైపు ఉన్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలి





**ప్రజావాణి జూన్ 5.** పుల్కల్ మండలం సంగారెడ్డి జిల్లా ఉమ్మడి మెదక్ జిల్లాలోని అతిపెద్ద ప్రాజెక్టు అయినా సింగూరు ప్రాజెక్టు అట్టి ప్రాజెక్టు ద్వారా శుక్రవారం నాడు ప్రాజెక్టు అధికారులు ప్రజల దాహార్తి కోసం ప్రాజెక్టు గేటు ద్వారా దిగువకు0.3 టిఎంసిల నీటిని దిగువకు వదిలామని ప్రాజెక్టు అధికారులు తెలిపారు కావున మంజీర పరిహాక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వారు సూచించారు ముఖ్యంగా గొల్ల కాపరులు మత్స్యకారులు పశుకాపరులు నది వైపు వెళ్ళవద్దని సూచించారు దీన్ని దృష్టిలో పెట్టుకొని ప్రాజెక్టు దిగువ భాగంలో ఉన్న ప్రతి ఒక్క గ్రామస్తులు అప్రమత్తంగా ఉండాలని ప్రాజెక్టు అధికారులు సూచించారు అత్యవసరమైతే తప్ప మంజీరా నది వైపు వెళ్ళవద్దని వారు హెచ్చరించారు దీంతో వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ఇప్పటికే మంచి నీటి కోసం ఆయా గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్న విషయం తెలుసుకున్న జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శుక్రవారం నాడు ఉదయం 9 గంటల 30 నిమిషాలకు ఇట్టి నీటిని విడుదల చేయడం జరిగిందని ప్రాజెక్టు అధికారులు తెలిపారు కావున ప్రతి ఒక్క గ్రామస్తులు నీటిని వృధా చేయకుండా తమకు కావలసిన నీటిని పట్టుకొని అట్టి నల్లాలను వెంటనే మూసి వేసుకోవాలని వాడు తెలిపారు ప్రాజెక్టు పనులు నడుస్తున్నందున ప్రాజెక్టు నీటి సామర్థ్యం పూర్తిగా అలగంటి పోయింది దీన్ని ప్రతి ఒక్కరు దృష్టిలో పెట్టుకొని నీటిని వృధా చేయవద్దని అధికారులు తెలిపారు

# ప్రీ ప్రైమరీ పాఠశాలలో పనిచేయుటకు దరఖాస్తుల ఆహ్వానం

**గరిడేపల్లి ప్రజావాణి జూన్ 5**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము: సూర్యాపేట జిల్లాలో 91 ప్రాథమిక పాఠశాలల్లో పూర్వ పాదమిక (Pre-Primary) పాఠశాలలను ను మంజూరు చేసింది. అందులో భాగంగా మన గరిడేపల్లి మండలానికి 10 ప్రీ ప్రైమరీ పాఠశాలలు మంజూరు చేయబడినవి. ప్రతి పాఠశాలకు పూర్వ పాదమిక బోధకులు( Pre-Primary Instructor) ప్రతి పాఠశాలకు ఒక ఆయా (ఘాఖఝ) ను నియమించనున్నారు

ఈ క్రింద పేర్కొన్న పాఠశాలలకు మంజూరు చేయబడినవి

(1) MPPS గరిడేపల్లి
(2) MPPS గుండాల మిట్ట
(3) MPPS కల్మల్ చెరువు
(4) MPPS గానుగ బండ
(5) MPUPS సర్వారం
(6) MPUPS తాళ్ల మల్కాపురం
(7) MPPS వెలిదండ
(8) MPPS రాయిని గూడెం
(9) MPPS కిత వారి గూడెం
(10) MPPS పొనుగోడు....

ప్రీ ప్రైమరీ పోస్టుకు కనీస విద్యార్హత ఇంటర్మీడియట్ (10+2) UGC గుర్తింపు పొందిన సంస్థల నుండి Early Child Wood Education Or Primary Training అర్హతలు ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడుతుంది..ఆయా(Aaya) పోస్టుకు కనీస విద్యార్హత ఏడవ తరగతి ఉత్తీర్ణత ఎంపిక లో అభ్యర్థులకు ఈ క్రింది ప్రాధాన్యత క్రమం ఇవ్వబడుతుంది

అదే నివాసం (Same Habitation)అదే గ్రామ పంచాయితీ అదే మండలము అదే జిల్లా

నోటిఫికేషన్ తేదీ నాటికి అభ్యర్థులు 18 నుండి 44 సంవత్సరాల మధ్య వయసు కలిగి ఉండాలి ూజ/ూూ/ దీజ/జుఔజ వారికి ఐదు సంవత్సరాల సడలింపు వర్తిస్తుంది మాజీ సైనికులకు మూడు(3) సంవత్సరాలు వికలాంగులకు 10 సంవత్సరాల సడలింపు ఉంటుంది గౌరవ వేతనం సంవత్సరానికి 10 నెలలు మాత్రమే వేతనం చెల్లించబడును ఈ నియామకాలు పూర్తిగా తాత్కాలికము పూర్వా పాదమిక బోధకులకు గౌరవ వేతనం నెలకు 8000/ ఆయా(ఘాఖఝ)కు నెలకు 6000/ చెల్లించబడును మండల స్థాయిలో దరఖాస్తులు స్వీకరించడానికి 06/06/2026 నుండి మండల స్థాయిలో దరఖాస్తు స్వీకరించటానికి చివరి తేదీ10/06/2026 దరఖాస్తులు సమర్పించవచ్చు అభ్యర్థులు సంబంధించిన మండల విద్యాధికారి (వీజూ) కార్యాలయంలో పైన తెలిపిన తేదీలలో దరఖాస్తు ఫారం /ఆధార్/ పాఠశాల స్టడీ కండక్ట్/ విద్యా అర్హత సర్టిఫికెట్లు ూవర్వం చేసిన జిరాక్స్ కాపీలను సమర్పించవలెను గమనిక దరఖాస్తు ఫారములు మండల విద్యా వనరుల కేంద్రం(MRC) మండల విద్యాధికారి(MEO) కార్యాలయంలో లభించును అని పానుగోతు చత్రు నాయక్ మండల విద్యాధికారి తెలియజేశారు

# పర్యవరణ పరిరక్షణ తోనే భావితరాలకు సురక్షితమైన భవిష్యత్తు : ఎంపీడీవో శ్రీనివాసరావు





**నల్లబెల్లి, జూన్ 5 ప్రజావాణి:**పర్యావరణ పరిరక్షణతోనే భావితరాలకు సురక్షితమైన భవిష్యత్తు లభిస్తుందని నల్లబెల్లి మండల ఎంపీడీవో శ్రీనివాసరావు అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా, స్వచ్ఛ గ్రామం సురక్షిత నీరు, గాలి' మిషన్ లైఫ్' కార్యక్రమంలో భాగంగా కొండాయిల్ పల్లి గ్రామ పంచాయతీలో సర్పంచ్ ఎరుకల స్వప్న అధ్యక్షతన శుక్రవారం ప్రత్యేక గ్రామ సభ నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ ఎరుకల స్వప్న మాట్లాడుతూ. గ్రామంలో నీటిని పొదుపుగా వాడుకోవాలని, గాలి, నేల,నీరు కలుషితం కాకుండా ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని కోరారు. ముఖ్యంగా ఇళ్ల వద్దే చెత్తను నాలుగు రకాలుగా వేరు చేసి పంచాయతీ సిబ్బందికి అందించడం ద్వారా గ్రామాన్ని స్వచ్ఛంగా మార్చుకోవచ్చని ఆమె ప్రజలకు అవగాహన కల్పించారు.గత సమావేశంలో తీసుకున్న తీర్మానానికి కట్టుబడి, గ్రామంలో ప్లాస్టిక్ కవర్ల వాడకాన్ని పూర్తిగా నిర్మూలించేందుకు కొండాయిల్ పల్లి మహిళలు, పాలకవర్గ సభ్యులు ఒక అడుగు ముందుకు వేశారు. ప్రతి మహిళ తన సొంత నిధులతో బట్ట సంచులను కొనుగోలు చేసి, గ్రామ పంచాయతీ సమక్షంలో పంపిణీ చేసుకున్నారు. ప్లాస్టిక్కు ప్రత్యామ్నాయంగా బట్ట సంచులను వాడుతూ అందరికీ ఆదర్శంగా నిలిచారు కొండాయిపల్లిని స్ఫూర్తిగా తీసుకోవాలి

ఎంపీడీవో శ్రీనివాసరావు మహిళలు సొంత ఖర్చులతో బట్ట సంచులు కొనుగోలు చేసి పంపిణీ చేయడం అభినందనీయమని ఎంపీడీవో శ్రీనివాసరావు కొనియాడారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలు కొండాయిల్ పల్లిని స్ఫూర్తిగా తీసుకుని ఇలాంటి కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణకు ప్రత్యేక చొరవ చూపిన పంచాయతీ కార్యదర్శి రజిత, సర్పంచ్ స్వప్న పాలక వర్గాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించారు.ఈ సమావేశంలో గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, పంచాయతీ కార్యదర్శి రజిత, శ్రీలక్ష్మి, వీఓ సభ్యులు, మహిళలు, వీఓఏఆశా కార్యకర్తలు గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చిన్నారుల ఆరోగ్యానికి 'నవచేతన' భరోసా

● అంగన్‌వాడీ సిబ్బందికి అవగాహన సదస్సు





**మన ప్రజావాణి చౌడేపల్లి, జూన్ 5**చిన్నారుల ఆరోగ్య పరిరక్షణ లక్ష్యంగా ప్రభుత్వం అమలు చేస్తున్న 'నవచేతన' కార్యక్రమంపై అంగన్‌వాడీ కార్యకర్తలకు శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. మండలంలోని చారాల పంచాయతీ కేంద్ర ఉన్నత పాఠశాలలో ఐసీడీఎస్, ఆరోగ్య శాఖల సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ మోనా పాల్గొని మాట్లాడారు.నవచేతన కార్యక్రమం ద్వారా చిన్నారులకు సమగ్ర ఆరోగ్య పరిరక్షణ అందించేందుకు ప్రభుత్వం వినూత్నంగా ఏఐ ఆధారిత యాప్‌ను వినియోగిస్తున్నట్లు తెలిపారు. ఆరు సంవత్సరాల లోపు పిల్లలకు స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించి వారి ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నామన్నారు. గర్భస్థ శిశువు నుంచి ఆరు సంవత్సరాల వయస్సు వరకు పిల్లల ఆరోగ్య వివరాలను నమోదు చేసి, సమస్యలను ముందుగానే గుర్తించి పరిష్కార చర్యలు చేపట్టేందుకు ఈ యాప్ దోహదపడుతుందని వివరించారు.అంగన్‌వాడీ కార్యకర్తలు ప్రతి ఇంటికి వెళ్లి తల్లిదండ్రులకు కార్యక్రమం ప్రాధాన్యాన్ని వివరించాలని సూచించారు. ప్రభుత్వ లక్ష్యాల సాధనకు అందరూ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు సులోచన, రాధమ్మతో పాటు మండలంలోని అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

● జిల్లా కార్యదర్శి పద్మ మహేశ్వర్ రెడ్డి



**మేడిపల్లి జూన్ 05( మన ప్రజావాణి)** పర్యావరణాన్ని రక్షించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని బిజెపి జిల్లా కార్యదర్శి పద్మ మహేశ్వర్ రెడ్డి పిలుపునిచ్చారు.శుక్రవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం,నరేంద్ర మోడీ ప్రధాని మంత్రి పన్నెండు ఏళ్ళు పూర్తయిన సందర్భంగా బోడుప్పల్ డివిజన్ అధ్యక్షుడు తలారి రవి యాదవ్ అధ్యక్షతన ప్రపంచ పర్యావరణం దినోత్సవ బోడుప్పల్ బిజెపి కన్వీనర్ ఆదిమూలం కరుణాకర్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథిగా జిల్లా కార్యదర్శి పద్మ మహేశ్వర్ రెడ్డి,జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి సంధ్యా రెడ్డి పాల్గొని మొక్కలు నాటారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధాన మంత్రి పర్యావరణం కాపాడటానికి ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పెంచాలని,అమ్మ పేరుతో ప్రతి ఒక్కరు ఒక మొక్క నాటాడం బాధ్యతగా తీసుకోవాలని కోరారు.రోజు రోజుకు అడవులు తరిగి పోవడం వలన పర్యావరణ సమతుల్య దెబ్బతిని సమయానికి వర్షాలు పడటం లేదన్నారు. అతివృష్టి,అనావృష్టి పరిస్థితులు నెలకొంటున్నాయన్నారు.పర్యావరణాన్ని రక్షించాలంటే ప్రతి ఒక్క పౌరుడు ఒక మొక్కనాటి మరో ఐదుగురు మొక్కలు నాటే విధంగా ప్రోత్సహించాలని తెలిపారు. నాటిన మొక్కలు ఎండిపోకుండా చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకుడు గోనె శ్రీనివాస్, బోడుప్పల్ డివిజన్ ప్రధాన కార్యదర్శి భానుగుంట వేణుగోపాల్,జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షుడు వేమునూరి మురళీధర్,బోడుప్పల్ మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు ఆదిమూలం రమాదేవి, ప్రధాన కార్యదర్శి రోజా, కార్యదర్శి తిరుమలేష్, బీజేవైఎం ప్రధాన కార్యదర్శి ధర్మపురి అరవింద్,బీజేవైఎం నాయకులు వంశీ,జిల్లా ఎండోమెంట్ కో కన్వీనర్ కె శ్రీనివాస్ ముదిరాజ్,ఈస్ట్ జోన్ ఉపాధ్యక్షుడు ధర్మారెడ్డి,బోడుప్పల్ బిజెపి సీనియర్ నాయకుడు ఆర్ వేణుగోపాల్,బూత్ అధ్యక్షుడు పత్తి స్వామి,కో కన్వీనర్లు బిజాడి బ్రహ్మం, గొల్లపూడి శ్రీనివాస్ రావు, మునిపాల పురుషోత్తం, బిజెపి నాయకులు,కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు,

# ఎస్ఐఆర్ మ్యాపింగ్‌పై బీఎల్‌వోలు, సూపర్‌వైజర్లతో తహసీల్దార్ సమీక్ష సమావేశం





**మన ప్రజావాణి చౌడేపల్లి, జూన్ 5** ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) మ్యాపింగ్ ప్రక్రియపై చౌడేపల్లి మండల తహసీల్దార్ పార్వతి బీఎల్‌వోలు, సూపర్‌వైజర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో ఎస్ఐఆర్ మ్యాపింగ్ పనుల పురోగతిని పరిశీలించి, క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా తహసీల్దార్ పార్వతి మాట్లాడుతూ, ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాల మేరకు మ్యాపింగ్ ప్రక్రియను పారదర్శకంగా, వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ప్రతి ఇంటిని సందర్శించి ఖచ్చితమైన వివరాలను నమోదు చేయడంతో పాటు ఎటువంటి పొరపాట్లు లేకుండా విధులు నిర్వహించాలని బీఎల్‌వోలకు ఆదేశించారు. సూపర్‌వైజర్లు పనులను నిరంతరం పర్యవేక్షించి లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని తెలిపారు. సమావేశంలో మండలంలోని బీఎల్‌వోలు, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

# ఉద్దానము లో ఎయిర్‌పోర్ట్ వస్తే ఉపాధి అవకాశాలు పెరుగుతాయి

- ఎయిర్ పోర్టు ప్రాజెక్టు వల్ల కలిగే ప్రయోజనాలపై అవగాహన చేశారు.
- ఎయిర్ పోర్టు తో ఇక్కడ వలసలు తగ్గుతాయి.
- భూములు ఇచ్చే రైతులకు అన్నిరకాలుగా న్యాయం చేస్తాము
- ఎయిర్ పోర్టు నిర్వాసితులతో జిల్లా కలెక్టర్ స్వప్నల్ దినకర్ పుండకర్ అలగే ఎమ్మెల్యే గౌతు శిరీష







**పలాస , ప్రజావాణి ప్రతినిధి** శ్రీకాకుళం జిల్లాలో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టనున్న ఎయిర్‌పోర్ట్ నిర్మాణానికి సంబంధించి, ఆయా గ్రామాల ప్రజల అభిప్రాయాలను తెలుసుకునేందుకు స్థానిక ఎమ్మెల్యే గౌతు శిరీష మరియు జిల్లా కలెక్టర్ ప్రత్యేక సమావేశాలను నిర్వహించారు. మందస మండలం బిడిమి మరియు వజ్రపుకొత్తూరు మండలం మెట్టూరు గ్రామాల్లో ఏర్పాటు చేసిన ఈ సమావేశాల్లో నిర్వాసితులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గౌతు శిరీష మరియు జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనుల్లో ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని పేర్కొన్నారు. ఎయిర్‌పోర్ట్ నిర్మాణానికి భూములు కోల్పోతున్న నిర్వాసితుల సమస్యలను, వారి సందేహాలను అడిగి తెలుసుకున్నారు. ప్రజల నుండి వచ్చిన ప్రతి అభిప్రాయాన్ని ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుంటుందని హామీ ఇచ్చారు. సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, ఎయిర్‌పోర్ట్ నిర్మాణం వల్ల ఈ ప్రాంతం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని వివరించారు:ఉపాధి అవకాశాలు: ఎయిర్‌పోర్ట్ అందుబాటులోకి వస్తే స్థానికంగానే పెద్ద ఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. రవాణా సౌకర్యాలు మెరుగుపడటంతో వ్యాపార, వాణిజ్య కార్యకలాపాలు ఊపందుకుంటాయని, ఇది స్థానిక యువత భవిష్యత్తుకు ఎంతో మేలు చేస్తుందని స్పష్టం చేశారు.భూములు కోల్పోయిన వారికి ప్రభుత్వం తగిన విధంగా ఆదుకుంటుందని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, రెవెన్యూ అధికారులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# జనాభా లెక్కలు-2026 పరిశీలన చేసిన జిల్లా పంచాయతీ అధికారి



**ప్రజావాణి శాయంపేట:** హనుమకొండ జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీ రమాకాంత్ శుక్రవారం శాయంపేట మండలంలోని నేరేడుపల్లి, శాయంపేటగ్రామపంచాయతీలను సందర్శించి జనాభా లెక్కలు-2026 (సెన్సస్) ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో జరుగుతున్న జనాభా గణన పనుల పురోగతిని సమీక్షించి, సంబంధిత సిబ్బందికి పలు సూచనలు చేశారు.అనంతరం నేరేడుపల్లి గ్రామంలోని డంపింగ్ యార్డును పరిశీలించిన జిల్లా పంచాయతీ అధికారి, ఘన వ్యర్థాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. తడి చెత్త, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి శాస్త్రీయ పద్ధతిలో నిర్వహించాలని, తడి చెత్తతో వర్మీ కంపోస్టు తయారీని మరింత సమర్థవంతంగా చేపట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి పంచాయతీ అధికారి (డీఎల్పీఓ) రవిబాబు, గ్రామపంచాయతీ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com

# ప్రజల సమస్యలు పరిష్కారం కోసం ప్రజలు వద్దకే వచ్చిన కలెక్టర్ స్వప్నల్ దినకర్ పుండకర్, ఎమ్మెల్యే శిరీష లు

- నువ్వలరేవు ప్రజలకు న్యాయము చేసేందుకు వచ్చిన కలెక్టర్ స్వప్నల్ దినకర్ పుండకర్ అలాగే ఇక్కడ ఎమ్మెల్యే గౌతు శిరీష









**పలాస ప్రజావాణి ప్రతినిధి** గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో నీ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం కోసం వజ్రపు కొత్తూరు మండలం నువ్వల రేవు గ్రామము శుక్రవారం జిల్లా కలెక్టర్ స్వప్నల్ దినకర్ పుండకర్ అలాగే ఇక్కడ ఎమ్మెల్యే గౌతు శిరీష లు వచ్చారు.సర్కారు ఆదేశాలు మేరకు వజ్రపుకొత్తూరు మండలం నువ్వలరేవు లో ఘనంగా జరిగిన 'ప్రతి శుక్రవారం ప్రజలతో మన ప్రభుత్వం' కార్యక్రమం. జరిగింది. గ్రీవెన్స్ డేలో స్వయంగా పాల్గొని ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్న జిల్లా కలెక్టర్ ఎమ్మెల్యే గౌతు శిరీష.స్థానిక సమస్యలపై కలెక్టర్‌కు పెద్దయెత్తున వినతులు సమర్పించిన ప్రజలు; త్వరితగతిన పరిష్కరిస్తామని కలెక్టర్ హామీ.నువ్వలరేవు లో'ప్రజలతో మన ప్రభుత్వం' గ్రీవెన్స్‌లో స్వయంగా అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్ .అలాగే నువ్వలరేవు వంతెన రోడ్డు పనులు వెంటనే మొదలిపెట్టాలని అధికారులకు సూచించారు.ఎమ్మెల్యే గౌతు శిరిష మాట్లాడుతూ...
రెవెన్యూ సమస్యలు లేని గ్రామాలుగా తీర్చిదిద్దడమే లక్ష్యం అని . సమస్యల తెలియజేసిన వెంటనే నాలుగు వారాల్లో సమస్యలను పరిష్కారం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు ప్రజలు పాల్గొన్నారు ..

# మాకన్నపల్లిలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం జరిగింది.





**పలాస ప్రజావాణి ప్రతినిధి :** ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని పలాస మండలం మాకన్నపల్లిలో సూర్యోదయ యువజన సంఘం అధ్యక్ష కార్యదర్శులు తెప్పల షణ్ముఖరావు సాలిన మురళి ఆధ్వర్యంలో పర్యావరణ దినోత్సవం జరుపుకోవడం జరిగినది. ఈ సందర్భంగా గ్రామ సంఘ అధ్యక్షులు తెప్పల అజయ్ కుమార్ మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని అందుకు తమ వంతుగా ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని, కార్బన్ పొద్దుగారాలను, ప్లాస్టిక్ వాడకాన్ని సాధ్యమైనంతవరకు తగ్గించుకోవాలని తెలియజేశారు. ప్రత్యమ్నయంగా సూర్యరశ్మి, గాలిమర యంత్రాలను సాంప్రదాయతరా ఇంధన వనరులను ప్రభుత్వం ప్రోత్సహించాలని కోరారు. యువజనలు విద్యార్థులు కానుగ ఉసిరిక, నాగమల్లి వంటి వివిధ రకాలకు చెందిన సుమారు 30 మొక్కలను తమ గ్రామ ఆటస్థలం చుట్టూ మరియు వీధి రోడ్డుకు ఇరువైపులా నాటారు. ఈ కార్యక్రమంలో బత్తిన ప్రసాద్ తెప్పల రాజు, జుత్తు నూకరాజు, టీ తిరుపతిరావు, బత్తిని బన్నీ జె గణపతి గార గీతాంజలి, జుత్తు మౌనిక బాల బాలికలు తదితరులు పాల్గొన్నారు.

# స్టీల్ ప్లేట్లే ముద్దు.. ప్లాస్టిక్‌కు దూరంగా ఉండాలి: సర్పంచ్ బాలపోచయ్య



**సిద్దిపేట జిల్లా,నంగునూరు, ప్రజావాణి జూన్ 5:** ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా నంగునూరు గ్రామపంచాయతీలో శుక్రవారం గ్రామసభ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ సానాదుల బాలపోచయ్య అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ..పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ప్లాస్టిక్ వస్తువుల వినియోగం వల్ల పర్యావరణం తీవ్రంగా కాలుష్యానికి గురవుతోందని, ప్రజలు సాధ్యమైనంత వరకు ప్లాస్టిక్ వస్తువులను వినియోగించకుండా స్టీల్ ప్లేట్లు, గ్లాసులు వంటి పునర్వినియోగ వస్తువులను ఉపయోగించాలని సూచించారు. ఉప సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు కోల శ్రీధర్ గౌడ్ మాట్లాడుతూ... "స్టీల్ ప్లేట్లే ముద్దు.. ప్లాస్టిక్‌కు గుడ్‌బై చెప్పండి" అంటూ ప్రజలకు పిలుపునిచ్చారు.పర్యావరణాన్ని కాపాడేందుకు ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిషేధించి, పరిశుభ్రమైన గ్రామ నిర్మాణానికి అందరూ సహకరించాలని కోరారు. అలాగే ప్రతి కుటుంబం పర్యావరణహిత అలవాట్లు అలవరచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నితీష్, ఏ ఈ ఓ సాయి వర్మ, వార్డు సభ్యులు రచ్చ సిద్దు, రాగుల కృష్ణ,గోనెపల్లి శివప్రసాద్ , చిత్రం సంపత్,ఆరే స్వప్న, గుంటుపల్లి మాధురి, వాన రాశి అనిత, దేవులపల్లి అఖిల మరియు ప్రజా ప్రతినిధులు,గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. గ్రామసభలో పర్యావరణ పరిరక్షణ, పరిశుభ్రత, ప్లాస్టిక్ నిర్మూలనపై అవగాహన కల్పించారు.

# లారీ ఢీకొని మహిళ మృతి

- ఎండపల్లి మండలంలో విషాదం



**జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్, ఎండపల్లి జూన్ 05 (ప్రజావాణి):**అతివేగంగా, అజాగ్రత్తగా నడిపిన ఓ లారీ ప్రాణాలను బలిగొన్న సంఘటన జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలంలో చోటుచేసుకుంది. ఉమ్మడి వెల్గటూర్ ఎస్సై పి ఉదయ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం...ఎండపల్లి మండలం చర్లపల్లి గ్రామానికి చెందిన పత్తిపాక, మీస మునిలత (34) అనే మహిళ శుక్రవారం ఉదయం 10 గంటల సమయంలో తన వ్యక్తిగత అవసరాల నిమిత్తం పక్కనే ఉన్న రాజారాంపల్లి గ్రామానికి వెళ్లారు. అక్కడి వివేకానంద చౌరస్తా సమీపంలో ఆమె రోడ్డు దాటుతుండగా, జగిత్యాల నుండి బసంత్ నగర్ వైపు వెళ్తున్న ఓ లారీ ఆమెను బలంగా ఢీకొట్టింది. లారీ డ్రైవర్, పాలకుర్తి గ్రామానికి చెందిన మదాసు కొమురయ్య వాహనాన్ని అత్యంత వేగంగా, అజాగ్రత్తగా నడపడం వల్లే ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. ప్రమాద తీవ్రతకు మునిలత తలకు, శరీరంలోని ఇతర భాగాలకు బలమైన గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు ఆమెను వెంటనే చికిత్స నిమిత్తం జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారుఅయితే, అక్కడ పరీక్షించిన వైద్యులు ఆమె అప్పటికే మృతి చెందినట్లు ధృవీకరించారు. మృతురాలి తల్లి, చర్లపల్లి గ్రామ నివాసి అయిన పత్తిపాక లక్ష్మి ఇచ్చిన రాతపూర్వక ఫిర్యాదు మేరకు వెల్గటూర్ స్టేషన్ ఎస్సై ఉదయ్ కుమార్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. దర్యాప్తులో భాగంగా మృతదేహానికి జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించినట్లు ఎస్సై తెలిపారు. లారీ డ్రైవర్ నిర్లక్ష్యంపై పోలీసులు చట్టపరమైన చర్యలు చేపట్టారు.

# భవిష్యత్తు తరాలకు సురక్షితమైన పర్యావరణాన్ని అందించాలి

- అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఉద్యోగుల సన్మానం
- చైర్మన్ జిందం కళా- చక్రపాణి ఆధ్వర్యంలో సన్మానాలు.







**రాజన్న సిరిసిల్ల, ప్రజావాణి** భవిష్యత్తు తరాలకు సురక్షితమైన పర్యావరణాన్ని అందించడమే మన కర్తవ్యమని మున్సిపల్ చైర్పర్సన్ జిందం కళ– చక్రపాణి గుర్తు చేశారు. అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ చక్రపాణి ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులు వివిధ మున్సిపల్ విభాగాల్లో ఉత్తమ సేవలు అందిస్తున్న ఉద్యోగులను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ జిందం కళ చక్రపాణి మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. పర్యావరణాన్ని కాపాడుకున్నప్పుడే మానవజాతి భవిష్యత్తు సురక్షితంగా ఉంటుందని అన్నారు. పర్యావరణ పరిరక్షణలో పారిశుధ్య కార్మికుల పాత్ర అత్యంత కీలకమైందని, వారి సేవలను గుర్తిస్తూ అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవం సందర్భంగా సన్మానించడం అభినందనీయమని తెలిపారు.ప్రతి ఒక్కరూ పారిశుధ్య కార్మికులను గౌరవిస్తూ వారి సేవలను గుర్తించాలని సూచించారు. ఇంటి నుంచి, వ్యాపార సముదాయాల నుంచి వెలువడే చెత్తను తడి చెత్త, పొడి చెత్త, హానికర చెత్త, సానిటరీ చెత్తగా వేర్వేరుగా విభజించి మున్సిపల్ చెత్త సేకరణ వాహనాలకు అందించాలని కోరారు. అలాగే బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయకుండా పరిశుభ్రతను పాటించాలని సూచించారు. సహజ వనరులైన నీటిని వృథా చేయకుండా ప్రతి ఇంటిలో ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని, చెట్ల పెంపకాన్ని ప్రోత్సహిస్తూ గ్లోబల్ వార్మింగ్ ప్రభావాలను తగ్గించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఖదీర్ ఫాషా, వివిధ వార్డుల కౌన్సిలర్లు, డా. స్వామి, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.ఈ కార్యక్రమం ముగింపులో పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ప్రతిజ్ఞ చేశారు.

# జహీరాబాద్ మున్సిపల్ కమిషనర్ నూతనంగా వచ్చిన ప్రభాకర్ రావును మర్యాదపూర్వకంగా కలిసిన టీవైజేఎఫ్ నాయకులు



**మన సమగ్ర ప్రజావాణి జూన్ 05సంగారెడ్డి జిల్లా ప్రతినిధి**తెలంగాణ యూత్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీజేఫ్) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ జితేందర్ రావు తనుగుల ఆదేశాల మేరకు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మహబూబ్ ఆధ్వర్యంలో టీవైజేఎఫ్ ప్రతినిధి బృందం జహీరాబాద్ మున్సిపల్ కమిషనర్ గా నూతనంగా వచ్చిన ప్రభాకర్ రావును మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో టీవైజేఎఫ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ జగత్ కృష్ణ, రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ మహమ్మద్ నయమతుల్లా, సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఆకాష్, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు

# పర్యావరణ పరిరక్షణ.. ప్రతి ఒక్కరి బాధ్యత

- ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్రత్యేక గ్రామ సభ.
- బదనకల్ సర్పంచ్ చిగురు నరేష్.




**ప్రజావాణి,ముస్తాబాద్** భవిష్యత్తు తరాలకు సురక్షితమైన పర్యావరణాన్ని అందించడం ప్రతి ఒక్కరికి కర్తవ్యం అని పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని బదనకల్ సర్పంచ్ చిగురు నరేష్ గుర్తు చేశారు.ముస్తాబాద్ మండలం బధనకల్ గ్రామంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పునస్కరించుకొని సర్పంచ్ గ్రామ సర్పంచ్ చిగురు నరేష్ ఆధ్వర్యంలో ప్రత్యేక గ్రామ సభ నిర్వహించడం జరిగింది. విద్యార్థుల భద్రత హక్కుల కోసం 'బడి పిల్లల భద్రత ' 'బాలల పరిరక్షణ' కమిటీలను ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.... ప్రతి ఒక్కరూ తడి చెత్త పొడి చెత్త వేరు చేసి గ్రామపంచాయతీకి సహకరించాలని కోరారు. గ్రామంలో ప్రతి ఇంటికి 4 మొక్కలు నాటి మొక్కల్ని సంరక్షించాలని సూచించారు. పర్యావరణాన్ని పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని గుర్తు చేశారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామ సెక్రెటరీ, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు ప్రజలు పాల్గొన్నారు.

# మొక్కలు నాటడం వల్ల పర్యావరణానికి., మానవ ఆరోగ్యానికి మేలు జరుగుతుంది.

- పర్యావరణ పరిరక్షణ బాధ్యత అందరిపైనా ఉంది
- ఎమ్మెల్యే ఆఫీసు నుండి బైక్ ర్యాలీ నిర్వహించిన ఎమ్మెల్యే గౌతు శిరీష





**పలాస, ప్రజావాణి ప్రతినిధి** ప్రపంచ పర్యావరణ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా పలాస నియోజకవర్గంలో పర్యావరణ స్పృహను పెంపొందించేలా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష ఈ కార్యక్రమాల్లో ముఖ్య అతిథిగా పాల్గొని, పర్యావరణ పరిరక్షణ ఆవశ్యకతను చాటి చెప్పారు.

ర్యాలీ మరియు మొక్కల నాటే కార్యక్రమం:

పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించేందుకు ఎమ్మెల్యే గౌతు శిరీష తన కార్యాలయం నుండి భారీ బైక్ ర్యాలీని ప్రారంభించారు. నినాదాలు చేస్తూ సాగిన ఈ ర్యాలీ స్థానికులను విశేషంగా ఆకట్టుకుంది. అనంతరం ముత్యాలమ్మ కోనేరు వద్దకు చేరుకున్న ఎమ్మెల్యే, అక్కడ మొక్కలను నాటారు.పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో మొక్కలు కీలక పాత్ర పోషిస్తాయని ఆమె ఈ సందర్భంగా గుర్తు చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే గౌతుశిరీష మాట్లాడుతూ, పర్యావరణాన్ని కాపాడుకోవడం మనందరి బాధ్యత అని ఉద్ఘాటించారు. కేవలం ప్రభుత్వ కార్యక్రమంగానే కాకుండా, ప్రతి ఒక్కరూ దీనిని ఒక బాధ్యతగా స్వీకరించాలని పిలుపునిచ్చారు. "కాలుష్య రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ తమ ఇంటి ఆవరణలో, ఖాళీ ప్రదేశాల్లో మొక్కలు నాటాలి. నాటిన మొక్కలను సంరక్షించడం కూడా అంతే ముఖ్యం," అని ఆమె సూచించారు.భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలిని,పచ్చని ప్రకృతిని అందించడానికి అందరూ కలిసి కృషి చేయాలని ఎమ్మెల్యే కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, టిడిపి కార్యకర్తలు మరియు పర్యావరణ ప్రేమికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి



**సిద్దిపేట జిల్లా,నంగునూరు, ప్రజావాణి, జూన్ 5:**పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బీజేపీ నాయకులు పిలుపు ఇచ్చారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ ఇచ్చిన ఏక్ పేడ్ మాకే నామ్(అమ్మ పేరుతో ఒక మొక్క) పిలుపు మేరకు మండల కేంద్రమైన నంగునూరులో వారు శుక్రవారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొక్కలు నాటి కాపాడడం ద్వారా పర్యావరణాన్ని కాపాడాలని ప్రధాని మోడీ ఇచ్చిన పిలుపు మేరకు మొక్కలను నాటినట్లు బీజేపీ మండల శాఖ అధ్యక్షుడు చౌడుచర్ల వెంకట్రామిరెడ్డి, బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు పరకాల తిరుపతి రెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు జీడిపల్లి రజనీకర్ రెడ్డి, గంధం పరమేశ్వర రెడ్డి, కోల సతీశ్ గౌడ్ తెలిపారు. పర్యావరణ సమతుల్యతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి మానవాళి మనుగడ పరిరక్షణకు కృషి చేయాలని కోరారు.

# మంత్రి ఇలా కాలో మహిళా కార్మికుల అరణ్య రోదన



**మన ప్రజావాణి. మంతిని ప్రతినిధి.** మంతిని ఆర్టీసీలో పనిచేస్తున్న దళితమహిళా కార్మికులను మంతిని ఆర్టీసీ డిఎం చాలా హీనంగా చూస్తున్నారని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్ అన్నారు ఆర్టీసీ డిఎం పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు ఆర్టీసీ లో పనిచేస్తున్న దళిత మహిళ కార్మికుల పట్ల ఆర్టిసి డిఎం అనుసరిస్తున్న నియంత వైఖరిని నిరసిస్తూ ఈరోజు మంతిని బస్టాండ్ గేటు ముందు ధర్నా నిర్వహించి ప్రయాణికుల నుండి బిక్షాటన చేశారు ఈ నిరసన కార్యక్రమానికి ప్రజా సంఘాలు మద్దతు పలుకాయి దళిత మహిళను ఎందుకు తొలగించారని డిఎమ్ ను అడిగితే గేటు బయటకి గెంటేశారని అన్నారు మంత్రి ఇలా కాలో దళిత మహిళ అరణ్య రోదన ఎదురుకోవడం దౌర్భాగ్యం అన్నారు డిపోలో జరుగుతున్న దారుణాలపై విచారణ జరిపి డిఎం పై చర్యలు తీసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆర్ల సందీప్ డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గొర్రె శీకల సురేష్ వేల్పుల సురేష్ మంథని లింగయ్యను పాల్గొన్నారు

# సమాజ సేవకునికి రాష్ట్రస్థాయి గుర్తింపు

● అఖిలభారత విశ్వకర్మ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా జంబోజు సమ్మయ్య నియామకం



**మంథని నియోజకవర్గం, జూన్ 5, ప్రజావాణి::** మంథని పట్టణానికి చెందిన విశ్వబ్రాహ్మణ వేదిక నాయకుడు జంబోజు సమ్మయ్య చారి అఖిల భారతీయ విశ్వకర్మ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా మంథని ప్రాంత విశ్వకర్మ సంఘం నాయకులు శుక్రవారం హర్ష వ్యక్తం చేశారు. గత 20 సంవత్సరాలుగా సమాజానికి విశిష్ట సేవలందిస్తున్న బ్రహ్మశ్రీ జంబోజు సమ్మయ్య చారి అఖిల భారతీయ విశ్వకర్మ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియమితులు కావడం ఈ ప్రాంతానికి ఎంతో గర్వకారణం అన్నారు. ఈ మేరకు మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు నౌండ్ల సంతోష్ చారి నియామక ఉత్తర్వులు శుక్రవారం జారీ చేశారు. ఈ సందర్భంగా జంబోజు సమ్మయ్య చారి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి రాష్ట్ర ఉపాధ్యక్ష పదవిని అప్పగించిన రాష్ట్ర అధ్యక్షుడు నౌండ్ల సంతోష్ చారికి కృతజ్ఞతలు తెలిపారు. విశ్వకర్మ బంధువుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ, వారి సమస్యల పరిష్కారం కోసం మరింత చిత్తశుద్ధితో కృషి చేస్తానని సమ్మయ్య హామీ ఇచ్చారు. అలాగే రాష్ట్ర వ్యాప్తంగా విశ్వకర్మ సమాజ ఐక్యతకు, అభివృద్ధికి సామాజిక పురోగతికి తన వంతు సేవలను అందిస్తానని ఆయన తెలిపారు. సంభయ్య చారి అందరితో కలుపుగోలుగా ఉంటూ సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేసే కష్టజీవి అని సంఘం సభ్యులు కొనియాడారు. సమ్మయ్య చారి నియామకం పట్ల విశ్వకర్మ సంఘాల నాయకులు, సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

# నర్మెటలో బోర్ పట్టీల దొంగతనం

● రైతులకు ఎదురవుతున్న ఇబ్బందులు



**నంగునూరు, ప్రజావాణి,జూన్ 5:** సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెటలోబోరు మోటార్ల పట్టీలను గుర్తు తెలియని దొంగలు ఎత్తుకెళ్లుతున్నారు. దీంతో బోర్ మోటార్ల వాడా రైతులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. పట్టీల నుంచి మోటార్లు ఊడి బోరుబావిలో పడి ఇరుక్కు పోయే ప్రమాదం ఉందని రైతులు వాపోతున్నారు. నర్మెటకు చెందిన మంకాల రాజు, గంధమల్ల లింగం, గందమల్ల కనకయ్య అనే ముగ్గురు రైతులు కలసి అప్పలాయ చెరువు రోడ్డులో లింగంపట్ల బాయి పక్కన బోర్లు వేసి, వాటిలో మోటార్లు బిగించి ఇరవై సంవత్సరాల నుంచి పంటలు సాగు చేస్తున్నారు. ఈ బోరుల మోటార్ల పైపట్టిలను గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించారు. ఇంకొక పట్టి కూడా తీస్తే బోరు మోటార్ బోరు బాయిలో పడి పోయేది. బోర్ మోటార్ బోరు బావిలో పడిపోతే తమ వ్యవసాయం కుంటుపడేదని మంకాల రాజు తమ ఆవేదన వ్యక్తం చేశారు.

# రాంపూర్‌లో బడిబాట

● ప్రభుత్వ పాఠశాలపై తల్లిదండ్రులకు అవగాహన



**నంగునూరు, ప్రజావాణి జూన్ 5:** సిద్దిపేట జిల్లా నంగునూరు మండలంలోని రాంపూర్ గ్రామంలో బడిబాట కార్యక్రమాన్ని మగ్దుంపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు దాసరి సుధాకర్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ బృందం గ్రామంలోని వీధుల్లో పర్యటిస్తూ పాఠశాల వయస్సు గల పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు దాసరి సుధాకర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు, మధ్యాహ్న భోజనం, డిజిటల్ తరగతులు, క్రీడా సదుపాయాలు, ప్రతిభావంతులైన ఉపాధ్యాయుల ద్వారా బోధన అందిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన అనేక మంది విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకున్నారని, ప్రతి తల్లిదండ్రి తమ పిల్లలను సమీప ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి వారి భవిష్యత్తును బంగారుమయం చేయాలని కోరారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా గ్రామ ప్రజలకు విద్య అవసరాన్ని వివరించి పాఠశాలల్లో ప్రవేశాలు పెంచేందుకు కృషి చేశారు. ఈ కార్యక్రమంలో రాంపూర్ సర్పంచ్ గోక మహిపాల్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకుడు బొల్లు తిరుపతి, ఉపాధ్యాయులు కత్తుల లక్ష్మారెడ్డి, జీడిపల్లి సురేందర్ రెడ్డి, దుద్దెడ పరశురాములు, దీకొండ గోవర్ధన్, ఆదిరాల సాయినాథ శర్మ, ముస్లి రాజయ్య,విద్యార్థులు, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

# అదుపుతప్పి పొదల్లోకి దూసుకెళ్లిన కారు..ఇద్దరికి తీవ్ర గాయాలు





**చెన్నారావుపేట జూన్ 05 ప్రజావాణి :** మండలం పరిధిలోని అమీనాబాద్ సమీపంలో శుక్రవారం ఓ కారు అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న పొదల్లోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో మాదన్నపేట గ్రామానికి చెందిన కేశినేని సుదర్శన్ (47)తో పాటు ఆయన కుటుంబ సభ్యునికి తీవ్ర గాయాలయ్యాయి.?అన్నారం వెళ్లి తిరిగి వస్తుండగా ఈ ఘటన జరగడంతో, గమనించిన స్థానికులు వెంటనే 108 సిబ్బందికి సమాచారం అందించారు. సమాచారం అందిన వెంటనే 108 పైలట్ వైనాల నాగరాజు, ఈఎంటి అనిత సకాలంలో ఘటనా స్థలానికి చేరుకుని స్పందించారు. క్షతగాత్రులకు ప్రాథమిక చికిత్స అందించి, తదుపరి వైద్యం నిమిత్తం నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సమయస్ఫూర్తితో వ్యవహరించి బాధితులను ఆదుకున్న 108 సిబ్బందిని స్థానికులు, క్షతగాత్రుల కుటుంబ సభ్యులు అభినందించారు.

# ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు నిధులు విడుదల చేయాలి

● బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ప్రమీల



**మేడిపల్లి జూన్ 05 ( మన ప్రజావాణి)** రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ బకాయిల నిధులు విడుదల చేయాలని, పేద విద్యార్థుల ఉన్నత విద్యను పోత్సహించాలని లేకుంటే తగిన గుణపాఠం తప్పదని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ప్రమీల హెచ్చరించారు. శుక్రవారం మేడ్చల్ జిల్లా మేడిపల్లి మండల కేంద్రంలో ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బీసీల అభివృద్ధి కొరకు సంక్షేమశీ కొరకు బడ్జెట్లో 2500 కోట్ల రూపాయల ప్రత్యేక నిధి కేటాయించాలని అలాగే బీసీ సబ్ ప్లాన్ పకడ్బందీగా అమలు చేయాలని,ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు తక్షణమే విడుదల చేసి పేద విద్యార్థుల ఉన్నత విద్యను ప్రోత్సహించాలని లేనిపక్షంలో తగు మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని అన్నారు. ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ మాదిరి బీసీ సబ్ ప్లాన్ చట్టాన్ని తీసుకొచ్చి నిధుల వినియోగానికి చట్టబద్ధ రక్షణ కల్పించాలని పేద విద్యార్థులకు విద్యను దూరం కాకుండా ఉండేందుకు పెండింగ్ ఫీజు ఇవ్వాలని బీసీలకు సముచిత ప్రాధాన్యత దక్కడం లేదని బీసీల ఆర్థిక, విద్య,రాజకీయం సాధికారతకు ప్రత్యేక కార్యాచరణతో ముందుకెళ్లాల్సిన అవసరం ఉన్నదని బీసీ యువతకు విద్యా ఉపాధి అవకాశాలు కల్పనకు ప్రత్యేక విధానాలు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల సిపిఐ కార్యదర్శి రచ్చ కిషన్, సైదమ్మ,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలి: సర్పంచ్ ఎంగే నరేష్



**సిద్దిపేట జిల్లా, నంగునూరు,ప్రజావాణి జూన్ 5:** ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని నంగునూరు మండలం గట్లమల్యాల గ్రామంలో శుక్రవారం సర్పంచ్ ఎంగే నరేష్ ఆధ్వర్యంలో ఘనంగా మొక్కల నాటే కార్యక్రమం నిర్వహించారు. గ్రామ పరిసరాల్లో వివిధ రకాల నీడనిచ్చే, ఫలవృక్ష మొక్కలను నాటి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు కృషి చేశారు.
ఈ సందర్భంగా సర్పంచ్ ఎంగే నరేష్ మాట్లాడుతూ, పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో చెట్ల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. పెరుగుతున్న కాలుష్యం, వాతావరణ మార్పుల ప్రభావాన్ని తగ్గించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. మొక్కలు నాటడమే కాకుండా వాటిని పెద్ద చెట్లుగా పెంచే బాధ్యత కూడా అందరిపై ఉందన్నారు. పంచాయతీ కార్యదర్శి అనిల్,హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు రమేష్ మాట్లాడుతూ విద్యార్థుల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించడం అవసరమన్నారు. పాఠశాలలు,ప్రభుత్వ కార్యాలయాలు,గ్రామంలోని ఖాళీ ప్రదేశాల్లో విస్తృతంగా మొక్కలు నాటాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు రంగు లక్ష్మి, మంగళారపు స్వరూప, మంగళారపు రమ, నోముల రవీందర్, లోకటి సత్తయ్య, బత్తుల కనకయ్య, ఉపాధ్యాయులు అశోక్, లింగం, రాములు, అఫ్రజ్, దత్తాత్రేయ, విజయ్ కుమార్, రామస్వామి, అంగన్వాడీ టీచర్లు అనుమాస్ రమ, నిర్మల, సీఏలు రేణుక, లక్ష్మి, కారోబార్ రవీందర్, పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు. గ్రామస్తులు మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు కట్టుబడి ఉంటామని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది.

# ముఖ్యమంత్రి పర్యటనను జయప్రదం చేయండి

● డీసీసీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్
● పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు





**మేడిపల్లి జూన్ 05 ( మన ప్రజావాణి)** ఈ నెల 7వ తేదీన ఉప్పల్ బగాయత్‌లో రూ.99 కోట్ల వ్యయంతో నిర్మించనున్న మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ నూతన కార్యాలయ భవన నిర్మాణానికి భూమి పూజ, పలు అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమానికి విచ్చేస్తున్న ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి పర్యటనను విజయవంతం చేయాలని మేడ్చల్-- మల్కాజిగిరి డీసీసీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా శుక్రవారం ఉప్పల్ బగాయత్‌లో జరుగుతున్న ఏర్పాట్లను డీసీసీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్,బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్,బోడుప్పల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోగుల నరసింహా రెడ్డితో కలిసి పరిశీలించారు. కార్యక్రమానికి సంబంధించిన వేదిక,ప్రజా సౌకర్యాలు, పార్కింగ్,భద్రతా ఏర్పాట్లు, ఇతర ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా తోటకూర వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మల్కాజిగిరి నియోజకవర్గం అభివృద్ధి దిశగా వేగంగా అడుగులు వేస్తోందని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి పనులను వేగవంతం చేస్తోందని తెలిపారు. మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ మాట్లాడుతూ గతంలో ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులకు కాంగ్రెస్ ప్రభుత్వం పరిష్కారం చూపుతోందని, నూతన మేడ్చల్ మల్కాజిగిరి మున్సిపల్ భవనం నిర్మాణం ద్వారా ప్రజలకు మరింత మెరుగైన పరిపాలనా సేవలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. బోడుప్పల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోగుల నర్సింహ్మారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయడానికి కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. బోడుప్పల్,పీర్జాదిగూడ, మల్కాజిగిరి ప్రాంతాల ప్రజలు ఈ అభివృద్ధి కార్యక్రమానికి తరలివచ్చి కాంగ్రెస్ ప్రభుత్వానికి మద్దతు తెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి విశ్వం గుప్త,మాజీ కార్పొరేటర్లు బొమ్మక్ కళ్యాణ్ కుమార్,బింగి జంగయ్య యాదవ్,సుమన్ నాయక్,కుంభం కిరణ్ కుమార్ రెడ్డి, మూడు చింతపల్లి మార్కెట్ చైర్మన్ నర్సింహులు యాదవ్, గుండ్ల పోచంపల్లి మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్, నాయకులు హరినాథ్ రెడ్డి,పోన్నం తరుణ్ గౌడ్, దానగళ్ళ యాదగిరి,పోగుల దిలీప్ రెడ్డి,యాదగిరి, గుర్రాల వెంకటేష్ యాదవ్,పులకండ్ల జంగారెడ్డి, వీరాచారి, నాయకులు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పలాస తహసిల్దార్ బాధ్యతలు చేపట్టిన బి. శ్రీదేవి..

■ ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన తాసిల్దార్. బి.శ్రీదేవి
■ ఇప్పటి వరకు విధులు నిర్వహించిన తాసిల్దార్ కళ్యాణ్ చక్రవర్తి బదిలీ అయ్యారు..
■ పలాస తహసిల్దార్ గా బాధ్యతలు చేపట్టిన బి.శ్రీదేవి.





**పలాస ప్రజావాణి ప్రతినిధి** ఇప్పటివరకు విధులు నిర్వహిస్తున్న తహసిల్దార్ కళ్యాణ చక్రవర్తి బదిలీ అయ్యారు. కల్యాణ చక్రవర్తి సుమారు మూడు సంవత్సరాలుగా. పలాస తహసీల్దారుగా విధులు నిర్వహించారూ.. కొత్తగా వచ్చిన తాసిల్దార్ బి .శ్రీదేవి పదోన్నతపై పలాస తహ సిల్దార్ గాఇక్కడ పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా కొత్తగా పదవీ బాధ్యతలు చేపట్టిన తహసిల్దార్ బి శ్రీదేవి పలాస ఎమ్మెల్యే గౌతు శిరీషను. మర్యాదపూర్వకంగా కలిశారు.. ఈ సందర్భంగా తాసిల్దార్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగస్తులు కొత్త గా వచ్చినా తహ సిల్దార్ కు పూల బొక్కిలతో ఆహ్వానం పలికారు..

# ఆపదలో ఉన్న మిత్రురాలికి అండగా పెద్దకోడెపాక 95-96 బ్యాచ్ విద్యార్థులు



**ప్రజావాణిశాయంపేట:** మండలంలోని పెద్దకోడెపాక జెడ్పీహెచ్ఎస్ పాఠశాల 1995-96 పదవ తరగతి బ్యాచ్ విద్యార్థులు. తోటి మిత్రురాలు గోరంటల రమాదేవి భర్త, శాయంపేట వాస్తవ్యులు సామల రఘు అకాల మరణం ఆ కుటుంబంలో తీరని విషాదాన్ని నింపగా, ముగ్గురు కుమార్తెలతో ఒంటరైన ఆమెకు ఈ మిత్రబృందం కొండంత అండగా నిలిచింది. ప్రార్థించే పెదవుల కంటే సాయం చేసే చేతులే మిన్న' అని నమ్మే ఈ మిత్రులు, రమాదేవి కుటుంబానికి 17 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేసి తమ గొప్ప మనసును చాటుకున్నారు. కేవలం ఈ ఒక్క సందర్భమే కాకుండా,గత రెండేళ్లుగా తమ బ్యాచ్‌లోని మిత్రులకు ఏ ఆపద ఎదురైనా 'మేమున్నాం' అంటూ ఆత్మీయ హస్తాన్ని అందిస్తూ వస్తున్నారు. ఈ కార్యక్రమంలో కోగిల బిక్షపతి, బుస్స శ్రీనివాస్, ఐలి సురేందర్, ఫైండ్ల లక్ష్మీపతి, డి. సంజీవరావు, ఫైండ్ల శంకర్, అన్న మహేందర్ పాల్గొని సహచర మిత్రురాలికి ధైర్యాన్ని అందించారు. స్నేహబంధానికి సమయం, దూరం అడ్డుకాదని, కష్టాల్లో ఉన్న మిత్రులను ఆదుకోవడమే నిజమైన స్నేహమని ఈ బృందం నిరూపించింది. ఈ స్ఫూర్తిదాయకమైన కార్యక్రమంపై స్థానికులు ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు.

# పందిల్లపల్లిలో పోలీసుల అవగాహన కార్యక్రమం



**మన ప్రజావాణి చౌడేపల్లి, జూన్ 5** మండలంలోని పందిల్లపల్లి గ్రామాన్ని స్థానిక పోలీసులు సందర్శించి గ్రామ ప్రజలతో మమేకమై పలు సామాజిక అంశాలపై అవగాహన కల్పించారు. గ్రామంలో గంజాయి, పేకాట, కోడిపందాలు వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు ఎవరైనా పాల్పడుతున్నట్లు తెలిసిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. గంజాయికి బానిసలైన వారు, పేకాట లేదా కోడిపందాలకు అలవాటుపడిన వ్యక్తుల గురించి సమాచారం అందించినట్లయితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే మహిళలు, యువతులు, ఆడపిల్లల పట్ల అసభ్యంగా ప్రవర్తించే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని, వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్లు ధరించాలని ప్రజలకు సూచించారు. ట్రాఫిక్ నిబంధనలను పాటించడం ద్వారా ప్రాణనష్టం, ప్రమాదాలను నివారించవచ్చని వివరించారు. గ్రామస్తులు చట్టవిరుద్ధ కార్యకలాపాల నిర్మూలనకు పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పాల్గొని పోలీసుల సూచనలను శ్రద్ధగా విన్నారు.

# మంత్రి ఇలాక లో మహిళా కార్మికుల అరణ్య రోదన

- మహిళ కార్మికులను హీనాతి హీనంగా చూస్తున్న ఆర్టీసీ డిఎం.
- మంథనిలో వీరి గురించి పట్టించుకునే నాదుడే లేడు.
- ఆర్టీసీ డిఎం పై చర్యలు తీసుకోవాలని ప్రజాసంఘాల డిమాండ్





**మంథని నియోజక వర్గం, జూన్ 5, ప్రజావాణి:** మంథని ఆర్టీసీలో పని చేస్తున్న దళిత మహిళ కార్మికుల పట్ల ఆర్టీసి డీఎం అనుసరిస్తున్న నియంత వైఖరిని నిరసిస్తూ శుక్రవారం మంథని బస్టాండ్ గేటు ముందు స్వీపింగ్ కార్మికులు చిప్ప చేత పట్టుకొని ధర్నా నిర్వహించి ప్రయాణికుల నుండి భిక్షాటన చేశారు. ఈ నిరసన కార్యక్రమానికి ప్రజా సంఘాల నాయకులు మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్ మాట్లాడుతూ ఆర్టీసీ బస్టాండ్ లో పనిచేస్తున్న దళిత మహిళ కార్మికుల పట్ల వివక్షత చూపుతూ డీఎం నియంతల వ్యవరిస్తున్నాడని అన్నారు. కార్మికులను ఇష్టాను రీతిలో తొలగిస్తూ ఇష్టాను రీతిలో తీసుకుంటున్నాడని విమర్శించారు. అంత్య పుష్కరాల సందర్భంగా ఒక కార్మికురాలును విధుల్లోకి తీసుకొని పారిశుద్ధ్య పనులు చేయించుకొని పుష్కరాలు పూర్తికాగానే విధుల నుండి తొలగించారని అన్నారు. కార్మికులను ఎందుకు తొలగించారని అడిగితే డిఎం, కాంట్రాక్టర్ ఒకరి మీద ఒకరు నెట్టి వేసుకొని కార్మికుల మధ్యన చిచ్చురేపి కార్మికుల గొడవలకు కారణమవుతున్నారని విమర్శించారు. దళిత మహిళా కార్మికులు తమ గోడు వెళ్ళబుచుకుందామని డిఎం గారి వద్దకు వెళితే కనీసం కలవనీయకుండా తమ సిబ్బందితో దళిత మహిళా కార్మికులను గేటు బయటకు గెంటేశాడని అన్నారు బస్టాండ్ అభివృద్ధి పేరిట లక్షలాది రూపాయలను ఖర్చు పెడుతున్న ప్రభుత్వం అదే బస్టాండ్ లో పని చేస్తున్న పారిశుద్ధ కార్మికులను తొలగించడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. మంత్రి ఇలాక లో దళిత మహిళా కార్మికులు అరణ్య రోదన ఎదురుకోవడం దౌర్భాగ్యం అని అన్నారు. మంథని ఆర్టీసీ డిపోలో అనేక అవినీతి ఆక్రమాలు చోటు చేసుకుంటున్నాయని ఆరోపించారు. ఈ విషయంపై మంత్రి వెంటనే స్పందించి సమస్యకు పరిష్కార మార్గం చూపాలని, అలాగే ఆర్టీసీ ఉన్నతాధికారులు డిపోలో జరుగుతున్న పరిణామాలపై సమగ్రమైన విచారణ జరిపి ఆర్టీసీ డిఎం పై చర్యలు తీసుకొని తొలగించిన కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆర్ల సందీప్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గొర్రెంకల సురేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎల్పుల సురేష్, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మంథని లింగయ్య పాల్గొన్నారు.

# తడి చెత్త - పొడి చెత్త వేరు చేయాలి.. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలి: గౌడిచెర్ల సర్పంచ్



**సంగారెడ్డి మన సమగ్ర ప్రజావాణి జూన్:05** సంగారెడ్డి మండలంలోని గౌడిచెర్ల గ్రామంలో తడి చెత్త, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి గ్రామ పరిశుభ్రతను కాపాడే లక్ష్యంతో శుక్రవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ అధ్యక్షత వహించగా, గ్రామ పంచాయతీ సిబ్బంది, వార్డు సభ్యులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. తడి చెత్త, పొడి చెత్తను వేరు చేయడం ద్వారా చెత్త నిర్వహణ సులభతరం అవుతుందని, పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించడంతో పాటు గ్రామంలో ఆరోగ్యకరమైన వాతావరణం నెలకొంటుందని తెలిపారు. ప్రతి ఇంటి వద్ద రెండు చెత్త బుట్టలను ఏర్పాటు చేసి తడి చెత్తను ఒకదానిలో, పొడి చెత్తను మరోదానిలో వేయాలని గ్రామ ప్రజలకు సూచించారు మన గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకుందాం.. మన ఆరోగ్యాన్ని మనమే కాపాడుకుందాం. మన కుటుంబ సభ్యులను, చుట్టుపక్కల వారిని, గ్రామాన్ని వ్యాధుల బారిన పడకుండా రక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత. పరిశుభ్రమైన గ్రామమే ఆరోగ్యకరమైన గ్రామానికి నాంది" అని ఆయన పేర్కొన్నారు గ్రామంలో ఎక్కడపడితే అక్కడ చెత్త వేయకుండా నిర్దేశించిన ప్రదేశాల్లోనే వేయాలని, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని, పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. గ్రామ అభివృద్ధి, పరిశుభ్రత కోసం ప్రజలు సహకరించాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో గ్రామ , సర్పంచ్,పంచాయతీ కార్యదర్శి వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు మరియు గ్రామస్థులు పాల్గొని పరిశుభ్ర గ్రామ నిర్మాణానికి తమ వంతు సహకారం అందిస్తామని ప్రతిజ్ఞ చేశారు. గ్రామంలో స్వచ్ఛతను పెంపొందించేందుకు ఇటువంటి అవగాహన కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తామని తెలిపారు

# చేయి చేయి కలుపుదాం... ప్రతి ఒక్కరం మొక్కలను నాటుదాం....

- పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత
- చెంగిచెర్లలో మొక్కలు నాటిన బిజెపి నేతలు





**మేడిపల్లి జూన్ 06, (మన ప్రజావాణి)** అంతర్జాతీయ పర్యావరణం దినోత్సవం సందర్భంగా మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ చెంగిచెర్ల డివిజన్ పరిధిలో ఉన్న శివ శక్తి నగర్లో సెలెస్టే ఇంటర్నేషనల్ స్కూల్ ఆవరణంలో బిజెపి చెంగిచెర్ల డివిజన్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం జరిగింది.మన పర్యావరణన్ని పరిరక్షిద్దాం భవిష్యత్ తరాలను ను కాపాడుకుందాం అనే నినాదంతో ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని నేతలు పిలుపునిచ్చారు.రోజురోజు జనాభా పెరగడంతో నగరాలన్నీ కాంక్రీట్ జంగల్ జంగల్ గా మారి పర్యావరణ మార్పులు సంభవించడం అకాల వర్షాలు,అతివృష్టి అనావృష్టి వంటి ప్రకృతి వైపరీత్యాలు సంభవిస్తానాయని, మొక్కలను విరివిగా పెంచడం ఒక్కటే దానికి సరైన మార్గమని, ప్రతి ఒక్కరు విధిగా మొక్కలు నాటి సంరక్షించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ఏర్పుల మహేష్ ,ప్రధాన కార్యదర్శి తుప్పత్ ఆనంద్,కన్వీనర్ బజ్జూరి శ్రీనివాస్ గుప్తా,సెక్రటరీ విజయ,సతీష్,వేణు,కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# సుందిల్లలో ఘనంగా వన మహోత్సవం

- అమ్మ పేరిట ఒక మొక్కలు నాటిన ప్రజాప్రతినిధులు.



**రామగిరి,మన సమగ్ర ప్రజావాణి జూన్ 05**రామగిరి మండలం సుందిల్ల గ్రామంలో అమ్మ పేరిట పచ్చని సంకల్పం అనే నినాదంతో రామగిరి మండలం సుందిల్ల గ్రామంలో వనమహోత్సవ కార్యక్రమం అత్యంత వైభవంగా ప్రారంభమైంది. ఏక్ పేడ్ మా కే నామ్ అమ్మ పేరిట ఒక మొక్క అనే పిలుపులో భాగంగా గ్రామంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రజాప్రతినిధులు,నాయకులు ఘనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ముస్కుల నరేందర్ రెడ్డి,లక్ష్మీనరసింహ స్వామి ఆలయ చైర్మన్ కొరకొప్పుల సత్యనారాయణ గౌడ్,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గర్రెపల్లి ప్రవీణ్ గౌడ్,ఉప సర్పంచ్ జనగామ సదానందం పాల్గొని ఉమ్మడిగా మొక్కలు నాటి పచ్చని ఉద్యమానికి శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, మనకు జన్మనిచ్చిన అమ్మను గౌరవిస్తూ,మనకు ప్రాణవాయువును ఇచ్చే ప్రకృతి అమ్మను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ వంతుగా కనీసం ఒక మొక్కనైనా నాటి, దానిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. వనమహోత్సవం కేవలం ఒక్కరోజు కార్యక్రమం కాదని, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలిని, పచ్చని పర్యావరణాన్ని అందించే గొప్ప సంకల్పం అని అన్నారు. గ్రామస్తులు సైతం పెద్ద సంఖ్యలో పాల్గొని మొక్కలు నాటారు.ఈ పచ్చని కార్యక్రమంతో సుందిల్ల గ్రామం మరింత పచ్చదనంతో కళకళలాడనుంది.

# తెలంగాణ కుమ్మరుల సంఘం రాష్ట్ర యూత్ కార్యదర్శిగా హన్మంతు రాజు...



**రాయపోల్.జూన్.05.**తెలంగాణ రాష్ట్ర కుమ్మరుల సంఘం రాష్ట్ర యూత్ కార్యదర్శిగా సిద్ధిపేట జిల్లా రాయపోల్ మండల కేంద్రం ఉప సర్పంచ్ హన్మంతు రాజును నియమిస్తూ రాష్ట్ర కో ఆర్డినేటర్ అమరవాది సారంగపాణి.రాష్ట్ర కన్వీనర్ ఏనుగుతల యాదగిరి శుక్రవారం ఉత్తర్వులు జారీచేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర కుమ్మరుల సంఘం యూత్ కార్యదర్శిగా నియమితులైన హన్మంతు రాజు విలేకరులతో మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి రాష్ట్ర యూత్ కార్యదర్శిగా బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర రాష్ట్ర వ్యవస్థపకులు.ఆకారం మోహన్ కు. అయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుమ్మరుల న్యాయమైన హక్కుల సాధన కోసం అందుబాటులో ఉండి కృషి చేస్తామని పేర్కొన్నారు. విద్యా ఉద్యోగ . రాజకీయ రంగాల్లో కుమ్మరులకు తగిన ప్రాధాన్యత కల్పించే విధంగా ప్రభుత్వంతో కొట్లాడుతామని స్పష్టం చేశారు. అన్ని రంగాల్లో వెనుకబాటుకు గురవుతున్న కుమ్మరులను చైతన్యం చేసి గ్రామ గ్రామాన యూత్ కమిటీలు వేసి చైతన్యం చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతామన్నారు. ఇందుకు ఆయా గ్రామాల కుమ్మరుల సహాయ సహకారాలతో తమకు న్యాయమైన హక్కుల వాట కోసం అందరిని చేతనం చేసి ముందుకు సాగుతామని పేర్కొన్నారు. చిన్న వయసులో తనకు రాష్ట్ర యూత్ కమిటీలో పదవి రావడం ఎంతో సంతోషంగా ఉందని. అదే స్ఫూర్తితో హక్కుల సాధన కోసం ఉద్యమిస్తామని పేర్కొన్నారు.

# జహీరాబాద్ మున్సిపల్ కమిషనర్మర్యాదపూర్వకంగా కలిసిన టీవైజేఏఫ్ నాయకులు



**జహీరాబాద్ మన సమగ్ర ప్రజావాణి జూన్ :05** జహీరాబాద్ మున్సిపల్ కమిషనర్ గా నూతనంగా వచ్చిన ప్రభాకర్ రావు మర్యాదపూర్వకంగా కలిసిన టీవైజేఎఫ్ నాయకులు తెలంగాణ యూత్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీజీఫ్) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ జితేందర్ రావు తనుగుల గారి ఆదేశాల మేరకు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మహబూబ్ ఆధ్వర్యంలో టీవైజేఎఫ్ ప్రతినిధి బృందం జహీరాబాద్ మున్సిపల్ కమిషనర్ గా నూతనంగా వచ్చిన ప్రభాకర్ రావు మర్యాదపూర్వకంగా కలిసి ప శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో టీవైజేఎఫ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ జగత్ కృష్ణ, రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ మహమ్మద్ నయమతుల్లా, సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఆకాష్, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు

# వాస్తు గృహగణితామృతం పుస్తకావిష్కరణ



**చెన్నారావుపేట జూన్ 05 ప్రజావాణి** వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం కోనాపురం శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శుక్రవారం ప్రముఖ యువ పండితులు, ఆలయ అర్చకులు కసివోజ్జల శివకృష్ణాచార్యులు రచించిన వాస్తు గృహగణితామృతం గ్రంథాన్ని ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ప్రముఖ వేద పండితులు కారెంపూడి కృష్ణమూర్తి, ఆకోజు రామాచార్యులు, శ్రీ రామోజు బ్రహ్మచారి, స్థానిక సర్పంచ్ మైదం రాకేష్, ఉప సర్పంచ్ మండల నరసింహారావు తదితరులు పాల్గొని పుస్తకాన్ని ఆవిష్కరించి తొలి ప్రతిని దైవ సన్నిధిలో ఉంచి పూజలు చేశారు.?ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. రచయిత ఐదేళ్ల పాటు శ్రమించి, సామాన్యులకు సైతం అర్థమయ్యేలా సరళమైన రీతిలో సాంప్రదాయ వాస్తు నియమాలు, గృహ నిర్మాణ గణితాన్ని ఈ పుస్తకంలో పొందుపరిచారని కొనియాడారు. ఇంత చిన్న వయసులోనే శాస్త్రంపై పట్టు సాధించి సమాజానికి ఉపయోగపడే ప్రామాణిక గ్రంథాన్ని రాయడం శివకృష్ణాచార్యుల అంకితభావానికి నిదర్శనమని ప్రశంసించారు. అనంతరం రచయితను వేద పండితులు, గ్రామ పెద్దలు శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, భక్తులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైలం దేవస్థానంలోని ఊయలసేవ



**నంద్యాల జిల్లా శ్రీశైలం జూన్5 ( ప్రజావాణి)** లోకకల్యాణం కోసం దేవస్థానం ఈ రోజు (05.06.2026 ) సాయంత్రం శ్రీస్వామి అమ్మవార్లకు ఊయలసేవను నిర్వహించనున్నది .ప్రతి శుక్రవారం రోజు మరియు పౌర్ణమి, మూలానక్షత్రం రోజులలో ఈ ఊయలసేవ జరిపించబడుతోంది.ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠిస్తారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతిపూజ జరిపించబడుతుంది.అనంతరం ఊయలలో వేంచేబు చేయించిన శ్రీస్వామిఅమ్మవార్లకు శాస్త్రోక్తంగా షోడశోపచార పూజ జరిపించబడుతుంది. తరువాత చివరగా ఊయలసేవ నిర్వహించబడుతుంది.ఊయలసేవను పురస్కరించుకుని శ్రీస్వామిఅమ్మవార్లకు విశేషంగా పుష్పాలంకరణ, పుష్పార్చనలు జరిపించబడుతాయి.. పుష్పాలంకరణకు గాను పలుపుష్పాలు వినియోగించడం జరుగుతుంది.

# నంద్యాల జిల్లా శ్రీశైలం ఇష్టకామేశ్వరి గుడికి పోయే భక్తులకి ఇబ్బందులు కలవకుండా టికెట్స్ పెంచాలి



**(నంద్యాల జిల్లా శ్రీశైలం జూన్ 5 ప్రజావాణి)** శ్రీశైలం దేవస్థానంలోని జనసేన రాష్ట్ర జనరల్ సెక్రెటరీ ప్రవీణ్ కుమార్ మత్స్యకార వికాసఅభివృద్ధి మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బెస్త కార్పొరేషన్ డైరెక్టర్ కరి మద్దల భాస్కరరావు శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్లను దర్శించుకొని అటవీ శాఖకు సంబంధించిన విషయాలు ఇష్టకామేశ్వరి టికెట్ల విషయంలో టికెట్లు పెంచాలని మరియు భక్తుల సదుపాయాలు ఏర్పాటు చేయాలని శ్రీశైలం దేవస్థానానికి వచ్చిన భక్తులు భ్రమరాంబ అమ్మవారిని మరియు ఇష్టకామేశ్వరి దేవి అడవిలో ఉన్న 15 కిలోమీటర్ల దూరంలో ఉన్న గుడి కి పోవుటకు దర్శనం కొరకు టికెట్స్ పెంచాలని ఆందోళన చెందుతున్నారు ఈ విషయంలో హిందూ సంఘాలు కూడా కోరుతున్నాయి ముఖ్యంగా అఖిలభారత హిందూ ఫెడరేషన్ నాయకులు కోరడం జరిగింది ఇదేగాక అటవీశాఖ సంబంధించిన దోర్నాల శిఖరం కొర్రపోల్ బయలు రూటి చెక్పోస్టులను వలన శ్రీశైలం వచ్చే భక్తులకు ఇబ్బంది కలుగుతుంది టైం రాత్రి పది గంటల దాకా ఉదయం 5 గంటలకు పర్మిషన్ ఇవ్వాలని హిందూ సంఘాల నాయకులు కోరడమైనదిం

# పలు అభివృద్ధి కార్యక్రమానికి విచ్చేసిన టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ గౌడ్ కు ఘనంగా సన్మానం

- మంత్రి పొన్నం ఎమ్మెల్యే సత్యం కాంగ్రెస్ నాయకులు
- ప్రణవ్ బాబుదేశిని కోటి

**జమ్మికుంట జూన్ 5 ( ప్రజావాణి)**కరీంనగర్ లో పలు అభివృద్ధి కార్యక్రమానికి విచ్చేసిన టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ గౌడ్ ని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పోన్నం ప్రభాకర్ ని మానకొండూర్ శాసనసభ్యులు సత్యనారాయణ ని హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ వోడితల ప్రణవ్ బాబు కు స్వాగతం తెలుపుతూ శాలువాలతో సత్కరించిన దేశిని కోటి తదితరులు పాల్గొన్నారు

# కూనంనేనికి స్కావెంజర్ల మెమోరండం

**చెన్నారావుపేట జూన్ 05 ప్రజావాణి:** చెన్నారావుపేట మండలంతో పాటు పలు మండలాల ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల (స్కావెంజర్స్)సమస్యలను పరిష్కరించి, కనీస వేతనం అమలు చేయాలని ఏఐటీయూసీ అనుబంధ స్కావెంజర్స్ వరంగల్ జిల్లా సమితి



ప్రతినిధులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం ఎంఎల్ఏ కూనంనేని సాంబశివరావుకు వారు ఒక మెమోరండం సమర్పించారు. తమ న్యాయమైన సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, పరిష్కారమయ్యేలా చొరవ చూపాలని వారు ఈ సందర్భంగా ఎమ్మెల్యేను కోరారు. కార్మికులకు అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు.

# మామిడికాయలు కోసూ విద్యుత్ తీగ తగిలి వ్యక్తి మృతి

**తవణంపల్లి మే 5 ప్రజావాణి:** విద్యుత్ తీగ తగిలి వ్యక్తి మృతి చెందినట్లు తవణంపల్లి ఎస్సై రమేష్ బాబు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన కథనం మేరకు తవణంపల్లి మండలం కట్టకింద పల్లి గ్రామానికి చెందిన గుర్రప్ప (55) అనే వ్యక్తి జయచంద్ర అనే వ్యక్తి యొక్క తోటలో రమేష్ అనే మరో వ్యక్తితో కలిసి మామిడి చెట్టు ఎక్కి మామిడికాయలు కోస్తూ ఉండగా విద్యుత్ తీగ తగిలి గుర్రప్ప చెట్టు పైనుండి కిందకు పడ్డాడు. పక్కనే మామిడికాయలు కోస్తున్న రమేష్ అనే వ్యక్తి కూడా చెట్టుపైనుండి కిందపడ్డాడు. క్షతగాత్రులు ఇద్దరినీ స్థానికులు అరగొండ అపోలో ఆసుపత్రికి తరలించగా మార్గమధ్యమంలో గుర్రప్ప మృతి చెందినట్లు అపోలో వైద్యులు నిర్ధారించారు. ఈ ఘటన పైన గుర్రప్ప భార్య జ్యోతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తవణంపల్లి ఎస్సై రమేష్ బాబు తెలిపారు.

## సుదీర్ఘ కాలం తరవాత వైష్ణవ్ తేజ్ మూవీకి ఓకే



'ఉప్పెన' సినిమాతో టాలీవుడ్‌లోకి బ్లాక్‌బస్టర్ ఎంట్రీ ఇచ్చిన మెగా హీరో పంజా వైష్ణవ్ తేజ్, గత కొంతకాలంగా ఆశించిన స్థాయిలో విజయాలు లేకపోవడంతో తన తదుపరి ప్రాజెక్ట్ విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. సాలిడ్ హిట్‌తో మళ్లీ ట్రాక్‌లోకి ఎక్కాలనే పట్టుదలతో ఉన్న ఈ యంగ్ హీరో, కథల ఎంపిక కోసం గత మూడు సంవత్సరాలలో ఏకంగా 100కు పైగా స్క్రిప్ట్‌లను తిరస్కరించినట్లు ఇండస్ట్రీ వర్గాల్లో గట్టి టాక్ నడుస్తోంది. అయితే ఎట్టకేలకు ఈ సుదీర్ఘ నిరీక్షణకు తెరదించుతూ వైష్ణవ్ తేజ్ తన తదుపరి సినిమాను అధికారికంగా ఖరారు చేశారు. యువ దర్శకుడు మహేష్ ఎస్ చెప్పిన ఒక కథ ఈ యంగ్ హీరోను ఎంతగానో ఆకట్టుకోవడంతో ఆయన వెంటనే ఈ ప్రాజెక్ట్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తుంది. గతంలో సుధీర్ బాబు హీరోగా వచ్చిన 'హంట్' చిత్రానికి మహేష్ ఎస్ దర్శకత్వం వహించిన సంగతి తెలిసిందే. టాలీవుడ్‌లో వరుస క్రేజీ చిత్రాలను నిర్మిస్తున్న ప్రముఖ నిర్మాణ సంస్థ ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ ఈ సినిమాను భారీ బ్జడెట్‌తో నిర్మించనుంది. ప్రస్తుతం ఈ సినిమాకు సంబంధించిన ప్రీ-ప్రొడక్షన్ పనులు హైదరాబాద్‌లో శరవేగంగా జరుగుతున్నాయి. వచ్చే నెలలో ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌కు సంబంధించిన అధికారిక ప్రకటనతో పాటు మిగిలిన నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలను చిత్ర యూనిట్ వెల్లడించనుంది. ఆ వెంటనే సినిమా రెగ్యులర్ షూటింగ్‌ను కూడా ప్రారంభించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. సుదీర్ఘ విరామం తర్వాత ఎంతో ఆలోచించి వైష్ణవ్ తేజ్ ఓకే చేసిన ప్రాజెక్ట్ కావడంతో మెగా అభిమానుల్లో ఈ సినిమాపై అప్పుడే భారీ అంచనాలు నెలకొన్నాయి.

------------



## దూత వెబ్ సీరిస్‌కు నిర్మాతగా నాగచైతన్య

'దూత' వెబ్‌సిరీస్‌తో తొలి ప్రయత్నంలోనే విజయాన్ని అందుకున్నారు నటుడు నాగచైతన్య. ఇప్పుడు ఈ హిట్ సిరీస్‌కు సీక్వెల్ సిద్ధమవుతోంది. శుక్రవారం పూజా కార్యక్రమాలు జరగ్గా.. నాగార్జున క్లాప్ కొట్టి దీన్ని ప్రారంభించారు. ఈ సీక్వెల్‌కు నాగచైతన్య నిర్మాతగా వ్యవహరించనుండటం విశేషం. 'దూత సెకండ్ చాప్టర్‌లో నిర్మాతగా నా తొలి అడుగు' అంటూ నాగచైతన్య ఫొటోలు పంచుకున్నారు. మరోసారి మ్యాజిక్ చూడడానికి సిద్ధంగా ఉండాలని కోరారు. విక్రమ్ కె. కుమార్ దర్శకత్వంలో రూపొందిన 'దూత'.. 2023 డిసెంబరు 1న 'అమెజాన్ ప్రైమ్ వీడియో'లో విడుదలై పలు రికార్డులు సొంతం చేసుకుంది. ఈ హారర్ మిస్టరీ థ్రిల్లర్‌లో జర్నలిస్టు సాగర్ వర్మ అవధూరిగా నాగచైతన్య ఆకట్టుకున్నారు.




## జూలైలో విడుదల కానున్న ది ఇండియా స్టోరీ

భారతదేశంలో జరిగిన కొన్ని నమ్మలేని సంచలన నిజాల ఆధారంగా తెరకెక్కుతున్న మోస్ట్ అవేటెడ్ అండ్ హార్డ్ హిట్టింగ్ మూవీ 'ది ఇండియా స్టోరీ'. 'స్లో పాయిజన్ ఇన్ ప్రోగ్రెస్' అనే పవర్‌ఫుల్ ట్యాగ్‌లైన్‌తో వస్తున్న ఈ చిత్రంలో కాజల్ అగర్వాల్ ప్రధాన పాత్రలో నటిస్తుండగా, శ్రేయాస్ తల్పాడే కీలక పాత్రలో నటిస్తున్నాడు. సాగర్ బీ దేశ్‌పాండే దర్శకత్వం వహిస్తున్నాడు. తాజాగా ఈ సినిమా విడుదల తేదీతో పాటు టీజర్‌ను విడుదల చేసింది చిత్రబృందం. ఈ చిత్రం జూలై 24న ప్రపంచవ్యాప్తంగా భారీ ఎత్తున థియేటర్లలో విడుదల కానుంది. దేశవ్యాప్తంగా ఉన్న సినిమా ప్రియులను ఆకట్టుకునేలా ఈ చిత్రాన్ని హిందీ, తమిళం మరియు తెలుగు భాషల్లో ఒకేసారి ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారు. ఇక టీజర్ చూస్తుంటే.. సమాజంలో దాగి ఉన్న అత్యంత దిగ్భ్రాం÷-రతికరమైన నిజాలను, తెరవెనుక జరిగిన పరిణామాలను కళ్లకు కట్టినట్లు చూపించబోతున్నామని చిత్ర యూనిట్ ఈ సందర్భంగా ప్రకటించింది. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా అనౌన్స్‌మెంట్ పోస్టర్ సామాజిక మాధ్యమాల్లో విపరీతమైన ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఒక విలక్షణమైన కథాంశంతో, ప్రేక్షకులను ఆలోచింపజేసే సస్పెన్స్ డ్రామాగా ఈ సినిమాను రూపొందించినట్లు తెలుస్తోంది.



## పెద్దిలో జాన్వీ పాత్రపై విమర్శలు

### సరైన ప్రాధాన్యం లేదంటూ సోషల మీడియా పోస్ట్ జాన్వీ లైక్ కొట్టడంతో మరింత దుమారం

నటి జాన్వీకపూర్ ఒక ఇన్‌స్టా పోస్ట్‌కు చేసిన లైక్ ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. రామ్ చరణ్ హీరోగా బుచ్చిబాబు దర్శకత్వంలో తెరకెక్కిన 'పెద్ది' తాజాగా ప్రేక్షకుల ముందుకువచ్చింది. దీనికి సంబంధించి ఇన్‌స్టాలో ఓ పేజ్ పెట్టిన రివ్యూను జాన్వీకపూర్ లైక్ చేశారు. అయితే ఆ రివ్యూలో జాన్వీకపూర్ పాత్రకు సరైన ప్రాధాన్యం దక్కలేదని రాశారు. 'పెద్ది: భారతీయ సినిమా చరిత్రలో ఒక కథానాయికకి జరిగిన అత్యంత అవమానం' అని హెడ్డింగ్ పెట్టారు. దీన్ని జాన్వీ లైక్ చేయడం ఒక్కసారిగా హాట్ టాపిక్‌గా మారింది. తన పాత్రకు ప్రాధాన్యం దక్కలేదని జాన్వీ స్వయంగా సమర్థించారని కొందరు అంటుంటే.. పొరపాటున కొట్టి ఉంటారని మరికొందరు భావిస్తున్నారు. ఈ వార్తలు రావడంతో జాన్వీ ఆ పోస్ట్‌ను అన్‌లైక్ చేశారు. అయితే ఈలోపే దీనికి సంబంధించిన స్క్రీన్‌షాట్‌లు నెట్టింట ప్రత్యక్షమయ్యాయి. రూ.350 కోట్ల భారీ బ్జడెట్‌తో తెరకెక్కిన ఈ చిత్రంలో జాన్వీకపూర్ 'అచ్చియమ్మ' పాత్రలో కనిపించిన విషయం తెలిసిందే. ఇక భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ సినిమా తొలిరోజు కలెక్షన్లలో జోరు చూపించింది. మొదటి రోజు ప్రీమియర్స్‌తో కలిపి రూ.135 కోట్లు వసూలు చేసింది.

## జననాగన్ మూవీ రిలీజ్ వ్యవహారం

### థియేట్రికల్ ఒప్పందాలు రద్దు చేసుకున్నట్లు వార్తలు




ఈ ఏడాది ప్రారంభం నుంచి వార్తల్లో ఉన్న చిత్రం 'జననాయగన్'. తమిళనాడు ముఖ్యమంత్రి, అగ్ర కథానాయకుడు విజయ్ చివరి సినిమాగా రూపొందిన 'జననాయగన్' సెన్సార్ కారణంగా ఆగిపోయిన విషయం తెలిసిందే. తాజాగా దీనికి సంబంధించిన ఓ వార్త చర్చనీయాంశంగా మారింది. ఈ సినిమాకు సంబంధించిన థియేట్రికల్, నాన్-థియేట్రికల్ డీల్స్ విషయంలో విజయ్ ఒక సంచలన నిర్ణయం తీసుకున్నట్లు కోలీవుడ్‌లో వార్తలు వస్తున్నాయి. జనవరి 9నే 'జననాయగన్' థియేటర్లలోకి రావాల్సిఉంది. అయితే, సెన్సార్ పరమైన కొన్ని ఇబ్బందుల వల్ల చివరి నిమిషంలో వాయిదా పడింది. ఐదు నెలలు గడిచినా ఇప్పటివరకు రిలీజ్ డేట్‌పై ఎలాంటి స్పష్టత రాలేదు. ఇప్పటికే ఈ సినిమా నాన్-థియేట్రికల్ ఒప్పందాలు రద్దయినట్లు తెలుస్తోంది. దీనితోపాటు ఇప్పటివరకు జరిగిన అన్ని థియేట్రికల్ అగ్రిమెంట్లను కూడా రద్దు చేసి, డిస్టిబ్యూటర్లకు అడ్వాన్స్ డబ్బులను తిరిగి ఇచ్చేయాలని విజయ్ నిర్మాతలకు సూచించినట్లు సమాచారం. దీంతో నిర్మాణసంస్థ కేవీఎన్ ప్రొడక్షన్స్ మీటింగ్ ఏర్పాటుచేసినట్లు తెలుస్తోంది. సినిమా విడుదల తేదీ ఖరారైన తర్వాత సొంతంగా రిలీజ్ చేసుకోవాలని విజయ్ సలహా ఇచ్చారట. హెచ్.వినోద్ దర్శకత్వంలో సామాజిక కథాంశంతో రూపొందిన చిత్రం 'జన నాయగన్'. ఈ పొలిటికల్ డ్రామాను కేవీఎన్ ప్రొడక్షన్స్ నిర్మించింది. ఇందులో విజయ్‌కు జోడీగా పూజా హెగ్డే నటించారు. మమితా బైజూ, బాబీ దేవోల్ కీలక పాత్రలు పోషించారు. ఈ చిత్రం తెలుగు హిట్ సినిమా 'భగవంత్ కేసరి' ఆధారంగా రూపొందినట్లు గతంలో వార్తలు వచ్చాయి.

## పెద్ది బాక్సాఫీస్ కలెక్షన్ల సునామీ

### తొలిరోజే రూ.135.36 కోట్లు వసూలు -బాక్సాఫీస్ ఛాంపియన్' అంటూ పోస్టర్ విడుదల

ఆటలోనూ, పోరాటంలోనూ ఛాంపియన్ అనిపించుకున్నాడు 'పెద్ది'. రామ్ చరణ్ హీరోగా బుచ్చిబాబు తెరకెక్కించిన ఈ సినిమా తాజాగా ప్రేక్షకుల ముందుకువచ్చి హిట్‌గా నిలిచింది. పెద్దిగా రామ్ చరణ్ తన నటనతో మెప్పిస్తుండగా.. చాలా రోజుల తర్వాత ఆయన ఖాతాలో హిట్ పడిందంటూ అభిమానులు సంబరాలు చేసుకుంటున్నారు. ఈ సినిమా మొదటి రోజు కలెక్షన్స్‌ను నిర్మాణ సంస్థ తాజాగా వెల్లడించింది. ప్రపంచవ్యాప్తంగా ఫస్ట్‌డే రూ.135.36 కోట్లు వసూలుచేసినట్లు అధికారికంగా ప్రకటించింది. 'బాక్సాఫీస్ ఛాంపియన్' అంటూ పోస్టర్ విడుదల చేసింది. 'పెద్ది' బాక్సాఫీస్ వద్ద తొలిరోజే కలెక్షన్ల సునామి సృష్టించింది. గురువారం ప్రపంచవ్యాప్తంగా అత్యంత భారీ స్థాయిలో విడుదలైన ఈ చిత్రం మొదటి రోజే ఏకంగా రూ. 135.36 కోట్ల గ్రాస్ వసూలు చేసి సరికొత్త రికార్డులను సృష్టించినట్లు చిత్ర యూనిట్ అధికారికంగా ప్రకటించింది. ఈ అద్భుతమైన ఓపెనింగ్స్‌తో భారతీయ చిత్ర పరిశ్రమలో సరికొత్త సంచలనం సృష్టించింది. ట్రేడ్ వర్గాల సమాచారం ప్రకారం.. ఈ చిత్రం ఇండియాలో గురువారం నాడు సుమారు రూ. 51 కోట్ల నెట్ కలెక్షన్స్ సాధించగా, బుధవారం నాటి పెయిడ్ ప్రివ్యూల ద్వారా మరో రూ. 18.50 కోట్లు రాబట్టింది. దీనితో మొత్తంగా ఇండియా నెట్ కలెక్షన్ రూ. 69.50 కోట్లకు చేరింది. ఇక ఇండియా గ్రాస్ కలెక్షన్ దాదాపు రూ. 82.49 కోట్లుగా నమోదు కాగా, ఓవర్సీస్ గ్రాస్ సుమారు రూ. 30 కోట్లుగా ఉంది. మరోవైపు వర్కింగ్ డే అయినప్పటికీ




ఆంధ్రప్రదేశ్, తెలంగాణలలోని థియేటర్లలో దాదాపు 68 శాతం ఆక్యుపెన్సీతో ప్రేక్షకులు థియేటర్లకు బారులు తీరారు. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్, జియో స్టూడియోస్ సంయుక్తంగా నిర్మించిన ఈ చిత్రంలో రామ్ చరణ్ సరసన జాన్వీ కపూర్ కథానాయికగా నటించగా, కన్నడ స్టార్ శివ రాజ్‌కుమార్, బొమన్ ఇరానీ, జగపతి బాబు, దివ్యేందు ముఖ్య పాత్రలు పోషించారు. ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ అందించిన అద్భుతమైన సంగీతం, రత్నవేలు సినిమాటోగ్రఫీ ఈ చిత్రానికి ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. రామ్ చరణ్ అభిమానులతో పాటు సాధారణ ప్రేక్షకులు కూడా ఈ చిత్రానికి బ్రహ్మరథం పడుతుండటంతో, వీకెండ్ ముగిసే సరికి ఈ కలెక్షన్ల జోరు మరిన్ని రికార్డులను తిరగరాయడం ఖాయమని ట్రేడ్ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. విజయనగరం జిల్లాలోని కొండ కింద ఊరు అది. వందల మంది జీవనం సాగిస్తున్నా, ప్రభుత్వ రికార్డుల్లో ఆ ఊరికి గుర్తింపు అన్నదే ఉండదు. అందుకే ఆ ఊరు అన్నా, అక్కడి నుంచి వచ్చిన మనుషులన్నా అందరికీ చిన్న చూపు. ఆ ఊళ్లో పుట్టి పెరిగినవాడే పెద్ది (రామ్‌చరణ్). రోజూ విజయనగరం వెళ్లి కూలి పనులు చేసుకుంటుంటాడు. పేరుకి కూలి అయినా క్రికెట్‌లో మాత్రం రాటుదేలిన ఆటగాడు. అందుకే విజయనగరం, బొబ్బిలి క్రికెట్ జట్లు వేలంలో పెద్దిని కొనేందుకు పోటీపడుతుంటారు. అలాంటి ఆటగాడు క్రికెట్‌ని వదిలి కుస్తీ క్రీడాకారుడిగా ఎందుకు మారాల్సివచ్చింది? పెద్ది ప్రయాణంపై అప్పలసూరి (జగపతిబాబు), గౌర్‌నాయుడు (శివరాజ్‌కుమార్) ఎలాంటి ప్రభావం చూపించారు? ఈ కథలో అచ్చియమ్మ (జాన్వీ కపూర్) ఎవరు? అనేది సినిమా చూసి తెలుసుకోవాలి.


Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com